Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1471

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039


కాకినాడ KAKINADA | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 269 Issue No :269 | శుక్రవారం Friday | నవంబర్ 14, 2025 14 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

( ముత్యాల పవన్ కుమార్, అమరావతి ప్రజాభూమి ప్రతినిధి )

"ధర్మ ఏవ హతోహంతి, ధర్మో రక్షతి రక్షితః
తస్మాత్ ధర్మో న హంతవ్యో, మానో ధర్మోహతోవధీత్"

అని మనుస్మృతిలో చెప్పబడింది. దీని ప్రకారం ధర్మాన్ని బాధిస్తే అది తిరిగి మననే బాధిస్తుంది. ధర్మ రక్షణ చేస్తే అది మనను రక్షిస్తుంది. కాబట్టి ధర్మాన్ని నాశనం చేయకూడదని దీని అర్థం కానీ ఇక్కడ ధర్మ రక్షణ కంటే అధర్మమంతా అంతటా వ్యాపించదనే అపవాదు లేకపోలేదు గత ప్రభుత్వ పాలకులకు.



# స్వామి క్షమించు..!

- ఏడుకొండల వాడికి ఎన్ని కష్టాలో
- నైవేద్యం లో కూడా నీతి లేకపోయిందే
- భక్తుల మనోభావాలతో చెలగాటమే గా...
- టీటీడీలో ఐదేళ్ల పాటు అన్నీ అక్రమాలేనా..!
- వెంకన్న భక్తుల తో వెటకారమా...?
- ఏమి పాపం చేసారా నాయనా మీకు...
- మీ రాజకీయాలకోసం దేవుళ్ళను వదలరా..

2 పేజీలో..



"శ్రేయాన్ స్వధర్మో విగుణః పరధర్మాత్ స్వనుష్ఠితాత్ ఎ స్వధర్మే నిధనం శ్రేయః పరధర్మో భయావహః ఎఎ".

ఈ శ్లోకం యొక్క పూర్తి అర్థం ఏమిటంటే, లోపాలు ఉన్నప్పటికీ తన ధర్మాన్ని (స్వధర్మం) ఆచరించడం ఉత్తమం, బాగా ఆచరించబడిన పరధర్మం (ఇతరుల ధర్మం) కంటే కూడా తన ధర్మాన్ని అనుసరించి మరణించడం శ్రేయస్కరం, ఎందుకంటే పరధర్మాన్ని అనుసరించడం భయంకరమైనది.

కానీ ప్రపంచ దేశాల ప్రజాలచే ఆరాధింప బడుతున్న ఆ కలియుగ వేంకటేశ్వరుని సన్నిధిలో స్వధర్మం కంటే పర ధర్మము పరాయి దేశ పాలకుల కంటే పాడుగా పాలన చేసారని ప్రపంచ దేశాలు ఆలోచన లో పడటం ఈ హైన్దవ జాతి చేసుకున్న మహా దౌర్భాగ్యం గా పరిగణించాల్సి రావడం ప్రజలు చేసుకున్న పాపం. ఏడు కొండల్లో కొలువైన కోనేటి రాయుడి ప్రసాదం పరమ పవిత్రంగా భావిస్తారు. యావత్ ప్రపంచం లో ఉన్న ఏడుకొండల వాడి భక్తులు ఎంతో ప్రీతి పాత్రంగా భావించే ఆ పవిత్ర మైన లడ్డునే అపవిత్రం చేశారని ఆధారాలు బైటికి వస్తున్న నేపథ్యంలో భగవంతుడికే దిక్కులేక పోతే ఇక ఈ సమాజ పరిస్థితి ఏమిటన్నదనే ప్రశ్న ఉత్పన్నమవ్వక తప్పని పరిస్థితి.

## కేబినెట్ నిర్ణయాలపై ప్రధాని మోడీ కామెంట్స్



న్యూఢిల్లీ : ఎగుమతులకు సంబంధించి కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ పోటీతత్వాన్ని మెరుగుపరుస్తాయని, స్వావలంబన కలను సాకారం చేసుకోవడానికి సహాయపడతాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. బుధవారం మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం ఎగుమతి ప్రోత్సాహక మిషన్, ఎగుమతిదారులకు క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని ఆమోదించింది.

- మిగతా 2లో..

# భవిష్యత్ ముఖ్యం

## సాగర తీరాన సానుకూల చర్చలు

- విశాఖ పై వినూత్న ఆలోచనలు
- రాష్ట్రాభివృద్ధిపై ప్రత్యేక వ్యూహ రచనలు
- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు
- అనేక రంగాల్లో పెట్టుబడులకు అనువైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో ముందున్నాం... షిప్ బిల్డింగ్ యూనిట్లకు ప్రాధాన్యమిస్తున్నాం
- ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి, విశాఖపట్నం:

రాబోయే కాలంలో ఏయే రంగాలకు ప్రాధాన్యత ఉంటుందో గుర్తించి.. ఆయా రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులు పెట్టడానికి అనువైన ప్రాంతంగా ఉంటుందని వెల్లడించారు. గురువారం విశాఖలో ఇండియా-యూరప్ బిజినెస్ పార్టనర్షిప్ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సుస్థిరాభివృద్ధిలో భారత్-యూరప్ దేశాల మధ్య సహకార భాగస్వామ్యంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆర్మేనియా ఆర్థిక వ్యవహారాల మంత్రి గివార్గ్ పొపాయాన్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్, జర్మనీ, అర్మేనియా తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు, భారత్ ఫోర్జ్ వైస్ ఛైర్మన్ అమిత్ కళ్యాణి సహా వివిధ కంపెనీలకు చెందిన ఛైర్మన్లు, సీఈఓలు, సీఐఐ ప్రతినిధులు హజరయ్యారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంతోపాటు.. ఇంటరాక్షన్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి వివిధ అంశాలను ప్రస్తావించారు. ఈ సం దర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...

2 లో

## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు మరింత పెంచాలి


### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేసే ప్రక్రియను మరింత పెంచాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటన ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి వచ్చింది. పి.సి.సి.ఎఫ్., సంబంధిత అధికారులతో గురువారం ఉదయం ఈ ఘటనపై చర్చించారు.

- మిగతా 2లో..



## ఏపీకి మరోసారి భారీ వర్ష సూచన

- బంగాళాఖాతంలో నవంబర్ 17న కొత్త అల్పపీడనం
- 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక

2 లో..

## మాన ఆశ..శ్వాస.. విశాఖనే..

### భవిష్యత్ మహా నగరం విశాఖ ఉంటుంది

- బెస్ట్ టూరిజం డెస్టినేషన్‌గా మార్చేందుకే ఈ ప్రయత్నం
- మీ కార్యకలాపాలకు మా సంపూర్ణ సహకారం ఉంటుంది
- వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాతో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి,విశాఖ : విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని... దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని... ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈస్ట్రన్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ ఛీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రి వివరించారు.

2 పేజీలో..

## విశాఖలో10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా సిఐఐ సదస్సు

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి కీలక వేదికగా నిలవనున్న 30వ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం, భారత పరి శ్రమల సమాఖ్య (సీఐఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిన్న రాత్రే విశాఖకు చేరుకున్నారు. గురువారం నుంచి శనివారం వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో పలు దేశాల ప్రతినిధులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలతో కీలక సమావేశాలు, ఒప్పందాలు, శంకుస్థాపనలు జరగనున్నా యి.



రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టు బడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది.గురువారం 10 గంటలకు నోవోటెల్‌లో జరిగే 'ఇండియా-యూరప్ బిజినెస్ రౌండ్ టేబుల్' సమావేశంతో సీఎం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.. యూరోపియన్ పెట్టుబడులు, గ్రీన్ షిఫ్ట్, సస్టెయినబుల్ ఇన్నోవేషన్ వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తారు. అనంతరం తైవాన్,

2 పేజీలో..

## సంపాదకీయం

# ఓటు బ్యాక్ రాజకీయాలతో ప్రమాదం !



భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుం డగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డకుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తు న్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహ ద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండ గట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపే లుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పో వడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భార తదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహి తం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చం పాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయట పడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్ది అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరి స్టులు మరాణ కాండకు తెగబడితే సహిం చాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతు న్నాయి. ఇలాంటి వారిని మంచి చేసుకోవ డం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాల నుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయ డమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవా దులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్‌వత్- ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అను మానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తు న్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచా రం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసు లు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచా రంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాం తానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. ఢిల్లీ పేలు డు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతు న్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్‌లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుం టున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# స్వామి క్షమించు...!



వినాశకాలే విపరీత బుద్ధి" అంటే, వినాశనం సమీపిస్తున్నప్పుడు మనిషికి విపరీతమైన, తప్పుడు ఆలోచనలు వస్తాయి అని అర్థం. ఈ నానుడి ఒక వ్యక్తి లేదా వ్యవస్థకు చెడు కాలం వచ్చినప్పుడు, వారు మంచి సలహాలను విస్మరించి, వినాశనానికి దారితీసే నిర్ణయాలు తీసుకుంటారని వివరిస్తుంది.అందుకే కాబోలు అంత ఆంధ్రప్రదేశ్ ప్రజలు అఖండ మెజార్టీ అత్యున్నత శిఖరాన్ని ఇచ్చిన అదఃపాతాళానికి అణిచివేయబడ్డారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి.

ఏ రాజకీయ పార్టీ అధికారంలోఉన్నా తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు ఏంతో కృషి చేసి స్వామి సేవ ద్వారా అనేక కీర్తి ప్రతిష్టలు సంపాదించు కొంటారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కి చెందిన నేత టీటీడీ చైర్మన్ పదవి ఇచ్చినప్పటికీ స్వయం ప్రతిపత్తి కలిగి స్వామి కి అవసరమైన సేవలు చేస్తూ భక్తుల కు అగ్రతాంబూ లం వేసేలా చేయడమే ప్రధాన ఉద్దేశ్యం. కానీ ఎవరూ దేవుడి జోలికి వెళ్లేవారు కాదు. ఏమైనా చేయగలిగితే దర్శనం టిక్కెట్లతో వీఐపీలను ఆకట్టుకుని పరిచయాలు పెంచుకుని తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడం, రాజకీయ పలుకుబడి పెంచుకోవడానికి ఇంకా ఇతర అవసరాలు తీర్చుకునే పని చేసుకునేందుకు అక్కడ పదవులు పొందిన వారు ప్రయత్నించడం పరిపాటి కానీ నేరుగా దేవుడ్ని దోచుకుందాం.. పవిత్రతను దెబ్బతీద్దాం అనుకున్నవారు చరిత్రలో లేరు. మొదటి సారిగా వైసీపీ హయాంలో ఐదు సంవత్సర్సాల పాటు ఇది నిరాటంకంగా సాగిందనే విస్తృత ప్రచారం జరుగుతోంది.

**నెయ్యే కాని నెయ్యిని ప్రసాదంలో వాడి డబ్బులు సంపాదించాలని ఎలా అనిపించింది?**

లడ్డూ తయారీకి సరఫరా చేస్తోంది నెయ్యికాదని ఆనాటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి టెండర్ల నిబంధనలు మార్చి భోలేబాబాకు కాంట్రాక్టులు ఇచ్చారు. ట్యాంకర్లలో క్వాలిటీ లేదని చెప్పి.. కొన్ని తిరస్కరించినట్టు ఉన్నాయి. ఆయా కంపెనీల నుంచి లంచాలు తీసుకుని దేవుడి ప్రసాదం కూడా కల్తీ చేసి భక్తులకు ఇచ్చారనేది ఓ ఎమోషన్.దాన్ని ఎలా కల్తీ చేయాలని అనిపించిందో.. ఆ డబ్బుతో ఎలాంటి సుఖాలు పొందాలనుకున్నారో కానీ.. దేవుడిపైనే కుట్రలు చేశారో అన్న ప్రశ్న అందరి నోట వినిపిస్తోంది.

**హుండీలోనే దోపిడీ.. దొంగలకే దొంగ అన్నట్లు?**

మరో వైపు రవికుమార్ అనే పెద్దజీయర్ మఠం ఉద్యోగి పరకామణిలో ఏళ్లతరబడి పని చేస్తూ విదేశీ కరెన్సీ ఎత్తుకెళ్తున్నాడని సిబిఐ విచారణ కూడా జరుగుతుంది..అలా ఎత్తుకెళ్తూ ఓ సారి దొరికాడం కూడా అప్పట్లో చర్చనీయాంశంగా మారింది. దొరికినప్పుడు ఏం చేయాలి? భక్తుల సొమ్ము ఎంత మేరు దోచుకెళ్లాడో మొత్తం స్వాధీనం చేసుకుని కేసులు పెట్టాలి. కానీ ఆ దొంగను పట్టుకుని కొంత టీటీడీకి రాయించి మిగతా ఆస్తులన్నీ తాము రాయించుకుని రాజీ చేసి వదిలేశారనే బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీవారి కానుకల్ని దొంగతనం చేసిన వారిని ఈ దొంగలు దోపిడీ చేసి వదిలి పెట్టారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయంటే . అంటే వీళ్లు దొంగలకే దొంగలా అనే అనుమానం వ్యక్తపరుస్తున్నారు ఆధ్యాత్మిక వేత్తలు.

**టిక్కెట్లు సహా సివిల్ టెండర్ల వరకూ విజిలెన్స్ రిపోర్టులో అన్నీ!**

ఇవి మాత్రమేకాకా టీటీడీని ఎంత అడ్డగోలుగా దోచుకోవాలో అన్నీ దోచుకున్నారని,టిక్కెట్లు కోటా పెట్టుకుని మరీ పంచుకుని అమ్ముకున్నారనే ఆరోపణల్లో నిజం లేక పోలేదన్న వాదన వినిపిస్తోంది . రోజా నుంచి పెద్దిరెడ్డి వరకూ దందాలు చేసారని కూటమి ప్రభుత్వం వాటిని కనిపెట్టే పనిలో నిమగ్నమై ఉంది. భూమన కరుణాకర్ రెడ్డి తన కొడుకును గెలిపించడానికి టీటీడీ నిధుల్ని ఇంధనంగా వాడుకున్నారని సివిల్ పనులకు టెండర్లు ఖరారు చేసి.. కమిషన్లు తీసుకున్నారని . చివరికి కుమారుడు గెలవలేదు కానీ దేవుడు సొమ్ము మాత్రం స్వాహా చేశారనే ప్రచారం జరుగుతోంది. ఇవి మాత్రమే కాదు.. టీటీడీ విజిలెన్స్ నివేదికలో ఇంకా చాలా నిగూఢమైన రహస్యాలు ఉన్నట్లు కూడా అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. **"కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన" అంటే "మీకు కర్మ చేయడంలో మాత్రమే అధికారం ఉంది, దాని ఫలాలపైన కాదు" అని అర్థం.** కాబట్టి చేసిన కర్మలను బట్టి చేసుకున్నవారికి చేసుకున్నంత చందనా పాపం ఎప్పటికైనా పండుతుందని .కర్మ ప్రకారం జరగాల్సింది జరిగి తీరుతుందని కర్మ సిద్ధాంతాన్ని నమ్మిన వారు చెప్పుకొస్తున్నారు. చూడాలి మరి ఆ కలియుగ నాధుడే వీటన్నింటికి చక్కటి పరిస్కారం చూపతాడని.

# భవిష్యత్ ముఖ్యం




"విశాఖ అద్భుతమైన సాగర తీర నగరం, మంచి వనరులు ఈ ప్రాంతంలో ఉన్నాయి. అమెరికా వెలుపల గూగుల్ అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను విశాఖలోనే ఏర్పాటు చేస్తోంది. సబ్ సీ కేబుల్ కూడా ఈ ప్రాంతం నుంచే ఏర్పాటు అవుతోంది. గతంలో ఐటీని ఆంధ్రప్రదేశ్‌లో ప్రోత్సహించాం. గూగుల్, ఆడోబ్, మైక్రోసాఫ్ట్ వంటి పెద్ద సంస్థల సీఈఓలుగా భారతీయులే ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన ఆర్థిక సంస్కరణల తర్వాత పరిస్థితులు అన్నీ మారిపోయాయి. జీవన ప్రమాణాలు గణనీయంగా పెరిగాయి. వాటికి అనుగుణంగా సంపద పెరగాల్సి ఉంది. దీని కోసం ఆంధ్రప్రదేశ్‌లో వివిధ రకాల పరిశ్రమల్ని ప్రోత్సహిస్తున్నాం. కేంద్రం ప్రారంభించిన భారత్ క్వాంటం మిషన్ నుంచి అవకాశాలను అందిపుచ్చుకున్నాం... దేశంలో తొలి క్వాంటం వ్యాలీని ఏపీ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం. అలాగే డ్రోన్ల వినియోగం... వివిధ రంగాల్లో పని చేసే వారికి... అలాగే డిఫెన్సు రంగంలో ఉన్న వారికి ఉపయోగపడాలి. వీటి తయారీ పెరగాలి. అందుకే ఏపీని డ్రోన్ తయారీకి కేంద్రంగా చేయాలని భావిస్తున్నాం. కర్నూలు జిల్లాలో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. స్పేస్ అప్లికేషన్లు కూడా రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఏపీలో స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**పోర్టులే మా బలం :** "ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ప్రాధాన్యం కూడా పెరిగింది. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఏపీ బలంగా ఉంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్ 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రయత్నిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా భూతాపం వల్ల ప్రకృతి విపత్తులు విధ్వంసం సృష్టిస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ లాంటి ప్రకృతి విపత్తులతో నగరాలు నీట మునిగే పరిస్థితి ఉత్పన్నం అవుతోంది. 40 సెంటిమీటర్ల వర్షపాతం ఒకే చోట పడుతోంది. గ్లోబల్ వార్మింగ్ వల్లే ఈ ఉత్పాతాలు సంభవిస్తున్నాయి. అందుకే మనం అంతా కలిసి గ్రీన్ ఎనర్జీ వైపు ముందడుగు వేయాలి. ప్రస్తుతం సౌర, పవన, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ పనిచేస్తోంది. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుంది. ఏపీకి వస్తున్న డేటా సెంటర్లకు కూడా గ్రీన్ ఎనర్జీని సరఫరా చేస్తాం. మనం అంతా కలిసి మానవాళి సంక్షేమానికి పనిచేద్దాం. అలాగే పోర్టు రవాణా రంగంలో ఏపీలో అవకాశాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున పోర్టులను నిర్మిస్తున్నాం. పోర్టులను వివిధ నెట్వర్క్ లకు అనుసంధానిస్తున్నాం. రైల్వే, ఎయిర్ పోర్టులతో పాటు.. దేశాల్లోని వివిధ ప్రధాన నగరాలకు ఏపీలోని పోర్టులతో అనుసం ధానించేలా ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రస్తుతం భారత్ దేశం నౌకా నిర్మాణంలో మరింత పురోగతి సాధించాల్సిన అవసరం ఉంది. ఈ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం. నౌకా నిర్మాణ రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలి కోరుతున్నాం."అని సీఎం చెప్పారు.

**ఎస్కార్ట్ ఆఫీసర్లను పెడతాం... పారిశ్రామిక వేత్తలకు ఇబ్బంది లేకుండా చూస్తాం**

"స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానాన్ని అమలు చేసి యుద్ధ ప్రాతిపదికన అనుమతులు ఇస్తున్నాం. కేవలం 45 రోజుల్లోనే అనుమతులు మంజూరు చేసి త్వరితగతిన ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నాం. గూగుల్ కూడా రెండు మూడు రోజుల్లో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించబోతోంది. వారికి కూడా చాలా కొద్ది రోజుల్లోనే అనుమతులిచ్చాం. ప్రోత్సాహకాలు, వేగంగా అనుమతులు ఇవ్వటంలో ఏపీకి పోటీ లేదు. పెట్టుబడులతో ముందుకు వస్తే చాలు ఎస్కార్ట్ ఆఫీసర్‌ను నియమించి పరిశ్రమలు ఏర్పాటు చేసేలా సహకరిస్తాం. ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించడానికి ఆంధ్రప్రదేశ్ గేట్ వే గా ఉంటుంది. పారిశ్రామిక ఉత్పత్తులు, విద్య, వైద్యం, టూరిజం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది. ప్రస్తుతం ఆర్గానిక్ ఆహార ఉత్పత్తుల రంగంలోనూ కీలకంగా పని చేస్తున్నాం. ప్రకృతి సేద్యంలో పండించిన అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్ గా మారింది. ఏపీలో ఉన్న అవకాశాలను పరిశీలించి... ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని యూరోప్ దేశాల్లోని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నాను. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థాయి దేశంగా మారుతుంది, అందులో ఏపీ ముందుంటుంది."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## విశాఖలో10 లక్షల కోట్ల పెట్టుబడులే

# లక్ష్యంగా సిఐఐ సదస్సు

ఇటలీ, స్వీడన్, నెదర్లాండ్స్ ప్రతి నిధులతో పాటు ఎస్పీపీ పంప్స్, రెన్యూపవన్, మురుగప్ప గ్రూపు, హీరో ఫ్యూచర్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు.

శుక్రవారం అధికారికంగా సదస్సు ప్రారంభమైన తర్వాత 'టెక్నాలజీ, ట్రస్ట్ అండ్ ట్రేడ్' అనే అంశంపై చర్చాగోష్ఠి జరగనుంది. మధ్యాహ్నం 'ఏఐ ఫర్ వికసిత్ భారత్' సదస్సులో సీఎం చంద్రబాబు ప్రసం గించి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఏఐ ఎలా దోహదపడుతుం దో వివరిస్తారు. ఈ రోజే విజయవాడ నుంచి సింగపూర్‌కు నేరుగా విమాన సర్వీసులు నడిపేందుకు సింగపూర్ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకోనున్నారు.సాయంత్రం విశాఖలో లులూ గ్రూప్ నిర్మించనున్న నూ తన మాల్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు.సదస్సు చివరి రోజైన శనివారం కూడా పలు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. రేమండ్, శ్రీసిటీ, ఇండోసోల్ ప్రాజెక్టు లకు ముఖ్యమంత్రి శంకు స్థాపన చేస్తారు. ముఖ్యం గా, టెక్ దిగ్గజం గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్‌కు కూడా ఇదే రోజు శంకుస్థాపన చేయడం విశేషం. అనంతరం బహ్రెయిన్, న్యూజిలాండ్, కెనడా, జపాన్ దేశాల ప్రతినిధులతో భేటీ అవుతారు.

వరల్డ్ ఎకనమిక్ ఫోరానికి చెందిన 'సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్'ను కూడా ప్రారంభిస్తారు. సాయంత్రం పలు సంస్థలతో అవగాహన ఒప్పందాల ఎంఓయూ,కార్యక్రమం ఉంటుంది. సదస్సు ముగింపులో మీడియా సమావేశం నిర్వహించి, సాధించిన ఫలితాలను సీఎం వివరిస్తారు.




## ఏపీకి మరోసారి

# భారీ వర్ష సూచన

- బంగాళాఖాతంలో నవంబర్ 17న కొత్త అల్పపీడనం
- 17, 18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక



**అమరావతి ప్రజా భూమి ప్రతినిధి :** ఇప్పటికే ఏపీలో చలి తీవ్రతతో ప్రజలు ఇబ్బంది పడుతుండగా, వాతావరణ శాఖ మరో కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. నవంబర్ 17, 18 తేదీల్లో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ శాఖ అధికారుల అంచనా ప్రకారం, నవంబర్ 17న ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది.

ఇది వేగంగా బలపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, కోస్తా జిల్లాలు, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వర్షాలతో పాటు తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు మరింత పెంచాలి



కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని స్పష్టం చేశారు. తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకొందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామన్నారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ 'ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయండి. గ్రామాలవారీగానూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్ట్స్ మెసేజిలతోపాటు, వాయిస్ మెసేజిలు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుంది' అన్నారు.



## మాన ఆశ..శ్వాస..

# విశాఖనే..

రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సీఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీడ్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సీఎం కోరారు. నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికా దళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నావీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఏపీలో రక్షణ రంగంలో చేరేందుకు యువత చూపుతున్న ఆసక్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నావీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని సిఎం చంద్రబాబు వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు తెలిపారు.

## కేబినేట్ నిర్ణయాలపై ప్రధాని మోడీ కామెంట్స్

"మేడ్ ఇన్ ఇండియా"ను నిర్ధారించడం ప్రపంచ మార్కెట్‌లో మరింత బలంగా ప్రతిధ్వనిస్తుంది! ఎగుమతి పోటీతత్వాన్ని మెరుగుపరిచే, సహకరించే ఎంఎస్‌ఎంఈలు, మొదటిసారి ఎగుమతి చేసేవారికి సహాయపడే ఎగుమతి ప్రమోషన్ మిషన్ (ఈపిఎం)ను కేంద్ర మంత్రివర్గం ఆమోదించిందని మోదీ ఎక్స్ లో ఒక పోస్ట్‌లో తెలిపారు. గ్రాఫైట్, సీసియం, రుబిడియం మరియు జిర్కోనియం యొక్క రాయల్టీ రేట్లను హేతుబద్ధీకరించే నిర్ణయం సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుందని, ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుం దని మోదీ అన్నారు. గ్రీన్ ఎనర్జీకి కీలకమైన గ్రాఫైట్, సీసియం, రుబిడియం మరియు జిర్కోనియం ఖనిజాల రాయల్టీ రేట్లను హేతుబద్ధీకరించడానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.



# విస్తృత తనిఖీలతో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి

- ప్రజా భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ క్షేత్రస్థాయి అధికారులు విస్తృత తనిఖీలతో నిరంత ర పర్యవేక్షణ తప్పనిసరని.. అలసత్వానికి తావులేకుండా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్ నుంచి ఆర్డీవోలు, తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పండగల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఆలయాల వద్ద పటిష్ట భద్రత, రక్షణ ఏర్పాట్లు, సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెట్రోలు బంక్‌లు, థియేటర్లు వంటివాటిని కూడా ఎ ప్పటిక ప్పుడు తనిఖీ చేయాలని, అగ్ని ప్రమాదాలు చోటుచేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించి.. ఏవైనా లోటుపాట్లు ఉంటే నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొని, సరిదిద్దుకునేలా చూడాలన్నారు. మార్గదర్శకాల ప్రకారం అగ్ని మాపక వ్యవస్థలు ఉండాల్సిం దేనని.. ప్రజల భద్రతతో ముడిపడిన విషయాల్లో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రతిచోటా ప్రజా భద్రతకు సంబంధించి నిర్దేశించిన ప్రమాణాలు పాటించాల్సిందేనన్నారు. చిన్న చిన్న జాగ్రత్తలే పెద్ద విపత్తుల బారినుంచి రక్షిస్తాయనే విషయాన్ని గుర్తుంచుకొని పకడ్బందీగా తనిఖీలను నిర్వహించి, నివేదికలు పంపాలని ఆదేశించారు. అదే విధంగా తాగునీటి సరఫరా వ్యవస్థలపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. స్టోరేజ్ ట్యాంకుల విషయంలోనూ నిరంతర పర్యవేక్షణ అవసర మని పేర్కొన్నారు. శిథిలావస్థ భవనాల విషయంలోనూ నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని కలక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ప్రాంతీయ సదస్సు జయప్రదం చేయండి

– భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



ఈనెల 30న కడపలో జరిగే భవన నిర్మాణ కార్మికుల ప్రాంతీయ సదస్సు ను జయప్రదం చేయాలని భవన నిర్మా ణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రామంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం ఆ సంఘం నాయకులతో కలిసి సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ తమ సంక్షేమ బోర్డు నిధులు కార్మికులకు అందేలా, ఇతర రాష్ట్రాల తరహా సంక్షేమ పథకాలు అమలు, పెండింగ్ క్లయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సిఎం చంద్ర బాబు నాయుడు తమ కార్మికులకు పనిముట్లు ఇచ్చారని, ఆ పనిముట్లను రిజిస్ట్రేషన్ కలిగిన కార్మికుల కు అందజేయాలన్నారు. అలాగే ఇంటి స్థలాల మంజూరు, తమ సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె మండల అధ్యక్షుడు దస్తగిరి, ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జమాల్ బాషా, బుజ్జి, సిద్దయ్య, సుబ్బారావు, మల్లికార్జున, బాబా, మదార్, బాబు, వెంకటేష్, రమణ, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రత కరువైన తొండూరు అంబేద్కర్ గురుకులం

సీసీ పర్యవేక్షణ లోపం – పారిశుధ్య లోపంతో అల్లాడుతున్న విద్యార్థులు

ప్రజాభూమి తొండూరు:



తొండూరు అంబేద్కర్ గురుకులంలో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. పాఠశాలలో సీసీ కెమెరాలు లేకపోవడంతో భద్రతా పరమైన సమస్యలు తలెత్తుతున్నాయి. వెలుపలి వ్యక్తులు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించే పరిస్థితులు నెలకొన్నాయి. విలేకరులకు అనుమతి నిరాకరించడం ద్వారా నిజ పరిస్థితులు వెలుగులోకి రాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.పాఠశాలలో పారిశుధ్య పరిస్థితులు దారుణంగా మారాయి. హాస్టల్ పరిసరాలు మురికి నీటితో నిండిపోవడం, మరుగుదొడ్లకు తగిన శుభ్రత లేకపోవడం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. భోజనశాలలో పరిశుభ్రత లేకపోవడం వల్ల అనారోగ్య భయం విద్యార్థుల్లో నెలకొంది.తల్లిదండ్రులు, స్థానికులు ఈ అంశంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "విద్యార్థులు భద్రతతో, ఆరోగ్యకర వాతావరణంలో చదవడం ప్రభుత్వ బాధ్యత" అని వారంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సీసీ పర్యవేక్షణ ఏర్పాటు చేయ్యాలని పాటు పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## తొండూరులో జర్నలిస్టుల సంఘ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజాభూమి తొండూరు :




స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సభా వేదికలో ఈరోజు నిర్వహించిన తొండూరు మండల విలేఖరుల నూతన నాయకత్వానికి ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశంలో స్థానిక విలేకరులు కలిసికట్టుగా పాల్గొని,మండల కొత్త కమిటీని ఎన్నుకున్నారు. మండల సంఘ అధ్యక్షుడిగా రాచకుంట శ్రీనివాసులు యాదవ్ (సాక్షి) ఉపాధ్యక్షుడిగా నల్లచెన్నుగారి భాస్కర రెడ్డి (సాయంకాలం) ప్రధాన కార్యదర్శిగా కుప్పం వాసుదేవా చారి (ఆంధ్రప్రభ) కార్యనిర్వాహణాదికారిగా ఎ వాసవేశ్వర రెడ్డి (జనప్రగతి) కోశాధికారిగా యాడికి గంగాధర రెడ్డి (సూర్య) సంయుక్త కార్యదర్శిగా నీలి శివ నాగేంద్ర (ప్రభాత వార్త) బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా పి ఖాసీంవల్లి (ఈనాడు) యం వీరారెడ్డి (విశాలాంధ్ర) యస్ మౌలాలి (ప్రజాశక్తి) డి దే వేంద్ర రెడ్డి (ప్రజాభూమి) లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాసేవ ముఖ్యమని, నిత్యం మండలంలోని సమస్యలపైనే పోరాడతామని అందరూ తెలిపారు.

## మంచి వ్యక్తిత్వమే మానసిక స్థైర్యం

–అవగాహన సదస్సులో మానసిక కౌన్సిలర్ వి. ధాత్రి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మానసికంగా కృంగిపోకుండా సమస్యలు ఏవైనా ఎదురైనప్పుడు అధిగమించి మంచి వ్యక్తిత్వంతో ముందుకు వెళితే మానసిక స్థైర్యం లభిస్తుందని మాన సిక కౌన్సిలర్ వి.ధాత్రి విద్యార్థినిలకు సూచించారు. గురువారం పట్టణంలోని ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల యన్ యస్ యస్, రెడ్ రిబ్బన్ క్లబ్ విభాగాలు సంయుక్తంగా మానసిక ఆరోగ్యం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా బెంగళూరులోని జైన్ విశ్వవిద్యాలయ సైకాలజీ విభాగపు పూర్వ విద్యార్థి, మానసిక కౌన్సిలర్ వి.ధాత్రి పాల్గొని విద్యార్థినిలకు పలు అంశాలపై క్లుప్తంగా వివరించారు. విద్యార్థి, యువతకు ఆదర్శభావాలు, మంచి వ్యక్తిత్వమే అతిపెద్ద మానసిక బలమని, తాత్కాలిక ఇబ్బందులు ఎదురైనప్పుడు, ఒత్తిడిని జయించాలన్న సంకల్పాన్ని పెంచుకొని విజయం కోసం పోరాడాలని సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు మానసికంగా కృంగిపోకుండా, ఇష్టమైన సంగీతాన్ని ఆస్వాదిస్తూ, క్రీడలు యోగా ద్వారా అందమైన జీవితంపై ఆశలు పెంచుకొని విజయం వైపు పయనించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వ హించి, విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ధాత్రిని కళాశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి రంగనాయకులు, రెడ్ రిబ్బన్ క్లబ్ ఇన్చార్జ్ అమరేష్, జువాలజీ అధ్యాపకులు అనూష, సీనియర్ అసిస్టెంట్ బి నరసిం హులు, ఇతర అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రేమికులకు వైజాగ్ ప్రసిద్ధ పర్యాటక గమ్యస్థానం:మంత్రి కందుల దుర్గేష్

### వైజాగ్ లో వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించిన మంత్రి కందుల దుర్గేష్




విశాఖపట్నం ప్రజా భూమి ప్రతినిధి
ప్రకృతి ప్రేమికులకు వైజాగ్ ప్రసిద్ధ పర్యాటక గమ్యస్థానమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరుగనున్న పార్ట్ నర్ షిప్ సమ్మిట్ కు వైజాగ్ విచ్చేసిన మంత్రి కందుల దుర్గేష్ ఈ సందర్భంగా నగరంలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. తొలుత విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ సమీపంలో గల TU-142 ఎయిర్ క్రాఫ్ట్ మ్యూజియంను సందర్శించి ఎయిర్ క్రాఫ్ట్ విశేషాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో విన్యాస ప్రదర్శనలు ఇచ్చి దాదాపు 30 సంవత్సరాలు యుద్ధ రంగంలో ఎన్నో సేవలను అందించిన ఎయిర్ క్రాఫ్ట్ ను సందర్శించడం ఆనం దంగా ఉందని తెలిపారు. త్రివిధ దళాలలో ఒకటైన ఈ ఎయిర్ క్రాఫ్ట్ ను భవిష్యత్ తరాలకు అందించాలన్న ఆలోచన గొప్పదని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. అనంతరం విశాఖపట్నం బీచ్ రోడ్డులోని ఇండియాలోనే ఫస్ట్ లైట్ ఆర్ట్ థీమ్ పార్క్ ను సందర్శించారు. వినోదాన్ని కోరుకునే వారికి వైజాగ్ లో చాలా పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని తెలిపారు. నగర జీవితంలోని గందరగోళం,ఒత్తిడితో కూడిన రోజువారీ జీవితం నుండి విశ్రాంతి తీసుకోవాలనుకునే వారికి వైజాగ్‌లోని థీమ్ పార్క్ లు మంచి ఉపశమనాన్ని ఇస్తున్నాయన్నారు.చిన్నా, పెద్ద అనే తేడా కుటుంబం మరియు స్నేహితులతో కలిసి ఆనందంగా ఉత్కంఠభరితమైన రోజును గడిపే ప్రదేశమని, తాను సందర్శించిన అమ్యూజ్ మెంట్ పార్క్ మాయా ప్రపంచమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వెల్లడించారు.



## "రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్ర"పై వ్యాస రచన పోటీలు

ప్రజాభూమి, అనంతపురము (గుంతకల్లు)





జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో "రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్ర" అనే అంశంపై వ్యాస రచన పోటీలు గుంతకల్లులో నిర్వహించారు. గురువారం అక్కడి ఎస్.కె.పి డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య పర్యవేక్షణలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయి. ఈ పోటీల్లో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్.కె.పి. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య, కళాశాల అధ్యా పకులు గోపి నాయక్, జమీల బేబి, ఏపీయూడబ్ల్యూ జే నియోజక వర్గ అధ్యక్షులు జి.ఎం. రఫీ, పట్టణ ప్రధా న కార్యదర్శి బి.వెంకటరాముడు పాల్గొన్నారు.

ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, రాజ్యాంగ విలు వల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర వహిస్తుందన్నా రు. ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో మీడి యా నిష్పక్షపాత్ర అత్యంత అవసరమని తెలిపారు. విద్యా ర్థులు సమాజంలోని వాస్తవాలను విశ్లేషించి, సత్య నిష్ఠతో రచనలు రాయాలని సూచించారు. వ్యాసర చ న పోటీల్లో విజేతలకు ఈ నెల 16న జరగనున్న జాతీయ పత్రికా దినోత్సవం కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేయను న్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి పల్ రవి శంకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీ సర్ నారా యణ,కళాశాల అధ్యాపకులు వనజమ్మ, అరు ణ జ్యోతి, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు కురుబ హరి, గుడి సె చిన్న, రఘునాథ్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## సుబ్బరాయ సాగర్ నుండి నీటిని విడుదల చేసిన సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోని సుబ్బరాయ సాగర్ నుండి గురువారం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నీటిని విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్లూరు మండలంలోని పుట్లూరు, కోమటికుంట్ల, గర్గుచింతలపల్లి చెరువులకు నీటిని అందిస్తామని ఆమె తెలిపారు. వీటితోపాటు ఎల్లనూరు మండలంలోని బొప్పాయిపల్లి చెరువుకు కూడా నీటిని అందివ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. వైయస్ఆర్సీపీ పార్టీలోకి కొత్తగా వచ్చిన ఒక వ్యక్తి 13వ తేదీన నీటిని విడుదల చేస్తామని చెప్పినప్పటికీ రాజకీయాలు చేయాలని ఉద్దేశంతో రెండు రోజులకు ముందు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని ఇదే కా కుండా పప్పు సెనగ విత్త నాలు రేపు పంపిణీ చేస్తామని తెలిసి ఒక్కరోజు ముందు ధర్నాకు దిగుతూ రాజకీయాలు చేస్తున్నారని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అభివృద్ధి చేస్తూ ఉంటే మినిస్టర్ గా పని చేసి కూడా రాజకీయాలు చేయడం విడ్డూరం అన్నారు. చెరువులకు నీటిని నింపడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తుంటే వీరు మాత్రం రాజకీ యాలు చేస్తూ ఉన్నారని అలాకా కుండా చెరువులకు నీటిని నింపే విష యంలో సలహాలు సూచనలు ఇస్తే వాటిని స్వీకరిస్తామని పార్టీలకతీతంగా రైతుల కోసం నీటిని విడు దల చేస్తున్నామని ఇకనుంచి అయి నా రాజకీయాలు రైతులకు ఉపయోగపడే పనులు చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎల్ సి అధికారులతో పాటు తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.





## టిడ్కో గృహాల గృహప్రవేశం ఎందుకు దాట వేస్తున్నారు

ఎన్టీఆర్ జిల్లా సిపిఐ కార్యదర్శిదోనేపూడి శంకర్

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట

మూడు లక్షల పదహారువేల గృహప్రవేశాలు చేయించిన కూటమి ప్రభుత్వం టిడ్కో గృహాల గృహప్రవేశం ఎందుకు దాటవేస్తోందని ఎన్టీఆర్ జిల్లాసిపిఐ కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రశ్నించారు. గురువారం నేతలతో కలిసి పట్టణంలోని బలుసు పాటు రోడ్డులో ఉన్న టిట్కో గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో మూడు లక్షల పదహారువేల గృహాలకు గృహప్రవేశం చేయించడం స్వాగతిస్తున్నాం అని.పేదవాడి సొంత ఇంటి కల సాకారం కావాలని లక్ష్యంలో భాగంగా నిర్మించిన రాష్ట్రంలో లక్షల టిట్కో గృహాలు నిరుపయోగంగా మారిపోయినాయి అన్నారు.శిథిలావస్థకు చేరిఅసాంఘిక శక్తులకు గంజాయి మాఫియాకు కేంద్రాలుగా మారిపోతున్నాయి.ఎందువలన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందిఎప్పుడు గృహప్రవేశాలు చేయిస్తారు అనేది శేష ప్రశ్నగా మిగిలి ఉన్నది అని ధోనేపూడి శంకర్ అన్నారు.ఉమ్మడి కృష్ణాజిల్లా లో లో 30 వేల టిట్కోగ్రహాలు నిర్మాణమైనాయి అని .ఎన్టీఆర్ జిల్లాలో 13 వేల టి ట్కో గృహాలు నిర్మాణమై గృహప్రవేశానికి ఎదురుచూస్తున్నాయి.విజయవాడ నగరంలో 6,596 జగ్గయ్యపేటలో 3160 తిరువూరులో 1560 నందిగామలో 240 ఇల్లు నిర్మాణమై శిలావస్థకు చేరుకుంటున్నప్పటికీ, ప్రభుత్వం ఈనాటి వరకు టెట్కో గృహాల ప్రారంభానికి ముహూర్తం నిర్ణయించలేదు.

తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించి టిట్కో గృహాల గృహప్రవేశానికి పూనుకోవాలని ఆయన అన్నారు.ఇప్పటికే లబ్ధిదారులకు బ్యాంకుల నుండి వడ్డీలు కట్టమని తాకీదులు వస్తున్నాయని లబ్ధిదారులు గందరగోలంలో ఉన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే టిడ్కో గృహాల గృహప్రవేశం చేయించాలని అన్నారు.టిట్కో గ్రహాల పరిశీలన కార్యక్రమంలో కృష్ణాజిల్లా సిపిఐ కార్యదర్శి నార్ల వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు,రూరల్ మండలం జగ్గయ్యపేట కార్యదర్శి మెటికల శ్రీనివాస రావు,ఏఐటియుసి కార్యదర్శి పోతుబాక వెంకటేశ్వరరావు,జగ్గయ్యపేట పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా,జిల్లా ఎన్టీఆర్ జిల్లా చేతి వృత్తిదారుల సంఘం అధ్యక్షులు తాడి పైడియ్య,ఎన్టీఆర్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు కరిసే మధు తదితరులు ఉన్నారు.

## డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

ప్రజాభూమిప్రతినిధి, జగ్గయ్యపేట



పట్టణంలోని 30 వ వార్డులో డ్రైన్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. పట్టణంలోని 31 వార్డులో మై హోమ్ అపార్ట్మెంట్ రోడ్లో 15వ ఆర్థిక సంఘం నిధులు సుమారు ఆరు లక్షల రూపాయలతో నిర్మాణం అవుతున్న 165 మీటర్ల పొడవైన డ్రైన్ నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. మున్సిపల్ ఇంజనీరింగ్అధికారులను నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. ఈ ప్రాంతవాసులు డ్రైన్ లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పలుమార్లు తన దృష్టికి తీసుకువచ్చారని చైర్మన్ రాఘవేంద్రకు సమస్యను వివరించడంతో ఆయన స్పందించి డ్రైన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని 30 వార్డు కౌన్సిలర్ పి రోశయ్య తెలిపారు. ఈడ్రైన్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో సమస్య పరిష్కారం అవుతుందని కౌన్సిలర్ పి రోశయ్య తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘు వేంద్ర మాట్లా డుతూ ఈ ప్రాంత వాసులకు ఈ డ్రైన్ నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కోదాడ రోడ్డు నుంచి ఎర్ర కాలువ వరకు ఈ డ్రైన్ నిర్మాణం జరుగుతోందని వివరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 30 వ వార్డు కౌన్సిలర్ పి రోశయ్య, కౌన్సిల్ సభ్యులు పేరం సైదేశ్వర రావు ,నకరికంటి వెంకట్, డి ఈ శివ కోటేశ్వరరావు, మున్సిపల్ అధికారులు ప్రముఖులు పాల్గొన్నారు.

## దేశప్రగతిలో నెహ్రూ పాత్ర అద్వితీయం

– చర్చా గోష్ఠిలో డా.ఎన్.తులసిరెడ్డి

ప్రజాభూమి, గుంటూరు

దేశ ప్రగతిలో భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అద్వితీయమైన పాత్ర పోషించారని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. గురువారం గుంటూరులో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ ప్రగతిలో నెహ్రూజీ పాత్ర అంశంపై చర్చ గోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ పండిట్ నెహ్రూ దేశ ప్రగతికి బలమైన పునాది వేశారని, ఆ పునాదిపైనే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు నవభారత నిర్మాణాన్ని చేపట్టాయని తెలిపారు. డాక్రనంగల్, హిరాకుడ్, నాగార్జున సాగర్, తుంగభద్ర తదితర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలతో ఆహార ధాన్యాల కొరత తీర్చారన్నారు. భిలాయ్, దుర్గాపూర్, రూర్కెలా ఉక్కు కర్మాగారాలు ఆయన హయాంలో ఏర్పాటైనట్లు వివరించారు. ప్లానింగ్ కమిషన్, ఐఐటి, ఎయిమ్స్, సెయిల్, ఓఎన్జిసి, డిఆర్డీఓ, ఐఐఎం, ఇస్రో, బిహెచ్ఇఎల్, ఎల్ఐసి, ఎలక్షన్ కమిషన్ తదితర సంస్థలు కూడా ఆయన హయాంలోనే వచ్చాయన్నారు. పండిట్ నెహ్రూ చరిత్రకారుడు, యుగపురుషుడు అని తులసిరెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు లక్ష్మణరావు, ప్రొఫెసర్లు రంగయ్య, సుబ్రమణ్యం తదితర ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమ గోదావరి 4

శుక్రవారం 14 ,నవంబర్ 2025


## దుమ్ముతో ఊపిరాడుక గ్రామస్తులు రాస్తారోకో

**కొత్తచెరువు రోడ్డు వద్ద మహిళలు పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు**




**ప్రజాభూమి ప్రతినిధి- కామవరపుకోట**

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం ఏలూరు టు జంగారెడ్డిగూడెం వెళ్లే రహదారి పై నుండి వెళ్లే వాహనాలు వల్ల దుమ్మురేగి కొత్తచెరువు కాలనీ వద్ద ఉన్న ఇళ్లల్లోకి వెళ్లడంతో ఆ ఇళ్లల్లో ఉండే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ ఊపిరాడక ఆ దుమ్ము వల్ల అనారోగ్య పాలవడం జరుగుతుంది నీ మహిళలు రోడ్డుపైకి వచ్చి ధర్నా రాస్తారోకో నిర్వహించారు.గత కొద్ది రోజుల నుంచి కూడా ఏ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు అ దుమ్ము బాగా రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాము. చిన్నపిల్లలతో అని ఆ ఇళ్లల్లో ఉండే మహిళలతో సహా ఏలూరు టు జంగారెడ్డిగూడెం రహదారి పైకి వచ్చి రోడ్డుపై నుంచుని నిరసన తెలియజేయడం పాటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులకు ఎమ్మెల్యేకి విన్నవించిన, పట్టించుకోకపోవడం వల్ల నిరసన చేయవలసి వచ్చింది నావేదన వ్యక్తం చేశారు. చెవిటి వాని చెవుల శంఖం ఊదినట్లు ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానీ ఎమ్మెల్యే కానీ పట్టించుకోని రోడ్లపై ఉన్న దుమ్ము ఇళ్లల్లోకి రాకుండా మేము అనారోగ్యం పాలు కాకుండా చూడాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని కొత్తచెరువు కాలనీ దగ్గర ఉన్న కాలనీవాసులు, ప్రజలు తమ సమస్యలు పట్టించుకుని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా డివిఆర్ కే చౌదరి నియామకం



**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా డివిఆర్ కే చౌదరిని నియమిస్తూ వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామక ఉత్తర్వులు అందజేశారు.ఈ సందర్భంగా డివిఆర్ కే చౌదరి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరికి దెందులూరు నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలకు నా కృతజ్ఞతలు తెలుపుతున్నానని నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో పనిచేస్తానని వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంతో ముందుకు వెళ్తానని డివిఆర్ కే చౌదరి అన్నారు.

## 58వ గ్రంథాలయ వార్షికోత్సవ గోడ పత్రిక ఆవిష్కరణ



**ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు**

పెదపాడు శాఖా గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆహ్వాన పత్రికలు,గోడ పత్రికలు పెదపాడు తహసిల్దార్ ఏ. కృష్ణ జ్యోతి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 14 తేదీ నుండి నుండి 20 తేదీ వరకు జరగబోవు కార్యక్రమంలో పాలుపంచుకోవాలని ప్రతి ఒక్కరూ గ్రంథాలయ సభ్యత్వాన్ని తీసుకోవాలని సూచించారు.గ్రంథాలయ అధికారి దుగ్గుపోగు జాన్ బాబు మాట్లాడుతూ గ్రంథాలయాలపై అవగాహన కల్పించడం, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పెదపాడు శాఖా గ్రంథాలయం నందు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,ఈ సందర్భంగా బాలల దినోత్సవం, పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ వ్యవస్థాపకులకు, పితామహులకు నివాళులర్పించడం,వివిధ ప్రముఖా వ్యక్తులతో ప్రసంగాలు, సెమినార్లు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించబడుతుందని, నిర్వహించబడిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన ముగింపు సభలో ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతి ప్రధానం జరుగునని తెలియజేశారు.

## విద్యార్థి దశ నుంచి చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్**




**ప్రజాభూమి ప్రతినిధి- ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై శక్తి టీం సభ్యులు ఏలూరు గవర్నమెంట్ ఐ టి ఐ కాలేజీ విద్యార్థి,విద్యార్థినిలకు శక్తి యాప్ యొక్క ఉపయోగాలను గురించి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మహిళా ఎస్ఐ నాగమణి శక్తి టీం సభ్యులు మహిళా చట్టాల పట్ల అవగాహన కార్యక్రమమును నిర్వహించినారు.విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే విషయాలపై మహిళా ఎస్ఐ నాగమణితో అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ ఈ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యా సంబంధమైన విషయంలో విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ కలిగించే లాగ మెరుగైన మార్కులు సాధించాలి అంటే ప్రతి ఒక్కరు చదివే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన అయ్యే విధముగా తెలియజేశారు.శక్తి యాప్ ఒక మహిళా భద్రతకు సంబంధించిన అత్యవసర స్పందన మొబైల్ అప్లికేషన్. దీనిని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసింది. ఇది ముఖ్యంగా మహిళలు మరియు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు రూపొందించబడింది అని, ఏది అయినా అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ను ఉపయోగించిన ఎడల లేదా డయల్ 112 కు సమాచారం అందించిన ఎడల. దీని ద్వారా సమీప పోలీస్ గస్తీ బృందం తక్షణమే మీ వద్దకు చేరుకోగలరన్నారు.మహిళా రక్షణపై నమ్మకమైన సాధనం ఈ యాప్ ద్వారా మహిళలు రాత్రి పూట లేదా ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు భద్రత గా భావించవచ్చు అని తెలియజేశారు. శిక్షణ యాప్ లో మహిళల హక్కులు, చట్టాలు, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ లు మొదలైన సమాచారం లభిస్తుందన్నారు.సైబర్ నేరాలు, హరాస్మెంట్ వంటి వాటి గురించి కూడా అవగాహన పొందవచ్చు అన్నారు.శక్తి యాప్ ఒక ఆత్మ విశ్వాసానికి కలిగి ఉంటాడడానికి నిదర్శనం, మహిళలు ఎక్కడ ఉన్నా సురక్షితంగా ఉండేందుకు పోలీస్ శాఖ తీసుకున్న అద్భుతమైన చర్య. ప్రతి మహిళా తమ ఫోన్ లో ఈ యాప్ తప్పనిసరిగా ఉంచుకోవాలి అని ఏలూరు జిల్లా శక్తి టీం సభ్యులు గోపాల్ కృష్ణ, సుజాత విద్యార్థులకు ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.ఏలూరు జిల్లా వ్యాప్తంగా స్కూలు కాలేజీల వద్ద శక్తి టీం సభ్యులు గస్తీ తిరుగుతూ ఆకతాయిలు వేధింపులకు గురి చేయకుండా బాలిక లకు రక్షణ కల్పిస్తూ బాలికలకు విద్యార్థినులకు శక్తి యాప్ ను గురించి అవగాహనను కల్పిస్తున్నట్లు గా మహిళా ఎస్ఐ నాగమణి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సిపాల్ ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ , శక్తి టీం సభ్యులు అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన వారికి నగదు అందచేత

**ఏలూరు ఎస్.పి కె.ప్రతాప్ శివ కిషోర్**




**ప్రజాభూమి ప్రతినిధి- ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి జిల్లా లో పనిచేస్తున్న హెూం గార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి ఒక్క రోజు వేతనం ను సదరు చనిపోయిన హెూంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హెూంగార్డులకు ఆర్థిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే. హెూం గార్డ్ 39 ఆరిఫ్ ఖాన్ ఏలూరు జిల్లా హెూం గార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ, పదవీ విరమణ చేసినారు వారికి జిల్లా ఎస్పీ ఆర్థిక సహాయంగా రూ. 5,19,720 రూ.లు చెక్కును అందజేశారు.మహిళా హెూం గార్డ్ 175 జి వి పద్మావతి, జిల్లా హెూంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ,పదవీ విరమణ చేసినారు వారికి జిల్లా ఎస్పీ ఆర్థిక సహాయంగా రూ. 5,23,980 రూ, చెక్కును అందించారు.ద

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు.హెూం గార్డ్ లు మరణించిన ఎడల వారి యొక్క కుటుంబాలలో అర్హత కలిగినటువంటి వారికి కారుణ్య నియమకాలు జరిపినట్లు సిబ్బంది కి ఏదైనా సమస్య ఉన్న యెడల వారి యొక్క సంక్షేమం విషయంలో జిల్లా ఎస్పీని ఎప్పుడైనా కలవ వచ్చున్నారు.జిల్లా ఎస్పీ ని కలిసి వారి యొక్క సమస్యల తెలియ చేసిన యెడల, సదరు సమస్యల పట్ల తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. శ్రీ సతీష్ , ఏ .అర్.ఎస్.ఐ. భాస్కర రావు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పాతూరులో వైభవంగా ఆంజనేయ స్వామి గుడిలో ఒంటె విగ్రహ ప్రతిష్ట

**ప్రజాభూమి ప్రతినిధి- కామవరపుకోట**

మండలంలోని పాతూరు అభయాంజనేయ స్వామి ఆలయంలో గురువారం అత్యంత వైభవంగా ఒంటె విగ్రహం, కంచుగంట ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సుదర్శనం దుర్గబాబు, శిష్యబృందం ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి పూజలు నిర్వహించిన అనంతరం వెయ్యి మందికి పైగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. కామవరపుకోట భక్తాంజనేయ స్వీట్ షాప్ అధినేతలు వానపల్లి పండు నారాయణ బ్రదర్స్ స్వామి వారికి ఒంటె విగ్రహాన్ని, ఘంటా సత్యనారాయణ కనకదుర్గ దంపతులు కంచుగంటను బహూకరించారు. ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహింప చేశారు.

## అభివృద్ధి ప్రణాళికల్లో గేమ్ చేంజర్ విజన్ - 2047 ప్రాజెక్ట్

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి**



**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన విజన్ 2047 ప్రాజెక్టు లక్ష్యానికి అనుగుణంగా దెందులూరు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించేలా ప్రణాళికలు రచించి పరిపాలన అందిస్తున్నామని, నియోజకవర్గ స్థూల జాతి ఉత్పత్తిని సైతం ప్రతి అట క్రమక్రమంగా పెంచుకుంటూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని అదేవిధంగా పారిశ్రామిక యాంత్రికరణ అభివృద్ధితో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహించడం అదేవిధంగా దెందులూరు నియోజకవర్గ పరిధిలో ఆయిల్ ఫామ్ సాగును కూడా మరింత ప్రోత్సహించేలా చర్యలు చేపట్టామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో గురువారం విజన్ 2047 ప్రాజెక్టులో భాగంగా సంబంధిత సిబ్బందితో ఎమ్మెల్యే చింతమనేని సమీక్షించారు.

ఈ సందర్భంగా విజన్ 2047 కార్యక్రమాల రూపకల్పనకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన లాప్టాప్ పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా సిబ్బందికి అందజేశారు. ఎప్పటికప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి అమలు జరుగుతున్న పనుల వివరాల నివేదికలను సిద్ధం చేస్తూ తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యే చింతమనేనిని మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.

## జైనవారిగూడెం రామాలయంలో ఘనంగా నూతన విగ్రహ ప్రతిష్ట



**ప్రజాభూమి ప్రతినిధి -బుట్టాయగూడెం**

మండలంలోని జైనవారిగూడెం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పునర్నిర్మించిన ఆలయంలో గురువారం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు దొరేపల్లి రాంబాబు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి కొప్పుల నారాయణస్వామి, గంగమ్మ దంపతులు సహకరించగా, నూతన విగ్రహాలను గుడివాడ మండలం, జింటకుర్రుకు చెందిన పొట్లూరి స్వరాజ్యలక్ష్మి అందించినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఉత్సవ విగ్రహాలను బేతుపల్లి గంగవరంకు చెందిన మందపాటి కేశవరెడ్డి అందించారని, దిప్పకాయలపాడుకు చెందిన గన్నమనీడి వరప్రసాద్ చౌదరి నూతన విగ్రహాల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందించినట్లు చెప్పారు. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని చెప్పారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో గ్రామస్తులు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారని, భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నసమారాధన జరిపించినట్లు వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణను ఆలయ కమిటీ సభ్యులు దొరేపల్లి చిన్న నాగేశ్వరరావు, దొరేపల్లి ఫణీంద్ర, దొరేపల్లి సాయి, ఏనుగుల శ్రీనివాసరావు, నీలం కనకారావు, దాసరి వెంకటేశ్వరరావు, తదితరులు పర్యవేక్షించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నేతలు ఊడా నాగరాజు, తాటి వెంకటరమణ, బిజెపి పోలవరం నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, మండల బిజెపి అధ్యక్షుడు కోసూరి నరేష్, బిజెపి మహిళా నేతలు పులపర్తి స్వరాజ్యలక్ష్మి, లకంసాని అరుణ హాజరయ్యారు.

## మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ లో ప్రతిభ కనబరిచిన గంట షైనీకి టిడిపి నేతల అభినందన.



**ప్రజా భూమి ప్రతినిధి-ఆకివీడు**

నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ లో ప్రతిభ కనబరిచిన గంట షైనీ కి ఆకివీడు టిడిపి కార్యాలయం లో టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మోటుపల్లి రామవరపు ప్రసాద్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంధం ఉమా సత్యనారాయణ లు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ నల్గొండ జిల్లా దేవరకొండ వైష్ణవి ఫంక్షన్ లో ఆయుష్ కరాటే అకాడమీ - దేవరకొండ వారు నిర్వహించిన నేషనల్ అల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2025 లో ఆకివీడుకు చెందిన గంటా షైనీ కి నంది అవార్డు రావడం ఎంతో గర్వకారణమని అన్నారు. షైనీ అతి చిన్న వయస్సు 8 నెలల నుంచి తండ్రి గంటా. శ్రీను శిక్షణలో కరాటే నేర్చుకుంటూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయం అని. షైనీ చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ తన నైపుణ్యాన్ని చాటుతుంది అన్నారు. ఈ కార్యమంలో మండల ప్రధాన కార్యదర్శి నౌకట్ల రామారావు, తెలుగు మహిళ నాయకురాలు బొచ్చు సరళ కుమారి, మండల సమైక్య అధ్యక్షురాలు బొర్రా సుజాత, దుంపగడప గ్రామ సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు, కేవీఆర్ బాబు, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు స్ఫూర్తి ఆదివాసి పోరాట యోధుడు బిర్సా ముండా.

**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్**



**ప్రజాభూమి ప్రతినిధి -బుట్టాయగూడెం**

ఆదివాసి పోరాటయోధుడు బిర్సా ముండా నేటి యువతకు ఆదర్శప్రాయుడు, స్ఫూర్తి ప్రదాత అని కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్ అన్నారు. మండలంలోని రెడ్డిగూడెంలో జనజాతీయ గౌరవ్ దివస్ 15 రోజుల కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన జన్ సున్వెలి గ్రామ సభలో బిర్సా ముండా చిత్రపటానికి పీవో పువ్వులు సమర్పించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ సభలో పిఓ రాములు నాయక్ మాట్లాడుతూ బిర్సా ముండా ఒక భారతీయ గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు మరియు సంస్కర్త అని కొనియాడారు. 19వ శతాబ్దంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా "ఉల్గులాన్" అనే ఉద్యమానికి నాయకత్వం వహించారని, దీని ముఖ్య ఉద్దేశ్యం గిరిజనుల హక్కులు,భూమిని రక్షించడం అని గుర్తు చేశారు. తనను తాను ఒక దైవంగా ప్రకటించుకుని, ముండా తెగను సంఘటితం చేసి, బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేశారని చెప్పారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజనుల పాత్రను తెలియజేయడంలో బిర్సా ముండా ఒక ముఖ్యమైన వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు. ఆయన గౌరవార్థం భారత పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ఆయన చిత్రాన్ని ఉంచుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ యమ్.పి.డి.ఒ., రాజానగరం సర్పంచ్, గ్రామ పంచాయతీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో సినీ నటుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్



ప్రజాభూమి ప్రతినిధి-సఖినేటిపల్లి

సఖినేటిపల్లి అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీలక్ష్మినరసింహస్వామి వారిని సినీ నటుడు శ్రీ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి , వేదాశీర్వచనం అందించారు వీరికి శ్రీస్వామివారి దర్శన అనంతరం ఆలయ సూపర్డెంట్ పి.విజయసారధి శ్రీ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదములు అందజేయడం జరిగింది

## గండేపల్లి లో పీఎంఎవై గృహ ప్రవేశాల వేడుకలో పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు.

### లబ్దిదారులకు తాళాలు,గృహ మంజూరు పత్రాలు అందచేసిన మోహనరావు.



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజక వర్గం గండేపల్లి మండలం మురారి గ్రామ సచివాలయం ఆవరణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావుచేతుల మీదుగా గృహ ప్రవేశాల వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా మురారి గ్రామానికి చెందిన నీలి కనకలక్ష్మి కుటుంబానికి తాళాలు , నూతన గృహ నిర్మాణం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ గండేపల్లి మండలంలో 166 గృహ నిర్మాణాలు పూర్తి అయ్యాయని నియోజకవర్గ వ్యాప్తంగా 660 మంది లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని వారందరికీ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో తాళాలు అందచేయడం జరుగుతుందన్నారు. అన్న నందమూరి తారక రామారావు కూడూ గుడ్డ నీడ నినాదంతో టిడిపి పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో లక్షలాదిగా ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అనంతరం చంద్రబాబు 16 సంవత్సరాల ముఖ్యమంత్రిగా కొన్ని లక్షల ఇల్లు కట్టించి ఇచ్చారని మళ్లీ కూటమి ప్రభుత్వం తర్వాత ఇల్లు నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని ఆ నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, మురారి ఉప సర్పంచ్ జాస్తి వసంత్, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, మల్లేపల్లి సొసైటీ చైర్మన్ దిడ్డి చిన్న శ్రీను, ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు, మురారి సొసైటీ చైర్మన్ చావా చౌదరి, గద్దె అబ్బన్న, ఉండవల్లి బుల్లయ్య, జాస్తి రాధాకృష్ణ, చంద్రాల పెద్ద వెంకన్న ఆత్కూరి రాము, గండేపల్లి ఎండిఓ, హౌసింగ్ ఏఇ పి మణికంఠ, బిజెపి నాయకులు రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు మెటీరియల్ కొరకు స్థలాన్ని పరిశీలించిన అర్. డి. ఓ. కె. మాధవి



ప్రజాభూమి ప్రతినిధి-మామిడికుదురు

స్థానిక మండల పరిధిలో నగరం 1, 2 ,గెద్దాడ గ్రామాలలో ఓ ఎన్ జి సి అద్దె స్థలాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మెటీరియల్ స్టోర్స్ మరియు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాల ఏర్పాటు కొరకు ప్రాథమిక పరిశీలన చేసినట్లు రెవెన్యూ డివిజనల్ అధికారిని కె మాధవి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిధిలో నగరం గెద్దాడ గ్రామాలలో రాష్ట్ర తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులతో కలిసి ఆర్డిఓ తాసిల్దారు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు సర్వేయర్లు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు మెటీరియల్ స్టోర్ కొరకు స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షకు ఇంజనీర్ బి రాజేశ్వరి, తాసిల్దార్ సునీల్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జోయా లూకాస్ జ్యూవెలరీలో జాబ్ మేళా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన జోయా లుకాస్ జ్యూవెలరీ నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు భర్తీ చేయుటకై ఈనెల 18 వ తేదీ మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వికాస కార్యాలయం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. జోయా లుకాస్ జ్యూవెలరీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ పోస్టుల కోసం భర్తీ జాబ్ మేళా జరుగుతోందన్నారు. ఈ జాబ్ మేళాలో ఫ్రెషర్‌లు మరియు అనుభవం ఉన్న వారు రెండూ రిక్రూట్ మెంట్ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. స్థానిక పట్టణంలో నూతనంగా ప్రారంభించనున్న జోయాలుకాస్ జ్యూవెలరీ బ్రాంచ్ నందు పనిచేయుటకుగాను సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 200 వరకు ఖాళీలు ఉన్నాయన్నారు. ఫ్రెషర్‌లు మరియు అనుభవజ్ఞులు ఇద్దరూ దరఖాస్తు చేసుకొనవచ్చునన్నారు. డిగ్రీ, లేదా సమానమైన డిప్లొమా కలిగి ఉండాలన్నారు. పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకొనవచ్చునన్నారు. ఎంపిక విధానం వాక్-ఇన్ ఇంటర్వ్యూల ద్వారా జ్యూవెలరీ నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావచ్చునన్నారు. రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా సేల్స్ ఎగ్జి క్యూటివ్ పోస్టులు నింపడం జరుగుతుందన్నారు. విద్యార్హత ధ్రువపత్రాలు ఆధార్ నేటివిటీ ఎక్స్పీరియన్స్ తదితర ధ్రువ పత్రాలు తప్పనిసరిగా తీసుకుని వచ్చి ఈనెల 18 న మంగళవారం ఉదయం 10 గంటలకు వికాస కార్యాలయానికి హాజరు కావాలన్నారు. నిరుపేద,చిన్న పట్టణాల అభ్యర్థులకు మంచి అవకాశమన్నారు. ప్రారంభ జీతం రూ 20 వేల నుండిరూ 32వేల వరకు ఉంటుందన్నారు. వీటితో పాటుమెడికల్ బెనెఫిట్స్, పిఎఫ్ అలవెన్సెస్, ప్రమోషన్ అవకాశాల్లో మెరుగైన వాతావరణం ఉందన్నారు. ఉద్యోగం సురక్షి తంగా, అధిక వృద్ధి అవకాశాలతో ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కొరకు జోయా లుకాస్ వెబ్సైట్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి ఇ వో సేభాష్టియన్, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి-మలికిపురం

మలికిపురం మండలం అడవిపాలెం గ్రామంలో రూ 32 లక్షల RGSA మరియు MGN-REGS నిధులతో నూతనంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేయుటకు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ భూమి పూజ చేసారు. అనంతరం స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ అడవిపాలెంలో పంచాయతీ భవనం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అయిదు సంవత్సరాలుగా పంచాయతీ భవనం లేక ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడ్డారు అని అన్నారు. అదే విధంగా జరుగుతున్న అభివృద్ధిని సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని గ్రామ సమస్యలను కూడా సోషల్ మీడియా ద్వారా వెలికి తీయాలని అన్నారు. సోషల్ మీడియా గ్రామాభివృద్ధికి ఒక వేదిక ఉపయోగించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కారం చేయాలి



ప్రజా భూమి ప్రతినిధి-యు. కొత్తపల్లి

మత్స్యకార సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి బేబీ రాణి అన్నారు. సిపిఎం పార్టీ యు.కొత్తపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉప్పాడ,అమీనాబాద్, మూలపేట గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి బేబీ రాణి, మండల కార్యదర్శి జి అప్పా రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మండలంలో 30 వేల మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా లక్షమంది పరోక్షంగానూ సముద్రంపై ఆధారపడి వేటని జీవన ఆధారంగా భావిస్తూ జీవిస్తున్నారని ఈప్రాంతంలో కాలుష్య పరిశ్రమలు ఏర్పాటు చేయడం వల్ల సముద్రం కలుషితమై చేపలు నశించుడం లేదా దూర ప్రాంతాలకు పోవడం జరుగుతుందని దీని మూలంగా మత్స్యకారులకు చేపలు పడక దుర్భరమైన పరిస్థితులను అనుభవిస్తున్నారని వారు అన్నారు కావున మత్స్యకారులు ఎదుర్కొంటున్నసమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్లు వెంటనే పూర్తి చేయాలని తీర ప్రాంతం పొడవునా రక్షణ గోడ ఏర్పాటు చేయాలని ప్రతినెల ఉచిత రేషన్ ఇవ్వాలని పరిశ్రమల్లో కాలుష్యాన్ని శుద్ధి చేయించి సముద్రంలోకి వదలాలని వారు కోరారు ప్రభుత్వం వెంటనే స్పందించి మత్స్యకారుల సమస్యలు పరిష్కారం చేయాలని లేకపోతే మత్స్యకారులు చేస్తున్న ఆందోళనకు సిపిఎం పార్టీగా అన్ని విధాల మద్దతు తెలియజేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చంద్రమండల పద్మ,కాళ్ల నాగేశ్వరరావు, సిహెచ్ నారాయణరెడ్డి,అంగర వాసు,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించండి

- మంత్రి కందుల దుర్గేష్
- టీటీడీ శ్రీవాణీ భజన మండపం పథకం కింద నిధుల మంజూరుకు కృషి చేస్తానని వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

గ్రామాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించే ఉద్దేశ్యంతో ఆలయాల నిర్మాణాలకు ప్రతిపాదనలు స్వీకరిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. టీటీడీ శ్రీవాణీ భజన మండపం పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో 500 దేవాలయాలను మంజూరు చేసిందని ఈ నేపథ్యంలో నిడదవోలు నియోజకవర్గం నుండి సరైన ప్రతిపాదనలు పంపాలని మంత్రి కందుల దుర్గేష్ గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. దీని ప్రకారం ఒక గ్రామంలో ఒక ఆలయానికి నిధులు మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా మత్స్యకారుల కాలనీ, బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ ఇలా ఏదేని ఒక కాలనీలో ఆలయ నిర్మాణం చేపట్టేందుకు అవసరం అయిన ప్రతిపాదనలు పంపించాలి అన్నారు. కనీసం సంబంధిత ఆలయానికి సంబంధించి 5 సెంట్ల స్థలం ఉంటే రూ. 10 లక్షలు, 8 సెంట్ల కంటే ఎక్కువ స్థలానికి 15 లక్షలు, 10 సెంట్ల కంటే ఎక్కువ ఉంటే 20 లక్షలు మంజూరు అవుతాయన్నారు. ప్రతిపాదనలు పంపే వారు స్థానిక ప్రజాప్రతినిధుల లేఖలను, ఖాళీ స్థలం ఫోటోలను, ఆలయ ప్లాన్ జీపీఎస్ ఫోటోను జత చేయాల్సి ఉంటుందని వివరించారు. మరిన్ని వివరాలకు నిడదవోలులోని క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఆలయాల నిర్మాణంతో గ్రామాల్లో ఆధ్యాత్మికతతో పాటు భక్తి భావం పెరిగి ప్రశాంత వాతావరణం నెలకొంటుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

## ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు సిద్ధం

- కాజులూరు మండలలో 22 కేంద్రాలు ఏర్పాటు
- వ్యవసాయ అధికారి అశోక్



ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

కాజులూరు మండల పరిధిలో లో ఖరీఫ్ సీజన్ నుండి రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు 22 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా ధాన్యం కొనుగోలకు సిద్ధంగా ఉన్నట్లు కాజులూరు వ్యవసాయ అధికారి వి అశోక్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన ద్వారా విషయాన్ని తెలిపారు. ఈ సంవత్సరం కామన్ మాన్ రకాలు అయిన స్వర్ణ, ఎం టి యు1318 రకాలకు 75 కేజి ల బస్తాకు రూ 1777/- అలాగే సన్న రకం ధాన్యాలకు రూ 1792/- గా కనీస మద్దతు ధర నిర్ణయించడం జరిగిందన్నారు. కావున రైతులు తమ ధాన్యం అమ్ముటకు మండలపరిదిలో ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సంప్రదించాలని ఈసందర్భంగా ఎఒ కోరారు. తేమ 17 శాతం వచ్చేలా రైతులు చూసుకుంటే ప్రభుత్వం అందించే పూర్తి మద్దతు ధర లభిస్తుందని వ్యవసాయ శాఖ తరపున ఏవో తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.

## అమలాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణస్వీకార మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం పట్టణంలోని మెట్ల రమణబాబు ఇంటి వద్ద అమలాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణస్వీకార మహోత్సవంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ బాద్యతతో అందరూ సమిష్టిగా పని చేసి తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని వారిని కోరడం జరిగింది. వచ్చే ఎన్నికలు అన్నింటిలో టీడీపీ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. అలాగే సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ కోసం మరియు కూటమి ప్రభుత్వం పట్ల జరుగుతున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం రాష్ట్రానికి అభివృద్ధి బాటలు వేస్తుందని కావునా తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా కష్టపడి పనిచెయ్యాలని ఎమ్మెల్యే వివరించి ప్రమాణ స్వీకారం చేసిన వారికి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, నియోజ కవర్గ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, అమలాపురం పట్టణ టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి నేతాజీ, అమలాపురం పట్టణ టిడిపి ఉపఅధ్యక్షులు శెట్టిబత్తుల దిన్నబాబు, పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రి రామస్వామి, అశెట్టి ఆదిబాబు, బొర్రా వెంకటేశ్వరరావు, నల్లా స్వామి, బాస్కర్ల రామకృష్ణ, నల్లా మల్లిబాబు, అబిరెడ్డి చంటి, పలివెల శ్రీనివాస్, మాకిరెడ్డి పూర్ణిమ, గెల్లా మీనాకుమారి, పేరూరి విజయలక్ష్మి, దంగేటి విజయ గౌరి మరియు టిడిపి పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీకరించిన ప్రతి అర్జీకి పరిష్కారం

### ప్రజాదర్బార్‌లో మంత్రి సుభాష్




ప్రజా భూమి ప్రతినిధి-రామచంద్రపురం

ప్రజల నుండి స్వీకరించిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపేలా చేస్తామని,సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గురువారం రామచంద్రపురంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంత్రి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి మంత్రి సుభాష్ కు తమ తమ సమూ వినతి పత్రాలు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి అర్జీను పరిశీలించి తక్షణమే సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా నియోజకవర్గాలతో పాటు రాష్ట్ర కార్యాలయంలో కూడా ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజలు సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, టీడీపీ రూరల్ మండలాధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, పట్టణ ఉపాధ్యక్షులు చందమామ వాసు, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వా కుల నారాయణమూర్తి, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, కూటమి పార్టీ నాయకులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం కోల్పోయిన నిరాశ్రయుల కోసం స్పెషల్ డ్రైవ్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



మానసిక అనారోగ్యంతో బాధపడుతూ, ఆదరించేవారు లేని రోడ్లపై తిరిగే నిరాశ్రయుల కోసం మనోబంధు ఫౌండేషన్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 14 శుక్రవారం అమలాపురం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారని మున్సిపల్ కమిషనర్ వి. నిర్మల్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్ ద్వారా మనోబంధు ఫౌండేషన్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల సహకారంతో మానసిక అనారోగ్యంతో బాధపడుతూ,ఆదరణ లేక, రోడ్లుపై తిగిగే వారిని విశాఖపట్నంలోని మానసిక రోగుల హాస్పిటల్ లో చేర్పించి, వైద్య సేవలు,వసతి, ఆహారం అందచేయడం జరుగుతుందని కమిషనర్ వి.నిర్మల్ కుమార్ తెలియ జేశారు. అమలాపురం పురపాలక సంఘం పరిధిలోని ఎక్కడైనా మతిస్థిమితం లేని, రోడ్లపై తిరిగే వ్యక్తులు కనిపిస్తే ఈ నెంబర్‌కు 8978887145 సమాచారం ఇవ్వాలని కమీషనర్ వి.నిర్మల్ కుమార్ తెలియజేశారు.

# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి - వైఎస్సార్ విద్యార్థి విభాగం డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా కళాశాలను నడుపుతున్న గుంతకల్లు పట్టణంలోని నారాయణ కళాశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని వై ఎస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల ఎదుట వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4. 50 వరకు కళాశాలను నిబంధనల మేరకు నడపాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ గుంతకల్లు పట్టణంలో ఉన్న నారాయణ కళాశాల మాత్రం ఉదయం 7.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కళాశాలలో తరగతులను నిర్వహిస్తూ ఉన్నారన్నారు. దీంతో కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనై విద్యార్థి సంఘాలను ఆశ్రయిస్తున్నటువంటి పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ శక్తులు విద్యార్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తూ ఏ మాత్రం ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేకచోట్ల కార్పొరేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇలాంటి ఒత్తిడిలకు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ఈ ఆత్మహత్యలకు కార్పొరేట్ యాజమాన్యం విద్యార్థుల పైన చేస్తున్నటువంటి ఒత్తిడి ప్రభావమే అన్నారు. రాష్ట్రంలో ఎంత మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతున్నప్పటికీ కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రం పేద,మధ్య తరగతి విద్యార్థుల శవాలమీద చిల్లర ఏరుకునే వ్యాపారం చేస్తున్నాయన్నారు. విద్యార్థులతో అధిక ఫీజులు వసూలు చేస్తూ అదేవిధంగా కళాశాల యాజమాన్యమే అధిక ధరలకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్నటువంటి పరిస్థితి..ఈ కూటమి ప్రభుత్వం మాత్రం ఇలాంటి కళాశాలల పైన చర్యలు తీసుకోకుండా చూసీ చూడనట్టుగా అంటోందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు స్పందించి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సమయం పాటించని కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ విద్యార్థి విభాగంగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. లేనిపక్షంలో రాబోవు రోజుల్లో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలకు కూడా దిగుతామని ప్రభుత్వానికి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు మండల ఉపాధ్యక్షుడు గణేష్, నాయకులు శివ అజయ్ మధు తదితరులు పాల్గొన్నారు

# వైవిఆర్ నుండి కుడి కాలువకు నీటివిడుదల



ప్రజాభూమి, ముదిగుబ్బ

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ముదిగుబ్బ మండలంలోని అడవి బ్రాహ్మణపల్లి తండా వద్ద నిర్మించిన యోగి వేమన రిజర్వాయర్ నుండి గురువారం కుడి కాలువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్ట్ ఏఈ కృష్ణకుమార్ తెలిపిన ప్రకారం ప్రాజెక్ట్ కుడికాలువ కింద ఉన్న అంకన్నకుంట, కొడవాండ్లపల్లి చెరువులకు 60 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్ గోడి జయప్రకాష్ నాయుడు, వైస్ చైర్మన్ శివయ్య, రాష్ట్ర రైతుసంఘం కార్యదర్శి బాసినేని రమేష్ బాబు, టిడిపి ముదిగుబ్బ మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్, ఇరిగేషన్ జేఈ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు. నీరు విడుదల చేయడంతో భూగర్భ జలాలు పెరగడం, పంటల సాగు సులభతరం అవుతుందనే ఆశాభావం రైతులలో వ్యక్తమైంది. ఈ సందర్భంగా రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# “పురం”లో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

## -ఎఐఎస్ బి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అతిపెద్ద పట్టణంగా పేరుగాంచిన హిందూపురంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయాలని ఎఐఎస్ బి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం నియోజకవర్గ పరిధిలోని హిందూపురం పట్టణంతోపాటు, రూరల్, లేపాక్షి, చిలమత్తూరు మండలాలు ఉన్నాయన్నారు. ఆయా ప్రాంతాలకు చెందిన అనేకమంది విద్యార్థులతో పాటు పరిగి, సోమందేపల్లి, మండలాల నుండి కూడా విద్యార్థులు డిగ్రీ చదువుకోవడానికి హిందూపురం పట్టణానికి వస్తుంటారని తెలిపారు. అయితే హిందూపురం పట్టణంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల లేకపోవడంతో ఎంతో మంది పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హిందూపురంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ డిగ్రీ కళాశాల కళాశాల లేకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో వేలకు వేలు ఫీజులు కట్టలేక ఎంతోమంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి కూలీ పనులు చేస్తున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని హిందూపురం పట్టణంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలను ఏర్పాటు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ బి నాయకులు పవన్ కుమార్, గోపి, శశి, భరత్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, రఘు, వినోద్, ఉమేష్, కల్యాణ్, ప్రేమ్ బాబు, వేణు, సాయి, అరవింద్, రాజేష్, మనోజ్, కార్తీక్, హనుమంత్, బాబాజాన్, రాజు, సాయికార్తీక్, వర్ధన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతో పర్యావరణ పరిరక్షణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పచ్చదనాన్ని పెంపొందించడం వల్ల పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం మణేసముద్రం ప్రాథమికోన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఇంటింటా ఒక చెట్టు నాటితే ఊరంతా ఒక వనం లాగా మారుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి సంరక్షించాలని సూచించారు. సప్తగిరి కళాశాలల ఏవో గంగిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, లేదంటే భూమి మీద ఆక్సిజన్ లభించక మానవ మనుగడ కష్టమవుతుందని చెప్పారు. వర్షాలు సకాలంలో కురువక, పంటలు పండక, తాగడానికి మంచి నీళ్లు కూడా దొరకని పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం జయమ్మ, ఎన్ఎస్ఎ పిఓ ఏ.కేశవరెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం అనాలోచితంగా చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకునే వరకు వైకాపా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని విద్యార్థి సంఘం నాయకులు పేర్కొన్నారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి ఆదేశాలు మేరకు గురువారం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైకాపా యువజన విభాగం, విద్యార్థి విభాగం అద్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోజ్ జులియేట్, కదిరేష్ మాట్లాడుతూ, మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి పేదలకు విద్య వైద్యం దూరం చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తోందన్నారు. ఫీజులు చెల్లించుకోలేని పేద విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా నైపుణ్యంతో వైద్య విద్యను అభ్యసించడానికి ఎంతో ఇష్టంగా ఉన్నారని, అయితే ప్రైవేటీకరణ వలన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం చంద్రబాబు నాయుడు తన బినామీలకు ఈ మెడికల్ కళాశాలలను అప్పచెప్పి వారి ద్వారా వైద్య విద్యను వ్యాపారంగా మలుచుకోవాలన్న దురదృష్టితో ముందుకు వెళ్తున్నారని మండిపడ్డారు. రాజధాని అంటూ లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది మంది పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే ఆధునిక దేవాలయాల కోసం ఈ ప్రభుత్వం రూ. 5వేల కోట్లు ఖర్చు చేయలేదా అంటూ ప్రశ్నించారు. ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన, విద్యార్థి సంఘాల నాయకులు బెన్నీ , సుమన్, బాలరాజు, సౌరభ్ హనోక్, సంపత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ కలిసిన సోషల్ మీడియా సైనికుడు



ప్రజా భమి, ధర్మవరం

తాడేపల్లి లోని వైయుస్సార్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని ధర్మవరం పట్టణ సోషల్ మీడియా కన్వినర్ రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా రాష్ట్రంలో సోషల్ మీడియా సోదరుల పై జరుగుతున్న అక్రమ అరెస్టులు పలు విషయాలపై చర్చించారు. అనంతరం ధర్మవరం నియోజకవర్గం లోని వైస్సార్సీపీ కుటుంబసభ్యుల క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో సోషల్ మీడియా సోదరులకు సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్నిశలు శ్రమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.

# “కేతిరెడ్డి... ఇతరులపై మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు” : హరీష్ బాబు హెచ్చరిక

- “ఐదేళ్ల వైసీపీ చేయలేని అభివృద్ధి 16 నెలల్లో బీజేపీ చేసి చూపించింది”:
- “జాగిలాలు అని ఎద్దేవా చేసిన కేతిరెడ్డికి ఘాటైన సమాధానం : “అవును మేము జాగిలాలమే, కానీ విశ్వాసంతో ఉన్నవాళ్లం”
- “నడి బజార్లో బట్టలూడదీసి ప్రజలతోనే కొట్టిస్తాం” : కేతిరెడ్డిపై హరీష్ బాబు ఆగ్రహం
- “3.0 అంటున్నావు.. జీరోగా మిగిలిపోతావు”.. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై విరుచుకుపడ్డ హరీష్ బాబు



ప్రజా భూమి, ధర్మవరం

మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు వైసీపీ నేత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గురువారం ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. “కేతిరెడ్డి... ఇతరులపై మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు. ప్రజల జోలికొచ్చిన వారిపై కన్నెత్తి చూసినట్లు ఆధారాలు దొరికితే బట్టలూడదీసి వారితోనే కొట్టిస్తాను... జాగ్రత్త!” అంటూ హెచ్చరించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల కాలంలోనే రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు కోట్లాది రూపాయల నిధులు తెచ్చి ధర్మవరానికి అభివృద్ధి పునాది వేశారు అన్నారు. “ఐదేళ్ల వైసీపీ పాలనలో జరగని అభివృద్ధి, కేవలం 16 నెలల్లోనే బీజేపీ చేసి చూపించింది” అని ఆయన గర్వంగా తెలిపారు. రూ.29.30 కోట్లతో అమృత్ పథకం కింద పట్టణ నీటి సరఫరా మెరుగుదల పనులు, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పలు ప్రాజెక్టులు చేపట్టిన ఘనత సత్యకుమార్ గారిదేనని ఆయన పేర్కొన్నారు. “సంస్కృతి సేవా సమితి ద్వారా రూ.10 లక్షలతో పోతుకుంట బీసీ కాలనీలో వాటర్ ప్లాంట్, రూ.35 లక్షలు ఖర్చుచేసి లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ ద్వారా 20 మంది యువతకు శిక్షణ ఇవ్వడం, జాబ్ మేళా ద్వారా 2400 మంది యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడం, మరో 12 మంది యువతులకు ఉచిత బ్యాంకింగ్ కోచింగ్, అలాగే 75 మంది వృద్ధులకు ఉచిత మోకాలు ఆపరేషన్లు చేయించడయ %ఖశ్రీశ్రీ% ఈ అభివృద్ధి కృషి సత్యకుమార్ యాదవ్ గారి సారథ్యంలోనే సాధ్యమైందన్నారు. “అభివృద్ధిని ప్రోత్సహించాల్సిన కేతిరెడ్డి, బీజేపీ కార్యకర్తలను ‘జాగిలాలు’ అంటున్నాడు. కానీ ఆ జాగిలాలే ఈ దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించినవారు!” అని ఆయన ధాటిగా అన్నారు. “అవును, మేము జాగిలాలమే... కానీ మాలో విశ్వాసం ఉంది! నీలాంటి వారిలో మాత్రం నమ్మకం లేదు. ధర్మవరం ప్రజల కోసం మేము వెంకయ్య నాయుడు వద్ద లాబీయింగ్ చేస్తున్నాం ు మీలాగా తిన్నింటి వాసాలు లెక్కపెట్టే పరిస్థితి మాకు లేదు,” అంటూ హరీష్ బాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. “మీ గుట్టు విప్పితే ధర్మవరంలో తిరగలేవు. స్థలాలు, పొలాలతో చేస్తున్న అవినీతి ఆధారాలు బయటపెడితే నడిబజార్లో బట్టలూడదీసి ప్రజలతోనే కొట్టిస్తాం!” అని ఆయన హెచ్చరించారు. కేతిరెడ్డి “3.0” అంటూ చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన వెంగోక్తులు విసిరుతూ “త్రీ అంటే కూటమి, కానీ జీరో అంటే మీరే! మళ్లీ కూడా జీరోగానే మిగిలిపోతారు!” అన్నారు. “బీసీలపై విమర్శలు చేసిన వారు ఎప్పుడూ రాజకీయంగా బాగుపడిన దాఖలాలు లేవు. అందుకే మీరు కూడా ఎథిక్స్ లేని వ్యక్తిగా మిగిలిపోతున్నారు,” అని హరీష్ బాబు ఎద్దేవా చేశారు. “మెడికల్ కాలేజీల నిధుల విషయంలో రూ.700 కోట్లు దోచుకున్నారని చెప్పడం పూర్తిగా అబద్ధం. ఇప్పటికైనా మాట్లాడేటప్పుడు హుందాగా, ముందు వెనుక ఆలోచించి మాట్లాడడం నేర్చుకోండి,” అని ఆయన కేతిరెడ్డికి సూచించారు.

# రాజ్యాంగ పరిరక్షణలో - మీడియా పాత్రపై వ్యాసరచన పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి,గుంతకల్లు:

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో గురువారం రాజ్యాంగ పరిరక్షణలో మీడియా పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు గుంతకల్లు ఎస్.కె.పి డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య పర్యవేక్షణలో ఈ పోటీలు విజయవంతంగా జరిగాయి.కళాశాల విద్యార్థులు పాల్గొని తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎస్.కె.పి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య, కళాశాల అధ్యాపకులు గోపి నాయక్,జమీల బేబి,ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గ అధ్యక్షులు జి.ఎం. రఫీ, పట్టణ ప్రధాన కార్యదర్శి బి. వెంకటరాముడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువల పరిరక్షణలో మీడియా కీలకంగా వ్యవహరిస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో మీడియా నిష్పక్షపాత పాత్ర అత్యంత అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు సమాజంలోని వాస్తవాలను విశ్లేషించి, సత్యనిష్ఠతో రచనలు రాయాలని సూచించారు.విజేతలకు ఈ నెల 16వ తేదీన జరగనున్న జాతీయ పత్రికా దినోత్సవ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవి శంకర్ శర్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ,కళాశాల అధ్యాపకులు వనజమ్మ,అరుణ జ్యోతి,ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు కురుబహరి,గుడిసె చిన్న,రఘునాథ్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధిపై అవగాహన కార్యక్రమం.. డాక్టర్ పుష్పలత, డాక్టర్ దిలీప్ కుమార్



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టి నియంత్రణ కార్యక్రమములో భాగంగా డాక్టర్ పుష్పలత ,డాక్టర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి పై అవగాహనా కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ నుంచి 30వ తేదీ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని. ప్రతి ఆశా కార్యకర్త, మేల్ వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి, ఇంటి అందు గల అందరికీ కుష్టి వ్యాధిపై అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించవలెనని వారు తెలిపారు. ఎవరికైనా శరీరంపై స్పర్శ లేని మచ్చలు ఉన్నచో వారిని మెడికల్ ఆఫీసర్ కి రెఫర్ చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు ప్రతి ఆశా కార్యకర్త మేలు వాలంటీర్లు తమకు కేటాయించిన గృహములలో తప్పక, విధిగా సర్వే నిర్వహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సాంబశివమ్మ, హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జై తుంబి, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మేల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మామిడి పూత, పిందె దశలో సస్యరక్షణ చర్యలపై రైతులకు శిక్షణ - ఉద్యాన శాఖ

ప్రజాభూమి ఒంటిమిట్ట:
సిద్ధవటం,మామిడి తోటలలో పూత, పిందె దశలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్యాన శాఖ అధికారి జయభారత్ రెడ్డి గారు సిద్దవటం మండలంలోని జ్యోతి, వంతాటిపల్లి గ్రామాలలో నిర్వహించారు ఈ సందర్భంగా ఉద్యాన శాస్త్రవేత్త మానస గారు మాట్లాడుతూ, నవంబర్%-%డిసెంబర్ నెలల్లో పూత సమానంగా రావడానికి లీటరు నీటికి నైట్రేట్ ఏ10గ్రా, జింక్ సల్ఫేట్ ఏ2.5గ్రా, బోరాన్ ఏ1.25గ్రా చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. తేనెమంచు పురుగు నివారణకు మూడు దశల్లో సరైన సమయంలో పురుగుమందులు పిచికారీ చేయాలనీ, కాండం తొలిచే పురుగును నివారించేందుకు ఆర్కా బోరర్ మందుతో డెమో కూడా నిర్వహించారు ఉద్యాన అధికారి జయభారత్ రెడ్డి గారు మాట్లాడుతూ, మొగ్గ దశలో రోగోర్ ఏ2 మి.లి లీటరు నీటికి, తేనెమంచు పురుగు, తామర పురుగు నివారణకు క్లోరోపిరిఫోస్ ఏ2.5 మి.లి పిచికారీ చేయాలని సూచించారు. పిందె దశలో (బఠాణి సైజు వచ్చినప్పుడు) బుప్రోఫుజెన్ ం అసిఫేట్ ఏ1గ్రా, పక్షి కన్ను తెగులు, బూడిదే తెగులు నివారణకు స్కోర్ ఏ0.5 మి.లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు అలాగే పంట కోతకు నెల రోజుల ముందు మరోసారి పిచికారీ చేయడం అవసరమని తెలిపారు. మొగ్గ దశలో మరియు కాయ బఠాణి సైజులో ఉన్నప్పుడు ఆర్కా మాంగో స్పెషల్ ఏ5గ్రా లీటరు నీటికి పిచికారీ చేయడం మంచిదని చెప్పారు. పచ్చి పూత, నల్ల పూత దశల్లో మాత్రమే మందులు పిచికారీ చేయాలని, పూత పూర్తిగా విచ్చుకున్నప్పుడు మందులు వాడకూడదని సూచించారు ఫిబ్రవరి-మార్చి నెలల్లో 10 సంవత్సరాలు పైబడిన చెట్లకు 15 రోజులకొకసారి తడులు ఇవ్వాలని, డ్రిప్ సిస్టమ్ ద్వారా ఒక్కో చెట్టుకు రోజుకు 60-90 లీటర్ల నీరు



అందించాలని తెలిపారు. పండు ఈగ నియంత్రణకు నిమ్మకాయ సైజు రాగానే ఎకరాకు 20 పండు ఈగ బుట్టలను ఏర్పాటు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు వరి సాగును తగ్గించి ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. రియా ఆగ్రోస్ కంపెనీ ప్రతినిధి హరీష్ గారు ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రభాకర్ రెడ్డి, రైతు సేవ సిబ్బంది ప్రేమ్ సందీప్, హసీనా, చంద్ర, ప్రియదర్శిని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రియా ఆగ్రో మండల ప్రతినిధి ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సొమ్ము ఎత్తుకెళ్లిన హార్టికల్చర్ అసిస్టెంట్

- మోసపోయిన రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలి : ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి
- వారంలోపు డబ్బు చెల్లించకపోతే వైకాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన

ప్రజాభూమి, పులివెందుల
రైతుల సొమ్ము ఎత్తుకెళ్లిన సచివాలయ హార్టికల్చర్ అసిస్టెంట్ ను అదుపులోకి తీసుకొని, రైతుల ఖాతాలో డబ్బు జమ చేయాలి అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంకాలమ్మ గూడూరు సచివాలయానికి చెందిన హర్టికల్చర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి రైతుల దగ్గర శనిగలు రిజిస్టర్ చేసుకొని రైతుల వద్ద నుంచి దాదాపు 20 లక్షల రూపాయలు వసూలు చేసుకున్న తర్వాత ఆ డబ్బుతో ఉడయించడం జరిగిందన్నారు. పరారై మూడు వారాలు దాటిన అటు పోలీసులు,ఇటు రాజకీయ నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. రైతులు ప్రభుత్వ ప్రతినిధికి చెల్లిం చిన సొమ్మును ప్రభుత్వ అధికారులు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాం డ్ చేశారు.



ఇప్పటికైనా కలెక్టర్ బాధ్యత తీసుకొని రెవెన్యూ యాక్ట్ ప్రకారం రైతులకు సొమ్ము చెల్లించి తరువాత ప్రవీణ్ కుమార్ రెడ్డి దగ్గర నుంచి రికవరీ చేసుకోవాలని ఆయన సూచించారు. దాదాపు 127 మంది రైతులు వద్ద నుంచి 20 లక్షలు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి పరారై మూడు వారాలైందని మరో వారంలోపు రైతుల ఖాతాలో నగదు జమ చేయకపోతే వైకాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ప్రవీణ్ కుమార్ రెడ్డి ని అదుపులోకి తీసుకొని నగదును రికవరీ చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రైతులతో కలిసి రూరల్ సీఐ రమణ కు వినతి పత్రం అందజేశారు.



**దొంగకు కొమ్ము కాస్తున్నారా? అని పోలీసులను ప్రశ్నించిన ఎంపీ**

రైతుల వద్ద నుంచి 20 లక్షల రూపాయలు కాజేసిన దొంగకు పోలీసులు కాపలా కాస్తున్నారా? అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పోలీసులను ప్రశ్నించారు. రైతులకు సంఘీభావం తెలిపేందుకు గ్రామం లో తాను పర్యటిస్తానని తెలియడంతో పోలీసులు రైతులకు నాయకులకు నోటీసులు జారీ చేయడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. గ్రామంలో 144 సెక్షన్ విధించి రైతులు ధర్నా చేసిన, సచివాలయం వద్దకు వెళ్లిన, తాను గ్రామంలోకి వెళ్లిన రైతులపై కేసులు నమోదు చేస్తానని హెచ్చరించడం వెనుక అంతర్యం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమం లో పెద్ద ఎత్తున వైకాపా నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించండి

## - ఫ్రెషర్స్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్. నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె
ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని క్రమశిక్షణ, పట్టుదలతో విద్యను అభ్యసించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. గురువారం కళాశాల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డా.బాలగొండ గంగాధర్ నైతృత్వంలో ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీలో చేరడం ఒక కొత్త అధ్యాయమని, దీనిని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చదువు, క్రీడల్లో రానించినప్పుడే భవిష్యత్ కి పునాది వేసినట్లేనని అభిప్రాయపడ్డారు. అలాగే డా.బాలగొండ గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ విధ్యార్థుల్లో పట్టుదల, సామర్థ్యం, శ్రమించే తత్వం ఎక్కువగా ఉంటుందని, వీరు అధ్యాపకుల సూచనలు పాటిస్తే అనేక విజయాలు సొంతం చేసుకోవచ్చన్నారు. కళాశాల మెరిట్ విద్యార్థులను అభినందించేందుకు అధ్యాపకులు తమ సొంత ఖర్చులతో సత్కారం, మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, అధ్యాపకులు డా.సుధాకర్, డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, డా.రామకృష్ణ, డా.శ్రీకాంత్ రెడ్డి, డా.నాగలక్ష్మిదేవి, కిరణ్మయి, రాజారెడ్డి, అరవింద్, వినోద్, ప్రసాద్, మాధవరావు, షఫివుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**విధ్యార్థినిలకు ఘన సన్మానం :** తృతీయ సంవత్సర విధ్యార్థిని మానస, ప్రథమ సంవత్సర విధ్యార్థిని కాత్యాయని లను కళాశాల వ్యాయామ అధ్యాపకుడు ఘనంగా సన్మానించారు. వీరి ప్రతిభను అభినందిస్తూ మరెన్నో విజయాలు సొంతం చేసుకుని తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.





# వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - వ్యవసాయ సహాయ సంచాలకులు డా.ప్రభాకర్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
వరిపంట పండించే రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు డా.ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని ఇడుపులపాయ-2 రైతు సేవ కేంద్రాన్ని ప్రభుత్వం వరిధాన్యం కొనుగోలు కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరిధాన్యం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ రూ. 2389, సాధరణ రకం రూ. 2369 లకు ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని సలహా, సూచనలకు సంబంధిత రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేఖ, మహేష్ పాల్గొన్నారు.





# ప్రమాదకరంగా మ్యాన్ హెూల్


ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలో నిత్యం జనసంచారంతో రద్దీగా ఉండే గోపీహార్ వీధిలో వాహనదారులకు, పాదచారులకు మ్యాన్ హెూల్ ప్రమాదకరంగా మారింది. మ్యాన్ హెూల్ చుట్టూ గుంత ఏర్పడి మ్యాన్ హెూల్ పై ఉన్న మూత మ్యాన్ హెూల్ లోపల పడి ప్రమాదకంగా మారింది. రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా మ్యాన్ హెూల్ ప్రమాదకరంగా ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం కొన మెరుపు. రహదారి ఎప్పుడు రద్దీగా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు అదే మార్గంలో వెళ్తున్న సమయంలో ప్రమాదం సంభవిస్తే తమకు దిక్కెవరు అని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికై నా సంబంధిత అధికారులు స్పందించి మ్యాన్ హెూల్ ను మరమ్మతు చేయాలని పలువురు కోరుతున్నారు.



# ప్రజా ఉద్యమం ర్యాలీ విజయవంతం

## ర్యాలీకి తరలివచ్చి విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు-వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బుధవారం నిర్వహించిన ప్రజా ఉద్యమం ర్యాలీ విజయవంతం చేసిన పులివెందుల నియోజకవర్గం మండల అధ్య క్షులు, ఎంపీటీసీ లకు ,జడ్పిటిసి లకు, ఎంపీపీలు, కౌన్సిలర్లకు, అనుబంధ విభాగాల నాయకులకు, మహిళలకు, విద్యార్థి సంఘ నాయకులకు, కార్యక ర్తలకు, మహిళలకు, చైర్మన్ లకు, మాజీ చైర్మన్ లకు, వైకాపామండల అధ్యక్షులకు,పట్టణ అధ్యక్షు లకు, ఉపాధ్యక్షులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రజా ఉద్యమ ర్యాలీ సూపర్ సక్సెస్ అయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గం నుండి భారీ ఎత్తున జనాలు తరలి రావడం గొప్ప విశేషం అన్నారు. ఇదే ఉత్సాహంతో నాయకులు కార్యకర్తలు ముందుకు వెళితే మనకు తిరిగే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డిని మళ్లీ మనం ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు ఇదే ఉత్సాహంతో ప్రతి కార్యక్రమంలో ముందుకు వెళ్లా లన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతూ వైకాపా నాయకులను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా ఈ ర్యాలీని విజయవంతం చేసి జగన్ జన ప్రభంజనం అంటే అర్థమయ్యేలా తెలిసిందన్నారు.



# చోరీల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు - డీఎస్పీ వెంకటేశ్వర్లు

ప్రజా భూమి ఒంటిమిట:
మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో వివిధ విభాగాల రికార్డులను కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "మండలంలో చోరీల నియంత్రణకు పోలీసు విభాగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. రాత్రి వేళల్లో గస్తీలు, 'పల్లెనిద్ర' కార్యక్రమాలను ప్రారంభించాము. గ్రామాల్లో సంచరిస్తున్న అనుమానాస్పద వ్యక్తుల గురించి ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని సూచించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. "రౌడీషీటర్లు గ్రామాల్లో ఘర్షణలు, అల్లర్లు సృష్టిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.అదనంగా, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. "ఉదయాన్నే దూరప్రాంతాలకు వెళ్తున్న వాహనాలను ఆపి, డ్రైవర్లకు ముఖం కడుక్కోవడం (ఫేస్ వాషింగ్) తప్పనిసరిగా చేయించాలి. దీంతో నిద్రమత్తు తగ్గి ప్రమాదాలను నివారించవచ్చు" అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు, మండల ఎస్ఐ మహమ్మద్ రఫీతో పాటు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# కుష్టు వ్యాధిపై ఏఎన్ఎం,ఆశా వర్కర్లకు శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి,పులివెందుల
ఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఇంటింటా కుష్టు వ్యాధి సర్వే చేపట్టాలని పట్టణ ఆరోగ్య కేంద్రం నగరిగుట్టలోని అధికారణి డాక్టర్. స్నేహ ప్రతుషా, ఆర్. ప్రసన్న లత , సతీష్ లు తెలిపారు.ఇందులో భాగంగా పట్టణ ఆరోగ్య కేంద్రంలో గురువారం శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారా మెడికల్ సిబ్బందికి శిక్షణ కల్గించారు. పట్టణ ఆరోగ్య కేంద్ర లోని ఆశ, మగ వాలంటీర్లు గ్రామం లోని ప్రతి ఇంటికి వెళ్లి చర్మం మీద స్పర్శ లేని మచ్చలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి వారి వివ రాలను సేకరించారాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారి దగ్గర పరీక్ష చేయించి వాటికి సంబంధించిన చికిత్సను అందించాలన్నారు. ఈ వ్యాధి చికిత్స, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అనంతరం కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స విధానం మొదలగునవి గురించి వారు వివరించారు. మచ్చలను అశ్రద్ధ చేయకుండా శరీరంలో పూర్తిగా పరీక్ష చేయాలన్నా రు. ఇందుకోసమే ఆడవాళ్లను ఆశ వర్కర్లు, మగవాళ్ళను మేల్ వాలంటీర్లు పరీక్ష చేస్తారని వారు వివరించారు. ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని కలిసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు వెంకటప్ప

ప్రజాభూమి,పులివెందుల
ఆనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని గురువా రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజన సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, విద్యా అభివృద్ధి ఉపాధి అవకాశాల విస్త రణపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటు న్న పథకాలను క్షేత్రస్తాయిలోకి తీసుకెళ్ళి , వాటిని మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా భూమి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యుడు వెంకటప్ప కూడా గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందుగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని వారు దుశ్శాలవాతో సత్కరించి,పూల బొకే అంద జేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ నారాయణ , గిరిజ న శాఖ డైరెక్టర్ రమేష్ నాయక్ , నరసింహులు , టీఎన్ఎస్ఎఫ్ శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ప్రెసిడెంట్ మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# నెల్లమల్లి ముత్తు రాజా కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



ఆరూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తు రాజా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు,ఆయనకు 44వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పవిత్ర ప్రేమాభిమానంతో మరోసారి ఆయన సేవలను యదార్థంగా గుర్తుచేశారు.నెల్లమల్లి ముత్తు రాజా ఆరూరు పంచాయతీకి మేలు చేయడానికి ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పని చేస్తున్నారు. ఆయన కృషి వల్ల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నియమితంగా ముందుకు సాగుతున్నాయి. గ్రామ ప్రజలందరూ ఆయన నాయకత్వాన్ని గర్వంగా భావిస్తున్నారు. బూత్ కన్వీనర్ విడవలూరు వెంకట సాయి నాయుడు, ఉపాధ్యక్షులు, ఉక్కుదయ, బసవనూరు వెంకటేష్, రాయి ఉదయ్, బల్లి ఉదయ్, కంటేపల్లి సుమన్, కంటేపల్లి కోటేష్ వంటి యువ నాయకులు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఆయాసపడి, ప్రగాఢమైన స్నేహాన్ని పోషించే నాయకుడిని 'అన్నయ్య'గా పిలువడం ఆనందంగా ఉందని ఎంపిక చేసిన నాయకులు అభిప్రాయపడ్డారు. ఆయన ఆదర్శకంగా నిలవడం వల్ల యువత, పార్టీ కార్యకర్తలలో కొత్త ఉత్సాహం పొడుగుతోంది.టిడిపి యువ నేతలు మాట్లాడుతూ, "ముత్తు రాజా సేవా భావన, ప్రజలతో దృఢమైన సంబంధం గ్రామ అభివృద్ధిలో తేలికపాటి మార్గదర్శకాలుగా మారాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా గ్రామ సభ్యులందరం భాగస్వామ్యం కావడానికి ముందుకు రాగలము" అని చెప్పారు.జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయటంతో పాటు, ఈ రోజును ప్రత్యేకంగా జరుపుకోవాలని కోరారు.పత్రికలలో, సోషల్ మీడియా వేదికలపై పుట్టినరోజు సందేశాలు రాజధాని గజ్జెలా వ్యాప్తి చెందాయి. వారుసగా జరిగే కార్యక్రమాలు గ్రామ ప్రజల మధ్య సుగంధపుష్పాల వలె వ్యాప్తి చెందుతాయి.స్నేహితులు, నాయకులతో పాటు గ్రామ ప్రజలందరూ ఈ ప్రత్యేక రోజును మరపురాని స్మృతిగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ముత్తు రాజా గారి నాయకత్వ కీర్తి మరింత పరిపూర్ణం కావాలని యువ నాయకులు ఆకట్టుకుని ఉత్సాహపూరితంగా ముందుకు అడుగులు వేస్తున్నారు.ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలను పాటిస్తూ, తన పక్కన ఉన్న గ్రామ ప్రజల హృదయాల్లో నిలిచి, అందరికి మద్దతుగా నిలబడి నియమానుసారంగా అభివృద్ధిని చేర్చిపోతున్న ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అందించడం త్వరితమే జరుగుతుంది.ఈ సందర్భంగా యువ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయనతో కలిసి సమృద్ధి గ్రామ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కాంక్షించారు.44వ పుట్టినరోజు వేడుకలో ముత్తు రాజా గారి ఆచరణాత్మక సేవలు గుర్తింపుగా నిలిచి, అట్టి నాయకత్వపు విలువలను ప్రతిదినం యువత తరాలకు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# విద్యుత్ బాధిత కుటుంబానికి సిబ్బంది ఆర్థిక సాయం

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:



తిరుపతి జిల్లా సత్యవేడు విద్యుత్ శాఖ పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్గా పనిచేస్తూ విద్యుత్ఘాతానికి గురై ఇటీవల మృతి చెందిన సుబ్రహ్మణ్యం బాధిత కుటుంబానికి సంబంధించిన విద్యుత్ శాఖ సిబ్బంది 85 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఉదారత్వాన్ని చాటుకున్నారు. గురువారం తమ సిబ్బందితో విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య అలిమేలు మంగాపురం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ యజమానురాలు రేవతికి 85 వేల రూపాయల సొమ్మును అందించారు. ఈ సందర్భంగా ఏఈ వాసుదేవయ్య మాట్లాడుతూ సత్యవేడు విద్యుత్తు శాఖ పరిధిలో ఫీల్డ్ అసిస్టెంట్గా పనిచేస్తున్న సుబ్రమణ్యం మృతి చెందడం బాధాకరమన్నారు.ఇప్పటికే విద్యుత్ శాఖ పరంగా బాధిత కుటుంబానికి అందాల్సిన సొమ్ముకు సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. కాగా నాగలాపురం విద్యుత్తు శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్తో సహా స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది 18 మంది నుంచి సేకరించిన సొమ్మును బాధిత కుటుంబానికి అందించి సిబ్బంది ఉదార స్వభావాన్ని చాటుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది శేఖర్,మురుగయ్య,లోకయ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇద్దరి మరణానికి కారణమైన వాహనం తిరుత్తణిలో గుర్తింపు

ప్రజాభూమి ప్రతినిధి - నగరి:



నగరి నియోజకవర్గం, వడమాల పేట మండల పరిధిలోని తణుకు రైల్వే స్టేషన్ వద్ద బుధవారం రాత్రి గుర్తుతెలియని వాహనం నరసింహారాజు (51), రంజిత్ నాయుడు (52) లను ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదంపై స్థానిక ఎస్సై. ధర్మారెడ్డి దర్యాప్తు చేపట్టి, ప్రమాదం జరిగిన కొద్ది గంటలలోనే తిరుత్తణి వద్ద వాహనాన్ని పట్టుకున్నారు. టిఎన్ 16 జే 1989 నెంబర్ గల సిమెంట్ లారీ డ్రైవర్, తమిళనాడు తిరువన్నామలైకి చెందిన మారిముత్తు (52) ను పోలీసులు గుర్తించి, గురువారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుమల:

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తిరుమల శ్రీవారిని గురువారం దర్శించుకున్నారు.



ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 లక్షల గృహాలకు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆ గృహవాసులందరినీ భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పెట్టుబడులు సమకూర్చడం, ప్రతి ఒక్కరికీ ఉద్యోగావకాశాలు కల్పించడం, ప్రతి ఇంటి నుండి ఒక్క పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి, మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వీరందరికీ భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ కలగాలని మంత్రి ఆకాంక్షించారు.

# కశింమిట్ట సచివాలయంలో పారిశుద్ధ్యం మృగ్యం పట్టించుకునే వారు లేరా..?

ప్రజాభూమి ప్రతినిధి - నగరి:



నగరి మున్సిపాలిటీ పరిధిలోని కశింమిట్ట సచివాలయంలో పారిశుద్ధ్యం అత్యంత దయనీయంగా మారింది. గదులు చెత్తతో నిండిపోయి, బూజు పట్టి దుస్థితి నెలకొంది. లైట్లు కూడా వెలగడం లేదు. ఈ సచివాలయాన్ని పట్టించుకునే అధికారులు ఎవరూ లేరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సచివాలయంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని స్థానికులు కోరుతున్నారు.

# టీడీపీ కార్యకర్త భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి - నగరి:



విజయపురం మండలం కె. వి. పురం గ్రామానికి రంజిత్ నాయుడు బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సమాచారం అందుకున్న అనంతరం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ గురువారం వారి స్వగ్రామానికి చేరుకొని భౌతికాయానికి పూలమాల తో నివాళులుర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదం లో టీడీపీ కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరం. పార్టీలో ఆయన చురుగ్గా పాల్గొనేవారిని కొనియాడారు..వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# కళత్తూరు దళిత వాడకు శాశ్వత పరిష్కారం చూపండి

## - జిల్లా కలెక్టర్‌కు అఖిలపక్షం వినతి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



జిల్లాలోని కెవిబిపురం మండల కేంద్రానికి అతి దగ్గర ఉన్న కళత్తూరు దళితవాడ ప్రజలకు ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపాలని అఖిలపక్షం తరపున జిల్లా కలెక్టర్ వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఓళ్లూరు దగ్గరలోని రాయలచెరువు కట్ట తెగి కళత్తూరు దళితవాడను ఇతర గ్రామాలను ఏడు, ఎనిమిది వందల ఇళ్లను పూర్తిగా ముంపునకు గురిచేసి సర్వం నష్టపోయే విధంగా చేసింది. ఈ నష్టం నుండి ప్రభుత్వ సహాయంతో కొంత బయటపడినప్పటికీ ఇది పూర్తి పరిష్కారం కాదని జిల్లా కలెక్టర్ గారికి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఇతర నాయకులకు కళత్తూరు దళితవాడ ప్రజలు విన్నవించారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని జిల్లా కలెక్టర్ వేరే దగ్గర సురక్షితమైన ప్రాంతంలో ప్రత్యామ్నాయ స్థలాలు గుర్తించి ఇల్లు కట్టించి పునరావాసం కల్పిస్తామని అది మాత్రమే సంపూర్ణ పరిష్కారం అని తెలిపారు. కలెక్టర్ గారి హామీ ఆచరణ రూపం దాల్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం మనవి చేస్తున్నది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఇదే సమస్య మీద లేఖ రాశారు. మొత్తం కోలుకోలేని స్థితిలో ప్రజలు ఉన్నారు. వందలాది గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు ఇంటిలో సామాగ్రి మొత్తం నీటి పాలు అయ్యాయి. చివరికి భూమి పత్రాలు పిల్లల చదువుల సర్టిఫికెట్లు ప్రతి ఒక్కటి దొరకని పరిస్థితి .ఇందుకు తగిన యంత్రాంగం ఏర్పాటు చేసి చర్యలు తీసుకొని వారిని కష్టాలనుంటి గట్టి ఎక్కించాలని వారికి మిట్ట ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల వ్యవసాయ భూమి కేటాయించాలని అఖిలపక్షం కోరుతున్నది. గతంలో వారికి ఇచ్చిన పట్టాలను ఆచర రూపం దాల్చేటట్టు ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నది. ప్రభుత్వం ప్రకటించిన మూడున్నర కోట్లు బురద తొలగించుకోవడానికి ఇతర నిత్యావసరాలకు మాత్రం సరిపోతుంది తప్ప వారు కోల్పోయిన నష్టాన్ని భర్తీ చేయదని తెలిపారు. గేదెకు 50,000 ,గోవుకు 40 వేలు మేకలు, గొర్రెలకు 30000 లెక్కన పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. విద్యార్థులకు ఆధార్ కార్డులు సర్టిఫికెట్లు ప్రజలకు భూ రిజిస్ట్రేషన్ పత్రాలు అన్ని ప్రభుత్వమే దగ్గర ఉండి వారికి అందేటట్లు చూడాలని అఖిలపక్షం కోరుతున్నది. వారికి పూర్తి పునరావాసం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. వారు బాధల్లో ఆదుకోవడానికి ఇతర స్వచ్ఛంద సంస్థలు సిపిఎం, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ విద్యార్థులు దళిత సంఘాలు సహాయం చేసి వారిని ఆదుకున్నారని ఇది మానవత్వాన్ని చాటుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారు అందిస్తూ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ విద్యార్థులు మంచి కృషి చేశారని అదేవిధంగా ఎన్ఎస్ఎస్ ఎన్సిసి విద్యార్థులను భాగస్వాములు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్ తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చే ఘన సత్కారం అనుకున్న ఉద్యోగులు





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్

అనంతపురము నందు ఈ నెల 7 నుండి 9 తేదీలలో జరిగిన 7వ రాష్ట్ర స్థాయి రెవిన్యూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో తిరుపతి జిల్లా రెవిన్యూ ఉద్యోగులు సురేంద్ర డిప్యూటీ తహసీల్దార్ , జయరాజ్ డిప్యూటీ తహసీల్దార్ క్యారమ్స్ నందు ప్రథమ స్థానం, మ్యూజికల్ చైర్స్ నందు మాధవి, టైపిస్ట్ తహసీల్దార్ కార్యాలయం పుత్తూరు ద్వితీయ స్థానం సాధించారు. పతకాలు సాధించిన వారిని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా రెవిన్యూ అధికారి జి నరసింహులు న్మానించడమైనది. ఈ కార్యక్రమములో ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీ శివ ప్రసాద్ గారు జిల్లా కలెక్టర్ వారికి స్పోర్ట్స్ కిట్ అందించడమైనది. జిల్లా కలెక్టర్ గారు పథకాలను సాధించిన వారిని అభినందిస్తూ.. తదుపరి రెవిన్యూ క్రీడల్లో మరిన్ని పథకాలు సాధించాలని, క్రీడలు వలన ఉద్యోగులకు పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమము లో ఆంధ్ర ప్రదేశ్ రెవిన్యూ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ శివ ప్రసాద్ ,రాష్ట్ర కార్యదర్శి అశోక రెడ్డి , జిల్లా జనరల్ సెక్రటరీ గోపి నాథ్ రెడ్డి, జిల్లా కోశాధికారి రూప్ చాంద్ , క్రీడా, సాంస్కృతిక సెక్రటరీ దిలీప్, తిరుపతి కలెక్టరేట్ శాఖ ప్రెసిడెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

# ఈ - ఆటోలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్








జిల్లాలోని అన్ని పంచాయితీలలో, గ్రామాల్లో పరిశుభ్రత ను మెరుగు పరిచే దిశగా చెత్త సేకరణ చేయడం కోసం ఈ - ఆటో లను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ - ఆటో ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.సి గ్రామాలలో పరిశుభ్రత, శానిటేషన్ కోసం పంచాయతీలకు ఈ ఆటో లను కొనుగోలు చేసి గ్రీన్ అంబాసిడర్ల ల ద్వారా చెత్త సేకరణ చేయడానికి సంబంధిత పంచాయతీలకు పంపిణీ చేయడం జరిగినది తెలిపారు. భారత ప్రభుత్వం సామాజిక న్యాయశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా మన జిల్లాలో 221 గ్రామాలు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపిక కాబడ్డాయని తెలిపారు. ఎస్.సి గ్రామాలు ఇతర గ్రామాల లాగా అభివృద్ధిలో , సంక్షేమ పథకాల అమలులో ముందు ఉండేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ పథకం ద్వారా సెంట్రల్ గ్రాంట్ ను మంజూరు చేస్తుందనీ తెలిపారు. ఎస్.సి గ్రామాలలో ప్రజల ఆరోగ్యం, చదువు, త్రాగు నీరు , స్కిల్ డెవలప్మెంట్ , శానిటేషన్, డిజిటల్ ఇంక్లుషన్ వంటివి ఈ పథకం అమలు చేస్తుందన్నారు. ఎస్.సి గ్రామాల్లో శానిటేషన్, పరిశుభ్రత ఉండేలా సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నేడు మన జిల్లాలో 20 గ్రామాలకు ఈ బిఆటో లను కొనుగోలు చేసి ఆ గ్రామాలకు గ్రీన్ అంబాసిడర్ల ల ద్వారా చెత్త సేకరణ చేయడానికి పంపిణీ చేయడం జరిగినది తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడితూ గ్రామంలో పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం సమగ్ర చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ రవి నాయుడు, డి.పి. ఓ సుశీల దేవి, సాంఘిక సంక్షేమ. శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉచిత గ్రంథాలయం ఏర్పాటు



ప్రజాభూమి ప్రతినిధి - నగరి:

నగరిలోని మండపం సమీపంలో వున్న నియోజకవర్గం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉచిత గ్రంథాలయం ఏర్పాటుచేయడం జరిగిందని జనసేన నాయకులు తెలిపారు. ఈ గ్రంథాలయం పోటీ పరీక్షలుకు సిద్ధమవుతున్న అభ్యర్థులు కొరకు అన్నీ రకాల పుస్తకాలు అందుబాటులో వున్నాయని తెలిపారు. ఈ ఉచిత గ్రంథాలయంను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని కోరారు. తమ గ్రంథాలయంలో అన్ని పోటీ పరీక్షలకుకావాల్సిన పుస్తకాలు అందుబాటులోఉన్నాయని,ముఖ్యంగా సివిల్స్,పిపి ఎస్ ఈ (గ్రూప్స్), ఐబీపి ఎస్ (బ్యాంకు క్లర్క్/పోస్),ఆర్ ఆర్ బి(రైల్వే), ఎల్ సి, ఎస్ఎస్సి, ఎస్ ఐ/కానిస్టేబుల్, ఆర్మీ, నేవీ,ఎయిర్ ఫోర్స్ ,పీడీ, సాఫ్ట్ స్కిల్స్ కు సందించిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు రవి 8801179407, గిరి 8367288662 చరవాణిలో సంప్రదించాలన్నారు

# 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

## - ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించాము






ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్ :
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇంచార్జీ జాయింట్ కలెక్టర్ , నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్, షి డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ లు రోజ్మాండ్, సుధా రాణి, తిరుపతి, శ్రీ కాళహస్తి ఆర్డిఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, నియోజక వర్గాల తాసిల్దార్లు, జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల సరళీకరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా ఎస్ వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేశామని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో 38 పోలింగ్ కేంద్రాలలో ప్రాంతాల మార్పు, 9 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు, 164 నూతన పోలింగ్ కేంద్రాల గుర్తింపు, 44 పోలింగ్ కేంద్రముల విలీనం చేయడం వలన జిల్లాలోగతంలో ఉన్న 2141 పోలింగ్ కేంద్రములకు గాను 2261 పెరుగుతాయని తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల వారిని అభ్యంతరాలు ఏమన్నా ఉంటే తెలుపమన్నారు.

# పోషక ఆహారంతోనే పిల్లల శారీరక ఎదుగుదల సాధ్యం

## - టాటా చారిటబుల్ ట్రస్ట్ న్యూట్రిషన్ అసోసియేటర్ సుప్రియ

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:
పోషక ఆహారంతోనే పిల్లల శారీరక ఎదుగుదల సాధ్యమవుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు టాటా చారిటబుల్ ట్రస్ట్ న్యూట్రిషన్ పోగ్రామ్ అసోసియేటర్ సుప్రియ చెప్పారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడీ కార్యకర్త సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా సుప్రియ మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్ట్ అంగన్వాడి కేంద్రాల్లో పోషక ఆహార విలువలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఇందులో భాగంగానే సత్యవేడు, వరదయ్యపాలెం,బుచ్చినాయుడుకండ్రిగ మండలాల్లోని 179 అంగన్వాడి కేంద్రాల్లో గత ఎనిమిది నెలలుగా న్యూట్రిషన్పై అవగాహన కార్యక్రమం కొనసాగుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారికి సరైన పౌష్టిక ఆహారం అందించాలన్నారు.ఈ నేపథ్యంలో శిశు మరణాలను తగ్గించడం కోసం గర్భవతులకు క్రమం తప్పకుండా ఆహారం ఇవ్వాలన్నారు.ముఖ్యంగా గర్భవతుల్లో రక్తహీనత లేకుండా చూడాలన్నారు.ఈ క్రమంలోనే టాటా ట్రస్ట్ కూడా న్యూట్రిషన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. పిల్లల వయసును బట్టి వారి శారీర ఎదుగుదల ఉందో లేదో చూడాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందన్నారు.అంగన్వాడి పిల్లలలో,గర్భవతుల్లో పౌష్టికాహారం లోపం తలెత్తకుండా చూడాలన్నారు. ఈ విషయంలో టాటా చారిటబుల్ ట్రస్ట్ సహకారం అందిస్తుందన్నారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగుదేశం కార్యకర్త కుటుంబ సభ్యులకు అండగా నారా లోకేష్

## - నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి – నగరి:
కేవలం 100 రూపాయల తెలుగుదేశం సభ్యత్వంతో 5 లక్షలరూపాయల ప్రమాద భీమా కార్యకర్త కుటుంబ సభ్యులకు పంపిణీ చేయడం నారా లోకేష్ ఘనత అన్నారు. గురువారం వడమాలపేట మండలంలోని, ఎస్. వి. పురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తిరుమల సుధాకర్ దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కార్యకర్తల ప్రమాద భీమా ప్రయోజనాల కోసం నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్అవసరమైన పత్రాలను సేకరించి, నగరి నియోజకవర్గ శాసన సభ్యులు గాలి భాను ప్రకాష్ కార్యాలయం ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి పంపడం జరిగింది.దీంతో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తరువాత తిరుమల సుధాకర్ భార్య తిరుమల నాగభూషణకి 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయంను ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుండి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు చేశారని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తిరుమల సుధాకర్ భార్య నాగభూషణంకి అందించడం జరిగిందన్నారు.



# అంగరంగ వైభవంగా టిడిపి మండల కమిటీ బూత్ ఇన్చార్జిల ప్రమాణ స్వీకారం

## కోట మండలంలోని అన్ని బూతు ఇంచార్జ్, కన్వీనర్, మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రమాణస్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి – కోట
తిరుపతి జిల్లా గూడూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ శాసనసభ్యులు డా.పాశిం సునీల్ కుమార్ నేతృత్వంలో అంబరాన్నంటిన సంబరాలు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ..మండల కమిటీ గ్రామ కమిటీ బూత్ ఇన్చార్జ్ లకు దిశా నిర్దేశం జారీ చేశారు. బూత్ కన్వీనర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామాల్లో సమస్యల పై నేరుగా నన్ను కలవచ్చని ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నియోజకవర్గంలో ప్రజలందరికీ సమాన న్యాయం జరగాలని ప్రతి కార్యకర్త సంతృప్తి చెందేలా తమ పాలన ఉంటుందని తెలిపారు. బిజెపి, తెలుగుదేశం, జనసేన, కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత బూత్ కన్వీనర్ గ్రామ కమిటీ అధ్యక్షులదే అని అన్నారు. నియోజక వర్గంలో నలుమూలల నుండి భారీ ఎత్తున తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ పసుపు సైన్యం. జై ఎన్టీఆర్ జై చంద్రబాబు జై సునీల్ అన్న నినాదాలుతో టిడిపి పార్టీ కార్యాలయం మారుమోగింది. ఈ కార్యక్రమంలో కోట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పలగాటి.భాస్కర్ రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి.కోటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల.మధు యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారంరెడ్డి.శ్రీధర్ రెడ్డి, కనుపూరు ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ చిల్లకురు.దశరథ రామిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, దారా సురేష్, శంషుద్దీన్, వాకా.విజయ్ భాస్కర్ రెడ్డి, నౌషాద్ భాషా, చిట్టీ, పల్లె మల్లు వెంకటకృష్ణారెడ్డి, టి.ఎన్.టి.యూ.సి అధ్యక్షులు వాటంభేటీ.చెంగల్ రావు. నాగేల్ల గురునాథం. ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు.మురళి, ఎంపీటీసీ యానాటి.నారాయణ, అనూక్, తెలుగుదేశం పార్టీ ఐ.టిడిపి సోషల్ మీడియా అధ్యక్షులు మీజూరు మధుబాబు, చిరంజీవి, షేక్ మస్తాన్ భాష, కిల్లా.రోహిత్, కోటి, లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు...










# ఆలోచనతో రండి.. అవకాశాలను అందిపుచ్చుకోండి - రాష్ట్ర ఎమ్మెస్ అమ్మి కార్పొరేషన్ డైరెక్టర్ చినబాబు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం
ఆలోచనతో రండి.. అవకాశాలను అందిపుచ్చుకోండని రాష్ట్ర ఎమ్మెస్ అమ్మి కార్పొరేషన్ డైరెక్టర్ మురళీమోహన్ అలియాస్ చినబాబు యువతీ యువకులకు పిలుపునిచ్చారు. చినబాబుకు పార్టీ పదవి రావడంతో రామచంద్రపురం మండలంలోని తన స్వగ్రామమైన కమ్మపల్లిలో గురువారం ఆయన్ని యువత, పెద్దలు, గ్రామస్తులు ఘన సన్మానం చేశారు. ఈ క్రమంలోనే పుష్పగుచ్చాలను అందించి, దుశాలవలతో సన్మానించి, అభినందించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెస్ ఎంఐ లో ఎమ్మెస్సార్ మీ కార్పొరేషన్ లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతీ, యువకులు స్వచ్ఛందంగా కుటీరం పరిశ్రమలు స్థాపించడానికి మంచి అవకాశాలు ఉన్నాయని, యూటీవోకులు ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉమ్మడి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువతీ, యువకులను ప్రోత్సహించాలని అవకాశాలు కల్పిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని మోహన్ బాబు, జెడి జగన్, పాలడుగు సాయి, నరేష్, నీలకంఠచౌదరి, చరణ్ లక్ష్మీపతి, దేవేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.





# యర్రావారిపాలెం ఎంపీడీఓ గా కె.దివాకర్

## - మండల అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి

ప్రజభూమి ప్రతినిధి:యర్రావారి పాలెం.
యర్రావారిపాలెం మండల ఎంపీడీవోగా కే.దివాకర్ గురువారం బాధ్యతలను చేపట్టారు. సత్యసాయి జిల్లా ముదిగుబ్బం మండలం డిప్యూటీ ఎంపీడీవో గా పని చేసిన ఆయన పదోన్నతి తో యర్రావారిపాలెం మండల ఎంపిడిఓగా వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావేశంలో ఎంపీడీవో కే.దివాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు యర్రావారిపాలెం మండల అభివృద్ధికి కృషి చేస్తానంటూ వెల్లడించారు.ప్రజల మన్ననలను పొందేలా సేవలందించాలని పంచాయతీ కార్యదర్శులు ను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేస్తానన్నారు. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తానన్నారు. కూటమి నాయకుల సమన్వయంతో మండల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అందుకు తమకు సంపూర్ణ మద్దతును అందించాలని కోరారు.



# నేటి నుంచి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

నాగలాపురం, ప్రజాభూమి ప్రతినిధి
నాగలాపురం శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14వ తేదీ శుక్రవారం ప్రారంభమై 20వ తేదీ ముగుస్తుందని గ్రంథాలయ అధికారి ప్రసాద్ తెలిపారు. ఈ వారోత్సవాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువు బాల బాలికలకు వివిధ రకాల పోటీలు జరుగుతాయని తెలిపారు. 15న పుస్తక ప్రదర్శన, 16న వ్యాసరచన, 17న చిత్రలేఖనం, 18న మ్యూజికల్ చేర్, 19 మహిళా దినోత్సవం, 20వ తేదీన విజేతలకు బహుమతుల ప్రధానం, ముగింపు వేడుకలు జరుగుతుందని గ్రంథాలయ అధికారి ప్రసాద్ తెలిపారు. బాల బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి తెలిపారు.



# కలత్తూరులో చెరువు తెగడంతో స్కూల్ పిల్లలకు ఇబ్బందులు...

- పరిస్థితులు చూసి కదిలిపోయిన జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షు రాజ్‌కుమార్
- 120 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి కిట్ల పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి – కేవీబీ పురం :
మండలం లోని కలత్తూరు గ్రామంలో చెరువుకట్ట తెగిపోవడంతో గ్రామం మొత్తానికి నీరు చేరి స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. చిన్నారులు ఎదుర్కొంటున్న ఆ అవస్థలను ప్రత్యక్షంగా చూసిన జై భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు రాజ్‌కుమార్ , గ్రామానికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల చదువు ఆగకూడదనే మంచిప్రయత్నంతో, మొత్తం 120 మంది స్కూల్ పిల్లలకు నోటుబుక్స్, పెన్, పెన్సిల్, రబ్బర్, షార్పనర్, ఈరేసర్ తదితర వస్తువులతో కూడిన పూర్తి స్టడీ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఫౌండేషన్ వైస్‌ప్రెసిడెంట్ పరంధామన్, సెక్రటరీ నరేష్, రిటైర్డ్ టీచర్ ఆనంద్, సభ్యులు ప్రతాప్ పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు....

# ప్రైవేటీకరణతో బడుగు బలహీన వర్గాలకు నష్టం

ప్రజాభూమి ప్రతినిధి –నగరి :
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు తీరని నష్టం వాటిల్లుతుందని ఎంపీపీ భార్గవిభాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గురువారం బుగ్గ అగ్రహారం గ్రామంలో సర్పంచ్ రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేదని అన్నారు. వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం దూరమవడంతో పాటు పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కు తీసుకునేంత వరకు కలిసికట్టుగా పోరాడి మెడికల్ కళాశాలలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీలు కన్నియప్ప, డిల్లి, నాయకులు కుమారస్వామి, వెంకటరెడ్డి, సత్యరాజ్, హరి, మాబూనిషా, గోకుల్, ధర్మ, శివయ్య, లీలారామ్, దామునాయుడు, గురుమూర్తి, శేఖర్, డిల్లి, రాజేంద్రన్, గంగయ్య, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 14 నవంబర్ 2025

# పచ్చని చెట్లు తొలగించవద్దు రైల్వే యంత్రాంగానికి పులివర్తి నాని సూచన..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

పర్యావరణ, పరిరక్షణ దోహద పడగల పచ్చని చెట్లను తొలగించ వద్దని ఎమ్మెల్యే పులివర్తి నాని రైల్వే యంత్రాంగానికి సూచించారు. మండల పరిధిలోని ఎం కొంగర వారి పల్లి పంచాయతీ లోని ఒక గ్రామస్తుడు తమ నివాసముపై ఏపుగా పెరిగి ఒరిగిపోయిన పెద్ద ముళ్ళ చెట్టును తొలగించాలని, భావించి క్రింద స్థాయి రైల్వే యంత్రాంగానికి చెట్టు తమ ఇంటిపై కూలిపో గలదని వివరించారు. దీంతో సంబంధిత రైల్వే ఉద్యోగులు వాస్తవాన్ని గ్రహించి తొలగించడానికి అంగీకరించారు. ముళ్ళ చెట్టును తొలగించే క్రమంలో గ్రామానికి చెందిన ఒక మహిళ రైల్వే ఉన్నత అధికారులకు సమాచారం అందించడంతో సమస్య మొదలయ్యింది. దీంతో సంఘటన స్థలానికి రైల్వే ఉన్నత అధికారులు చేరుకున్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానిరెవిన్యూ అధికారులకుసమాచారం







ఇవ్వడంతోడిప్యూటీ తహసిల్దార్ దివాకర్,వీఆర్వో,విలేజ్ సర్వేరుసిబ్బందితోపాటు టిడిపి మండల అధ్యక్షుడు ఎ జి పల్లి బాల,ఇతర నాయకులతోగ్రామానికి చేరుకొని పరిస్థితిని గమనించారు.గతంలో రైల్వే భూమికి సంబంధించినసర్వే నిర్వహించి,ఆ మేరకు హద్దులుసైతం నిర్ణయించారు.తమ భూమిలో రైల్వే ట్రాక్ ఆనుకొనిప్రయాణికులు రైతుల రాకపోకలకు తారు రోడ్డునిర్మించారు.తారు రోడ్డుకుఆనుకునివివిధ రకాల మొక్కలు నాటడంతోనేడు అవి పెద్ద చెట్లుగా ఎదిగాయి.అయితే రైల్వే స్థలం కబ్జాకు గురి అవుతుందనిభావించిన రైల్వే అధికారులుచెట్లును తొలగించే ప్రయత్నం చేయడంతో ఎమ్మెల్యే వారించారు.రైల్వే స్థలానికి సంబంధించిహద్దులు నిర్ణయించినందున ఎవరు గాని లోనికి ప్రవేశించే అధికారం లేదన్నారు.దీంతో సమస్య సద్దుబాటు అయింది.

# పదవ తరగతి పరీక్షా సెంటర్ ను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్



ప్రజాభూమి ప్రతినిధి - ఏర్పేడు

గురువారం నాడు ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్, గురు స్వామి, ఏర్పేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. వారితో పాటు మండల విద్యాశాఖ అధికారి దయాకర్, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునిలక్ష్మీ సందర్శనలో పాల్గొన్నారు. రాబోవు 10వ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సందర్భంగా ఎగ్జామినేషన్ సెంటర్ నందు కల్పించవలసిన సౌకర్యాలను గూర్చి పలు సూచనలను ప్రధాన ఉపాధ్యాయురాలికి తెలియజేయడమైనది...

# భవనాలను క్రమబద్ధీకరించుకోండి

ప్రజాభూమి ప్రతినిధి - నగరి :

చంద్రబాబు ప్రభుత్వం ఆదాయం సృష్టించుకునేందుకు బీపీఎస్ పథకాన్ని తెరపైకి తెచ్చింది. మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా కట్టిన భవనాలను బీపీఎస్ పథకం ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, మున్సిపాలిటీ అనుమతులు తీసుకున్నా వారిచ్చిన ప్లాన్ కన్నా ఎక్కువగా నిర్మించిన భవనాలు క్రమబద్ధీకరణ చేసుకోవాలంటే బీపీఎస్ పథకంలోని నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. 120 రోజులే గడువు ఉందని ఆలోపు రికార్డులు సమర్పించి క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మించిన గృహాలపై బ్యాంకులలోను రుణాలు మంజూరు చేయరన్నారు. 1985 జనవరి ఒకటి నుండి 2025 ఆగష్టు 31లోపు అనుమతులు లేకుండా మున్సిపల్ పరిధిలో నిర్మించిన భవనాలకు మాత్రమే క్రమబద్ధీకరణ వర్తిస్తుందన్నారు. ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ భూములు, నది, వాగు, ట్యాంక్ బెడ్, రోడ్డు, పార్కు స్థలాలు, వివాదాస్పద భూములలో చేపట్టిన నిర్మాణాలకు క్రమబద్ధీకరణ ఉండదన్నారు. భవనాలు క్రమబద్ధీకరణ చేసుకోదలచిన వారు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.బిపిఎస్.జిఓవి.ఇన్ వెబ్సైట్ నందు రిజిస్టర్డ్ సేల్ డీడ్ కాపీ, ఈసీ, మార్కెట్ వాల్యు సర్టిఫికేటు, ఇంటి ప్లాన్ (ఉంటే), బిల్డింగ్ ఫోటోలు, స్ట్రక్చరల్ స్టెబిలిటీ సర్టిఫికేటు, ఇండెమ్నిటీ బాండు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు.

# పోక్సో కేసులో కీచక టీచర్ అరెస్ట్

## బాలల పై ఏ రకమైన దుర్వినియోగం జరిగినా కఠిన చర్యలు కఠినమైన పిడి యాక్ట్ కేసులు పెడతాం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నేర విభాగం



గత కొద్ది కాలంగా కూతురు ప్రవర్తనలో మార్పు గమనించిన తల్లిదండ్రులు నిలదీయగా విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడుకి ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన ఎస్పీ, ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలంకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసుల వివరాల మేరకు తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్ చెన్నంపల్లి జలపతి రెడ్డి, సోషియల్ టీచర్ మూడు సంవత్సరాలుగా ఒక బాలికను మాయ మాటలతో లోబరుచుకొని అనుచిత సంబంధం కొనసాగిస్తున్నట్లు విచారణలో తెలిసింది అని తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు తిరుపతి ఈస్ట్ పోలీసులు, ఈస్ట్ డీఎస్పీ భక్తవత్సలం పర్యవేక్షణలో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఇలాంటి ఘటనల పై స్పందిస్తూ ప్రజలకు సందేశం ఇస్తూ బాలికల పై ఏ రకమైన దుర్వినియోగం జరిగినా కఠిన చర్యలు తప్పవు. తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించి వెంటనే పోలీసులను సంప్రదించాలి. బాలల భద్రత అందరి బాధ్యత తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా మండల అధ్యక్షుడు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తొట్టంబేడు మండలా పరిధిలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు, బూత్ లెవెల్ ఏజెంట్ల ప్రమాణ స్వీకారం. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం. శ్రీకాళహస్తి పట్టణం తొట్టంబేడు మండలం నుంచి భారీగా వచ్చిన కార్యకర్తలు నాయకులు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడమే నా లక్ష్యం. పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు లభించేలా బాధ్యతలు కేటాయించామని అన్ని వర్గాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అభిమానులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# లక్ష్యాన్ని నిర్దేశించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగండి : శ్రీసిటీ ఎండీ

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

లక్ష్యాన్ని నిర్దేశించుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న మీ కలలను సాకారం చేసుకోండంటూ జాగృతి యాత్రికులకు శ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి దిశానిర్దేశం చేశారు. జాగృతి యాత్ర దేశ వ్యాప్త పర్యటనలో భాగంగా బుధవారం 525 మంది యువ యాత్రికులు శ్రీసిటీ చేరుకున్నారు. వీరు రోల్ మోడల్ గా ఎంచుకున్న డాక్టర్ సన్నారెడ్డి, శ్రీసిటీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సభ్యులతో సమావేశమై స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. 1990 దశకంలో అమెరికాలో మొదలైన తన పారిశ్రామిక ప్రయాణం భారతదేశంలో శ్రీసిటీగా ఎలా విస్తరించిందో వివరించారు. షెన్‌జెన్, జురాంగ్ వంటి ప్రపంచ స్థాయి పారిశ్రామిక నగరాల ప్రేరణతో వర్క్, లివ్, లెర్న్, ప్లే విధానంతో ప్రపంచ వ్యాపార కేంద్రంగా తీర్చిదిద్దిన తీరును ప్రస్తావించారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని ఒక ఎదురుదెబ్బగా అందరూ భావించారు. పునఃనిర్మాణానికి శ్రీసిటీ స్పందించింది. సెజ్ గా మొదలైన ప్రస్థానం, పరిమాణక్రమంలో పలు మార్పులతో ప్రత్యేక ఆర్థిక మండలి సెజ్ తో పాటు, దేశీయ టారిఫ్ జోన్ డీటీజెడ్, ఫ్రీ ట్రేడ్ వేర్‌హౌసింగ్ జోన్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ లుగా అభివృద్ధి చెందిందన్నారు. శ్రీసిటీ సమ్మతి - ఆధారిత భూసేకరణ నమూనాను హైలైట్ చేస్తూ ఇది ఆదర్శవంతమైన నమూనాగా జాతీయ విధానాన్ని ప్రభావితం చేసిందని చెప్పారు. నేడు 31 దేశాలకు చెందిన 240 కి పైగా కంపెనీలకు నిలయమైన శ్రీసిటీ, ?44,500 కోట్ల పెట్టుబడులు, ?51,500 కోట్ల ఎగుమతులు చేపట్టిందని వెల్లడించారు. 65,000 కంటే ఎక్కువ ఉద్యోగాలను సృష్టించ గలిగామని అందులో సగానికి పైగా మహిళలు ఉండడం పట్ల గర్వపడుతున్నామని తెలిపారు. శ్రీసిటీ స్థాపన నుంచే





నైపుణ్య కేంద్రాలు, వృత్తి శిక్షణ కేంద్రాల ద్వారా స్థానిక జీవనోపాధికి దోహదపడిన తీరుని వివరించారు. నమ్మకం, చిత్తశుద్ధి, స్థిరమైన ధోరణితో చిన్నగా మొదలుపెట్టి పెద్ద మార్పును సాధించవచ్చన్న సత్యానికి శ్రీసిటీ ఒక నమూనాగా పేర్కొన్నారు. చివరగా ప్రశ్నోత్తరాల సెషన్ లో సభ్యుల పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశం ప్రారంభంలో శ్రీసిటీ డైరెక్టర్ సిఎస్ఆర్.నిరీషా, సన్నారెడ్డి జాగృతి యాత్ర బృందానికి సాదర ఆహ్వానం పలికారు. జాగృతి యాత్రి సీఓఓ చిన్మయ్ వాడ్నేటే ప్రశ్నోత్తరాల కార్యక్రమ వ్యాఖ్యాతగా వ్యవహరించారు...

# అజయ్ కుమార్‌కు జనసేన నాయకుల ఘన స్వాగతం

## - ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయడమే మా లక్ష్యం : వేములపాటి అజయ్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడ్కో చైర్మన్ జనసేన పార్టీ క్రమశిక్షణ విభాగం అధ్యక్షులు వేములపాటి అజయ్ కుమార్ గురువారం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేశారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద జనసేన నాయకులు ఆయనను ఘనంగా స్వాగతం పలికారు. తరువాత నాయకులతో జరిగిన మర్యాదపూర్వక సమావేశంలో అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం ప్రతి నేత బాధ్యత. పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు, మంచి స్థానం కల్పించేందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారు" అని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, నాదెండ్ల రాజేష్, నవీన్, భాను ప్రకాష్, చందు, గోపి, యాసిన్ భాష, చెంబెటి జానీ, ముని చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో రోడ్ల పై అక్రమ నిర్మాణాల తొలగింపు

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు



తిరుచానూరులో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటన, అలాగే ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల దృష్ట్యా భద్రతా చర్యల భాగంగా అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో రోడ్ల ఇరువైపులా ఉన్న అక్రమ బంకులు, ఫుట్‌పాత్‌ల పై ఏర్పాటు చేసిన షాపులు, మరియు వాహన రాకపోకలకు ఆటంకం కలిగించే నిర్మాణాలను పూర్తిగా తొలగించే చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని తిరుచానూరు ఈవో మనీ ఆధ్వర్యంలో సిఐ.సునీల్ కుమార్, ఎస్సై.సాయి రామ్ చౌదరి, పంచాయతీ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది కలిసి సమన్వయంతో నిర్వహించారు. ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన ఈ ప్రత్యేక డ్రైవ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగి జెసిపిలు, ట్రాక్టర్ల సహాయంతో అన్ని అక్రమ నిర్మాణాలను తొలగించారు. అధికారులు మాట్లాడుతూ.. తిరుచానూరులో బ్రహ్మోత్సవాలు, రాష్ట్రపతి పర్యటన సమయాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సురక్షితంగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు...



# ముక్కంటి సేవలో సినీ నటి స్నేహ

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :



ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి గురువారం సినీ నటి స్నేహ కుటుంబ సమేతంగా విచ్చేసింది. ఆలయంలో ప్రత్యేక పూజలు, దర్శనార్థం ఆమెకు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆగమ శాస్త్ర ప్రకారం రాహు కేతు పూజ, అంతరాలయ దర్శనం, అనంతరం వేద ఆశీర్వచనం కార్యక్రమాలను దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. దంపతులు స్వామివారి సేవలలో పాల్గొని క్షేమసుఖాలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం...



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాల ప్రేరణతో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 68వ వారపు డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం కృషి చేస్తున్న జనసేన నాయకులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన నిర్వహకులుగా పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, డాక్టర్ నక్క ప్రసాద్, మహేష్, భాను ప్రకాష్, ప్రదీప్ కుమార్, నవీన్, ముని చంద్ర, రాజా, చందు, చెంబెటి జానీ, యాసిన్ భాష, గోపి సేవలందించారు. వీరమహిళల్లో బత్తెమ్మ, శకుంతలమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విలువలకు కట్టుబడి పనిచేస్తానని సంకల్పం

## - శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ కరీం బాధ్యతల స్వీకారం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ కరీం నూతనంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా గురువారం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో షేక్ ప్రమాణస్వీకారం చేశారు మాట్లాడుతూ పట్టణ మైనారిటీ అధ్యక్షుడు షేక్ కరీం తెలిపారు కష్టపడ్డ వారికి సహాయం చేయడంలో గాని, మంచి పదవులు ఇవ్వడంలో గాని బొజ్జల కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుంది. అందుకు నేను నిదర్శనం. నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి పార్టీకి మంచి పేరు తీసుకువస్తాను అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నాయకులు కార్యకర్తలకు పాల్గొన్నారు.

# సిటీలోని బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ బాదితులకు సాయం

- ముంపునకు గురైన ప్రాంతాల బాదితులకు రూ.10 లక్షల వరద సాయం అందించిన శ్రీ సిటీలోని బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ
- సుమారు రూ.4.50 లక్షల విలువగల ఎల్.ఈ.డి బల్బులు, దుప్పట్లు, టేబుల్ ఫ్యాన్లు అందజేసిన శ్రీ సిటీ
- ముంథా తుఫాన్ బాదితులకు సహాయ సహకారాలు అందించిన సంస్థల వారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
ఇటీవల ముంథా తుఫాన్ కారణంగా కేవీబీపురం మండలంలో రాయలచెరువు ఆనకట్ట తెగిపోవడం వల్ల సంభవించిన తీవ్రమైన వరద కారణంగా నష్టపోయిన గ్రామాలలోని బాదిత కుటుంబాలకు సహాయంగా శ్రీ సిటీలోని బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ తమ సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 10 లక్షల ఆర్థిక సహాయాన్ని గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ గారికి చెక్కును బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ హెచ్.ఆర్. అల్తాఫ్ అందించారు. అలాగే ఈ చెక్కుతో పాటు అదనంగా బాధిత ప్రాంతాల వారికి సుమారు రూ. 4.50 లక్షలు విలువగల 1200 ఎల్ఈడి బల్బులు, 750 దుప్పట్లు, 75 టేబుల్ ఫ్యాన్లను శ్రీ సిటి సిబ్బంది అందించారు. అలాగే శ్రీ సిటీలో కార్యకలాపాలు



నిర్వహిస్తున్న వివిధ పరిశ్రమల ద్వారా మరిన్ని సామగ్రి సమీకరించడం జరుగుతున్నదని ఈ సహాయం త్వరలోనే బాధిత ప్రాంతాలకు పంపిణీ చేసి, కొనసాగుతున్న పునరావాస మరియు పునర్నిర్మాణ కార్యక్రమాలకు మద్దతు అందించనున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముంథా తుఫాన్ కారణంగా నష్ట పోయిన బాదితులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి చొరవ చూపిన బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ వారికి అలాగే ఎలక్ట్రానిక్ పరికరాలను పంపిణీ చేసిన శ్రీ సిటీ యాజమాన్యానికి వారి వంతుగా సహాయ సహకారులు అందించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మహా పూర్ణాహుతితో ముగిసిన శ్రీ కాలభైరవ నవరాత్రి ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రాపురం
రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు గురువారం శ్రీ కాలభైరవ నవరాత్రులలో చివరి రోజు, కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి





వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతీ మహా స్వామినీ వారి ఆధ్వర్యంలో భైరవ ప్రీతికరమైన 108 విశిష్ట సుగంధ వనమూలికా ద్రవ్యములతో మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఆనంతరం శ్రీ కాలభైరవ దీక్ష పొందిన సుమారు 350 మంది భక్తులకు దీక్షవిరమణ చేశారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. భక్తులు అందరికీ శ్రీ కాల భైరవ స్వామి వారికి అలంకరణ చేసిన ముత్యాలను పూజ్య మాతాజీ వారి శక్తి హస్తాలతో వితరణ చేయడం జరిగినది అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

ప్రజాభూమి ప్రతినిధి – కోట
కోటి సంతకాల సేకరణలో భాగంగా తిరుపతి జిల్లా కోట మండలం వెంకన్నపాలెం గ్రామం నందు కోటి సంతకాల సేకరణల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్, మరియు రేష్మ, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు చంద్రబాబు నాయుడు అప్పనంగా కట్టబెట్టడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఇప్పటికే సచివాలయ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కోవిడ్ సమయంలోనే కాకుండా గత ఐదేళ్లలో సచివాలయ వ్యవస్థ ఎలాంటి సేవలందించిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. అందులో భాగంగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగిస్తున్నామని చెబుతూ..వారికి సంబంధించిన మంత్రులు, ఎమ్మెల్యేలకు కారు చౌకగా అమ్మేస్తున్నారని మండిపడ్డారు. ఒక మెడికల్ కళాశాల తీసుకురావాలంటే సుమారు 500 నుంచి 800 కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి. మెడికల్ కళాశాల తీసుకురావడం ఒక వ్యవస్థ అని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థలను కారు చౌకగా ఎకరా వంద రూపాయలకు చంద్రబాబు నాయుడు వారికి సంబంధించిన వ్యక్తులకు ఎవెమ్మెల్యేలకు కట్టబెడుతున్న తీరును ప్రజలందరూ చూసి అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఏ ప్రభుత్వమైన ఐదేళ్ల కాలంలో ఒక మెడికల్ కళాశాలను తీసుకురావడం అంటే విప్లవాత్మకమైన మార్పుని అలాంటిది 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేశానని చెబుతున్న చంద్రబాబు నాయుడు. ఈ రాష్ట్రానికి ఇప్పటి వరకు ఒక్క మెడికల్ కళాశాలను కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన ప్రారంభమయ్యే వరకు ఈ రాష్ట్రంలో కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉంటే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ఏకంగా 17 నూతన మెడికల్ కళాశాలలను రాష్టనికి తీసుకురావడం జరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వాటన్నిటికీ సంబంధించిన అనుమతులను జీఓలను జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని తెలిపారు. దశల వారీగా మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలని సంకల్పంతో 8600 కోట్ల రూపాయల నిధులు సమీకరించి ప్రణాళిక బద్ధంగా వాటిని పూర్తి చేయాలని నిర్ణయించారని తెలిపారు. 2023 ఏడాది కల్లా అయిదు మెడికల్ కళాశాలలు పూర్తి చేయాలి అలాగే 2026 కు ఏడు కళాశాలలు ప్రారంభించాలి. ఏదైతే నాడు నేడులో 43 వేల ప్రభుత్వ పాఠశాలలను షెడ్యూల్స్ వేసుకొని ఏ విధంగా అభివృద్ధి చేశారో అదే విధంగా మెడికల్ కళాశాలలను పూర్తి చేయాలనే లక్ష్యంతో జగన్మోహన్ రెడ్డి పని చేశారని తెలిపారు. చెప్పిన విధంగానే జగన్మోహన్ రెడ్డి 2023 ఏడాదికీ ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారని అన్నారు. అలాగే 2025 కి మరో ఐదు కళాశాలలు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తూ 2024 లో ఒక మెడికల్ కళాశాలను పూర్తిచేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన 10 మెడికల్ కళాశాలలను పూర్తి







చేయాల్సిన బాధ్యత ఉన్న చంద్రబాబు నాయుడు వాటిని నేను పూర్తి చేయలేను. ఈ 10 మెడికల్ కాలేజీలు పూర్తి చేయాలంటే నాకు 25 ఏళ్ల సమయం పడుతుందని చెప్పి చంద్రబాబు నాయుడు వాటన్నింటినీ ప్రైవేటుకు అమ్మేస్తున్నానని నిస్సిగ్గుగా మాట్లాడిన తీరును ప్రజలందరూ అసహ్యించుకున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పలేక పోతున్నారని అన్నారు. 10 మెడికల్ కళాశాలలు పూర్తి చేయాలంటే 4800 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చవుతుందని 3 లక్షల కోట్ల మన రాష్ట్ర బడ్జెట్ లో 4800 కోట్లను ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ఖర్చు చేయలేదా ప్రజలకు చెప్పాలన్నారు. లక్ష కోట్ల రూపాయలు వెచ్చించి అమరావతిని నిర్మిస్తామని చెబుతున్న చంద్రబాబునాయుడు వైద్య విద్యకు సంబంధించి పేదల ప్రజల ఆరోగ్యానికి సంబంధించి 4800 కోట్ల రూపాయలను దశలవారీగా ఖర్చు చేయలేరా చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికి 60 వేల సంతకాలను సేకరించాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశిస్తే తాము నియోజకవర్గానికి లక్ష సంతకాలు చేపట్టే దిశగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తుంటే ప్రజల నుంచి అపూర్వమైన స్పందన వస్తుందని అన్నారు. ఎక్కడకు వెళ్లిన ప్రజలు చంద్రబాబు నాయుడు అనాలోచిత నిర్ణయాలను తీవ్రంగా వ్యతిరేకిస్తు సంతకాలు చేస్తున్న తీరును చూస్తుంటే ఇవి కోటి సంతకాలు కాదు రెండు కోట్ల సంతకాలైన ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఖండిస్తూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఇప్పటి వరకు చేసిన కార్యక్రమాలన్నీ విజయవంతంగా నిర్వహించామని..ఈ కార్యక్రమాన్ని కూడా దిగ్విజయంగా నిర్వహించి ప్రభుత్వం మెడలు వంచుచుతామన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, ఎర్రటిపల్లి.మధుసూదన్ రెడ్డి, చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి, నేదురుమల్లి. హరిశ్చంద్రారెడ్డి, కర్లపూడి.చెంచు రాఘవరెడ్డి, శశి రెడ్డి, షేక్ రేష్మ, నర్మాల.రమణయ్య, రాజారెడ్డి, కస్తూరయ్య యాదవ్, వలిపి. శ్రీనివాసులు, పాముల.సురేంద్ర, మల్లి.శ్రీనివాసులు, ఎంపిటిసి రాజేశ్వరి, కనుపూరు జగదీష్, మద్దూరు.స్వరూప్, గంప కోటేశ్వరరావు, తిన్నెలపూడి సర్పంచ్ పెంచలయ్య, మండల వివిధ విభాగల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు...

# రైల్వే గ్రామస్తుల వివాదం పరిష్కారం...

- ఎమ్మెల్యే పులివర్తి నాని జోక్యం కొంగరవారిపల్లిలో ఉద్రిక్తతకు ముగింపు
- ఫోన్ చేసిన వెంటనే స్పందించిన నానికి గ్రామస్తుల కృతజ్ఞతలు
- అపోహలు సృష్టించే ఫిర్యాదులు చేయవద్దు సమస్య ఉంటే ముందే చెప్పండి : ఎమ్మెల్యే

ప్రజాభూమి – ప్రత్యేక ప్రతినిధి తురక అమరనాథ్, తిరుపతి
చంద్రగిరి మండలం ముంగిలిపట్టు పంచాయతీ పరిధిలోని కొంగరవారిపల్లి గ్రామంలో రైల్వే అధికారులు గ్రామస్తుల మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. రైల్వే భూమి ఆక్రమణకు గురైందంటూ అదే గ్రామానికి చెందిన ఓ మహిళ పదేపదే ఫిర్యాదులు చేయడంతో, రైల్వే పోలీసులు, సిబ్బంది గ్రామానికి చేరుకుని పరిశీలించిన సమయంలో ఈ వివాదం తలెత్తింది.

**గ్రామస్తుల మాట వినకుండానే చెట్లు తొలగించే ప్రయత్నం–ఉద్రిక్తత**

గ్రామస్తులు తాము ఏళ్లుగా పశువుల కొట్టం వేసుకుని, చెట్లు నాటుకుని ఆ స్థలాన్ని వాడుతున్నామని వివరించినా, రైల్వే అధికారులు వారి మాటలను పరిగణలోకి తీసుకోలేదని గ్రామస్తులు ఆక్షేపించారు. అక్రమ ఆక్రమణలు జరుగుతున్నాయనే అనుమానంతో జేసీబీలు తీసుకువచ్చి చెట్లను తొలగించడానికి ప్రయత్నించడంతో, అక్కడ పరిస్థితి కాస్త ఉద్విగ్నంగా మారింది.

**ఎమ్మెల్యే పులివర్తి నాని తక్షణ జోక్యం**

ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఆ సమయంలో నాని విజయవాడలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి తిరిగి వస్తుండగా, విషయం తెలిసిన వెంటనే నేరుగా ఘటనాస్థలానికి చేరుకున్నారు... ఎమ్మెల్యే అక్కడే పరిస్థితిని పరిశీలించి, రైల్వే ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్‌లతో ఫోన్‌లో మాట్లాడి గ్రామస్తుల వాస్తవాలను వివరించారు. దాంతో, రైల్వే అధికారులు చర్యలను నిలిపివేసి, సమస్య వెంటనే పరిష్కారమైంది.

**ముందుగా నాకు చెప్పాలి– ఉద్రిక్తతలు అవసరం లేదు ఎమ్మెల్యే**

ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ గ్రామస్తులతో ఏమైనా సమస్య ఉంటే ముందుగా నాకు చెప్పాలి. నేను వెంటనే మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం తీసుకొచ్చేవాడిని. ఇలాంటి ఉద్రిక్తతలు అక్కర్లేదు. అని రైల్వే అధికారులకు సూచించారు. అలాగే ప్రజలకు సందేశమిస్తూ అపోహలు సృష్టించేవారి మాటలు నమ్మద్దు. అవసరం లేని ఫిర్యాదులు చేయవద్దు. గ్రామంలో సమస్య ఉంటే నేరుగా నాకు చెప్పండి. ఎవ్వరు అధర్య పడవద్దు నేనే ఉన్నాను. అని భరోసా ఇచ్చారు.

# వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన విద్యుత్ శాఖ

**-సమావేశంలో సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈఈ వాసుదేవయ్య**

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:
తిరుపతి ఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ ఆదేశాల మేరకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని సత్యవేడు విద్యుత్ శాఖ ఏఈ వాసుదేవయ్య చెప్పారు. గురువారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ వాసుదేవయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ విద్యుత్ సరఫరా, సమస్యలపై విద్యుత్ శాఖ దృష్టి సారించి సమయాలను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామన్నారు. ఇందులో భాగంగానే విద్యుత్



శాఖ పరిధిలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల అధికారులు నేరుగా వినియోగదారులతో మొబైల్ ద్వారా మాట్లాడి సమస్యలను తెలుసుకుంటారన్నారు.ఈ నేపథ్యంలో వారంలో సోమవారం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న జేఎల్ఎం, ఏఎల్ఎం సిబ్బంది పదిమంది వినియోగదారులకు ఫోన్ చేసి విద్యుత్ సమస్యలపై ఆరా తీయాలన్నారు. మంగళవారం లైన్ మాన్ ఇలాగే విద్యుత్ వినియోదాలతో మొబైల్ ఫోన్ ద్వారా మాట్లాడి విద్యుత్ సరఫరా, లోవోల్టేజ్ సమస్య తెలుసుకోవాలన్నారు. బుధవారం లైన్ ఇన్స్పెక్టర్ వినియోగదాలతో మాట్లాడాలన్నారు. గురువారం సామాజిక ఏఈ 20 మంది వినియోగదాలతో మొబైల్ ఫోన్ లో మాట్లాడి సమస్యలను తెలుసుకోవాలన్నారు. శుక్రవారం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 30 మంది వినియోగదాలతో మాట్లాడి సమస్యలను ఆరా తీయాలన్నారు. శనివారం పుత్తూరు ఈఈ ఆశీర్వాదం మొబైల్ ఫోన్ ద్వారా 40 మంది విద్యుత్ వినియోగదాలతో ఇంటరాక్ట్ అయ్యి విద్యుత్ సరఫరా,సమస్యలను తెలుసుకోవాలన్నారు. వారం పాటు వినియోగదాల నుంచి వచ్చిన సమస్యలను క్రోడీకరించి నివేదికను విద్యుత్ శాఖ ఉన్నతాధికాలకు పంపడం జరుగుతుంది అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో వోల్టేజ్ సమస్యలు వంటివి తెలుసుకొని సమస్యను పరిష్కరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

# ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ప్రమాణ స్వీకరాం

**కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు -గణపర్తి కిషోర్ నాయుడు**



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు
గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మండల క్లస్టర్,యూనిట్, గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో భారీగా కమిటీ మెంబర్లు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త నాయకుడే అని కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని. నాయకులకు పార్టీ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని మండల స్థాయి నుంచి గ్రామస్థాయి దాకా కమిటీ మెంబర్లను ఒకే స్టేజి పైన ప్రమాణస్వీకారం చేయించారు . తదనంతరం వచ్చే ఎన్నికల్లో మనమందరం కలిసికట్టుగా కష్టపడి మన పార్టీని మన నాయకున్ని గెలిపించుకునే బాధ్యత తీసుకోవాలని తెలియజేశారు అలాగే గ్రామస్థాయి నుంచి మండల స్థాయి దాకా గ్రామంలో ఉన్న సమస్యలన్నీ తెలుసుకొని వీలైనంత త్వరలో పరిష్కారం అయ్యే విధంగా చేయాలని కమిటీ మెంబర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు క మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి చిన్నారావు , సునీల్ రెడ్డి, రాజేష్ రెడ్డి, జనార్దన్ రెడ్డి,దువ్వూరు భారతమ్మ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.







**ఫోన్ చేసిన వెంటనే స్పందించిన నానికి గ్రామస్తుల కృతజ్ఞతలు..**

సమస్య మరింత పెరగకముందే చేరుకుని తక్షణ చర్యలు తీసుకున్నందుకు గ్రామస్తులు ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ



# ఇటలీ రాయబారితో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ

విశాఖపట్నం ప్రజాభూమి ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని CII భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రి-ఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీ-ఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబు-ఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

# సరికొత్త పర్యాటకానికి బాటలు



**విశాఖ సిఐఐ సదస్సులో 98 సంస్థలతో పర్యాటక రంగంలో ఎంఓయూలు కుదుర్చుకోనున్నామని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

**విశాఖపట్నంలోని గ్రీన్ పార్క్ హోటల్ లో వివిధ మీడియా ఛానళ్లతో మాట్లాడిన మంత్రి కందుల దుర్గేష్**

విశాఖపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సరికొత్త పర్యాటకానికి బాటలు వేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సిఐఐ సదస్సులో భాగంగా విశాఖపట్నంకు చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ గ్రీన్ పార్క్ హోటల్ లో వివిధ మీడియా ఛానళ్లతో పర్యాటక రంగ విశేషాలను పంచుకున్నారు. విశాఖ పట్నం, అమరావతి, తిరుపతిలో ప్రాంతీయ పెట్టుబడిదారుల సదస్సులు నిర్వహించి పర్యాటక రంగంలో పెట్టుబడులు ఆహ్వానించామన్నారు. ఇప్పటివరకు దాదాపు 12 వేల కోట్లకు పైగా పర్యాటక రంగ పెట్టుబడులు సాధించామన్నారు. ఈ భాగస్వామ్య సదస్సులో భాగంగా రాష్ట్రం మొత్తం పర్యాటక రంగంలో 98 ఒప్పందాలు చేసుకుంటున్నామని తెలిపారు. అన్ని పర్యాటక విభాగాలను సద్వినియోగం చేసుకుంటున్నామన్నారు. సముద్రతీరంలో వెల్ నెస్ సెంటర్లు, ఎకో టూరిజంలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. పర్యాటక రంగంలో మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టుల తో పాటు 2, 3 స్టార్ హోటళ్లు తెస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల వారికి అందుబాటులో పర్యాటకం ఉంటుందని హామీ ఇచ్చారు. పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని విభిన్న పర్యాటక ప్రక్రియలకు శ్రీకారం చుట్టామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024-29 తో పర్యాటక రంగానికి ఊతం వచ్చిందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. అనంతపురంలోని ఎంపీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు బ్రహ్మసముద్రం మండలం పాల వెంకటాపురంనకు చెందిన మంజులకు రూ.40569, నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన సూర్యనారాయణకు రూ.25178 చొప్పున చెక్కుల ద్వారా ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, "ఆరోగ్యం బాలేక ఇబ్బంది పడుతున్న మాకు వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సాయం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకు, స్థానిక ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు" అన్నారు. ఎంపీ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్యం బాగా చూసుకోవాలని, త్వరగా కోలుకొని ఆరోగ్యవంతులుగా మారాలని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని లబ్ధిదారులకు భరోసా కల్పించారు.



# గుంతకల్లు రూరల్ సర్కిల్ పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ జగదీష్




ప్రజామి ప్రతినిధి, గుంతకల్లు: గుంతకల్లు సబ్ డివిజనల్, గుంతకల్లు రూరల్ సర్కిల్ పోలీసు కార్యాలయాన్ని గురువారం అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ సందర్శించారు. గుంతకల్లు సబ్ డివిజనల్ పోలీసు కార్యా లయం, గుంతక ల్లు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలో భాగంగా సందర్శిం చారు. గుంతకల్లు సబ్ డివిజన్, గుంతకల్లు సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ , నాన్ గ్రేవ్ , ప్రాపర్టీ అఫెన్సెస్ , రికవరీ శాతం, గ్రేవ్ యూ.ఐ, పి.టి, తదితర కేసులను ఎస్పీ సమీక్షించారు. ఈ తరహా కేసుల్లో ఆయా పోలీసులు ఎలాంటి పురోగతి సాధించారు, కింది స్థాయి సిబ్బందికి / అధికారులకు డీఎస్పీ ఎలాంటి సూచనలు, సలహాలు ఇచ్చారో ఆరా తీశారు. తరు1చూ చోటు చేసుకుంటున్న ఫోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసుల నియంత్రణలో భాగంగా విద్యా సంస్థలు, ఎస్సీ ఎస్టీ కేసులు అధికంగా ఉన్న గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలి. కింది స్థాయి సిబ్బంది నుండీ డీఎస్పీ స్థాయి అధికారుల వరకు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి ఫోక్సో నేరాలు జరుగకుండా, అమ్మాయిలు మోసపోకుండా చైతన్యం చేయాలి. గ్రామాల్లోని ఎస్సీ ఎస్టీ కాలనీ లకు వెళ్లి చట్టాలపై అవగాహన చేయాలి. ఎస్సీ ఎస్టీలు ఎవరూ అణచివేతకు గురికాకుండా మరి యు బాధితులుగా మిగలకుండా పని చేయాలి. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ , తదితర అసాం ఘిక కార్యకలాపాలపై గట్టి చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. కేసుల పెండెన్సీ తగ్గిం చాలి. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పెంచాలి. దొంగతనం కేసుల్లో రికవరీ సాధించాలి. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కృషి చేయాలని సుచించారు. ఈ వార్షిక తనిఖీలో గుంతకల్లు డీఎస్పీ ఏ.శ్రీనివాస్ , సి.ఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై రాఘవేంద్రప్పలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దరికం ఎన్నటికీ చిన్నబోకూడదు..

- వయోవృద్ధులకు ప్రేమ ఆప్యాయతలను పంచుదాం
- భవిష్యత్తులో అదే ప్రేమను మన పిల్లల నుంచి పొందుదాం
- వయోవృద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునళ్ల ఉత్తర్వుల్లో ఉట్టిపడాలి
- గ్రామస్థాయి లాఫింగ్ క్లబ్‌లు, జెన్ ఆల్ఫా ప్రాజెక్టులపై దృష్టిపెట్టండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: పెద్దరికం ఎన్నటికీ చిన్నబోకూడదని.. వయోవృద్ధులకు మనం ఈ రోజు ప్రేమ ఆప్యాయతలను పంచితే భవిష్యత్తులో మన పిల్లల నుంచి కూడా అవే ఆత్మీయతాను రాగాలను పొందుతామని, వయోవృద్ధుల సంక్షేమ చట్ట స్ఫూర్తి ట్రైబ్యునళ్ల ఉత్తర్వుల్లో ఉట్టిపడాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.గురువారం కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. విజయవాడ, తిరువూరు, నందిగామ రెవెన్యూ డివిజన్లతో పాటు అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వచ్చిన క్లెయిమ్‌ల పరిష్కారంతో పాటు వయోవృద్ధుల క్షేమం, సంక్షేమానికి సంబంధించి భవిష్యత్తు కార్యాచరణపై సమావేశంలో చర్చించారు. మొత్తం 433 క్లెయిమ్‌లకుగాను ఇప్పటికే 395 క్లెయిమ్‌ల పరిష్కారం జరగ్గా.. మిగిలిన క్లెయిమ్‌ల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఏదో ఒకరోజు వృద్ధాప్యానికి చేరువ కావాల్సిందేనని.. ఈ రోజు మన తల్లిదండ్రులను ఎలా చూస్తామో భవిష్యత్తులో మనకు కూడా అదేవిధమైన పరిస్థితులు ఎదురవుతాయన్న విషయాన్ని గుర్తించి వయోవృద్ధులకు ప్రేమను పంచుదామన్నారు.



ఈ విషయంలో ఎవరైనా తప్పుచేస్తే చట్టం ఓ కంట కనిపెడుతోందని.. రక్షణ కల్పిస్తోందనే విషయాన్ని గుర్తెరగాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమం విషయంలో రెవెన్యూ, పోలీస్, వయోవృద్ధుల సంక్షేమం తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.ప్రతి గ్రామంలో లాఫింగ్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలి:వయోవృద్ధుల మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రతి గ్రామంలోనూ లాఫింగ్ క్లబ్‌ల ఏర్పాటుకు చేయూతనివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో నెలలో ఒకసారి సీనియర్ సిటిజన్స్‌తో సమావేశాలు నిర్వహించాలన్నారు. డివిజన్, జిల్లాస్థాయి లోనూ ఇదేవిధమైన చొరవ చూపాలన్నారు. వయోవృద్ధులు తమ అనుభవాల సారాన్ని చిన్నారులకు తెలియజెప్పి.. వారిలో నైతిక విలువలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టు జెన్ ఆల్ఫాకు సరైన కార్యాచరణ రూపొందించాలన్నారు. తొలుత గురుకుల పాఠశాలలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డీసీపీ కేజీవీ సరిత, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్‌జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ వి.కామరాజు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఉమ్మడి కృష్ణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వరరావు, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ల సభ్యులు ఎన్.కామేశ్వరి, రామిరెడ్డి వెంకటేశ్వరరావు, ఎన్.బాలాజీ తదితరులు పాల్గొన్నారు. వర్చువల్ గా నందిగామ ఆర్ డి ఓ కె.బాల కృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి హాజరయ్యారు.

## ఈ ఏడాది రైతుల ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తోన్న కంది పంట!



ప్రజాభూమి తొండూరు: ఈ సీజన్‌లో కంది పంట ఆశాజనకంగా ఉండటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కంది పంట పూత, పిందె దశలో ఉండగా, సస్యరక్షణ చర్య లు సమయానికి చేపడితే మంచి దిగుబడి సాధ్యమవుతుందని వ్యవసాయ నిపు ణు లు సూచిస్తున్నారు.ఈ సంవత్సరం వర్ష పాతం కంది సాగుకు అనుకూలంగా ఉండటంతో పంట ఏపుగా పెరిగింది. ఇతర పంటలతో పోల్చితే కంది పంటలో పెట్టుబడి తక్కువగా ఉండటమే కాక, అధిక లాభాలు అందించే అవకాశం కూడా ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు.రైతులు ఇప్పుడు పంట అభివృద్ధి దశలో ఉత్సాహంగా పనిచేస్తున్నారు. సరైన పద్ధతిలో సస్యరక్షణ, నీటి నిర్వహణ చర్యలు చేపడితే, ఈ సీజన్ కంది పంట రైతులకు మంచి ఆదాయం తెచ్చిపెట్టే అవకాశం ఉంది.

## ప్రేమ సదన్ కు ఆర్థిక సహాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పెనుకొండ మండలం అడదాకుల పల్లి గ్రామానికి చెందిన కొడిపల్లి గోవర్ధన్ రెడ్డి తన కుమారుడు వైఎన్ రెడ్డి ప్రథమ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ సత్య సాయి ప్రేమ సదన్ కు రూ. 1 లక్ష అందించి, సాయి సదన్ లో ఉన్న చిన్నారుల నడుమ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా అక్కడ ఉన్న చిన్నారులు అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సోమందేపల్లి పట్టణంలోని శివ నగర్ లో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి కోసం రూ. 30 వేలు అందించి, ఈ డబ్బులతో అయ్యప్ప మాలధారణ లో ఉన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఆలయ కమిటీని కోరారు. తన కుమారుడి జన్మదినం సందర్భంగా డబ్బులు వృథా చేయకుండా అనాథలకు, అయ్యప్ప భక్తుల కోసం వెచ్చించడంపై పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు పెడతామంటే ఉపేక్షించం

ప్రజాభూమి, అనంతపురము ప్రత్యేక ప్రతినిధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్‌గా ఉంటే పోలీస్ స్టేషన్లకు పిలిపించి కేసులు పెడతామని బెదిరిస్తే చూస్తూ ఊరుకోబోమని వైసీపీ యువ జన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ అన్నారు. న్యాయం కోసం అవసరమైతే పోలీస్‌స్టేషన్ ఎదుటే బైఠాయిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధ వారం అనంతపురంలో నిర్వహించిన 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ విజయవంతమైందన్నారు. ఈ క్రమంలో ర్యాలీలో యాక్టివ్‌గా పాల్గొన్న వారిని గుర్తించి వారిలో కొందరు యువజన, మైనార్టీ నేతలను గురువారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి చేయిచేసుకున్నారు. ఈ విషయాన్ని యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత లీగల్ సెల్ నాయకు లతో కలిసి త్రీటౌన్ పోలీస్‌స్టేషనకు వచ్చి జరిగిన ఘటనపై సీఐ రాజేంద్రనాథ్‌తో మా ట్లాడా రు. పాత కేసులున్న వారిని స్టేషన్‌కు పిలిపించినట్లు సీఐ చెప్పగా.. ఒక్క కేసు కూడా లేని వాళ్లను కూడా తీసుకొచ్చారని సాకే చంద్రశేఖర్ తెలియజేశారు. పైగా అసభ్యంగా మాట్లాడుతూ బెదిరించి పోలీసులే చేయి చేసుకో వడం ఏంటని ప్రశ్నిం చారు. అనంతరం వైసీపీ నాయకులు బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజా ఉద్య మం నిరసన ర్యాలీలో యాక్టివ్‌గా పాల్గొన్న వారిని గుర్తించి భయ భ్రాంతులకు గురి చేసేలా ఫొటో లు పెట్టుకుని మరీ పోలీసులు భయపెట్టినట్లు సాకే చంద్రశేఖర్ తెలిపారు. త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో యువకులను కొట్టారని, కేసులు పెడతామని బెదిరించినట్లు చెప్పారు. ఎందుకు తీసుకొచ్చారని సీఐ రాజేంద్రనాథ్‌ను అడిగితే అవాస్తవాలు చెబుతున్నారని మండిపడ్డారు. స్టేషన్‌కు తీసుకొచ్చిన వాళ్లలో కొందరిపై ఒక్క కేసు కూడా లేదని తెలిపారు. ''ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు తొత్తులుగా ఉండా లంటే ఉండండి. అది మీ విజ్ఞత. ఇదే సమయంలో మా వైఎస్ఆ ర్‌సీపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించము. న్యాయం కోసం స్టేషన్ ముందే బైఠాయిస్తాం. త్రీటౌన్ సీఐ గతంలో ఏం చేశారో, ఎలాంటి వ్యవహారాలు నడిపారో అన్నీ తెలుసు. అవన్నీ ఇప్పుడు చెప్పడం సంద ర్భం కాదు. పోలీ సుల వ్యవహార శైలి ఇలాగే ఉంటే ఎస్పీ దృష్టికి తీసుకెళ్తాం. అప్పటికీ న్యాయం జరగకుంటే డీజీపీ దృష్టికి తీసుకెళ్తాం'' అని సాకే చంద్రశేఖర్ స్పష్టం చేశారు. వైసీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉమాపతి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరే కంగా యువ త, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారన్నారు. అనం తపురంలో ర్యాలీ విజయ వంతం కావడంతో టీడీపీ నేతల్లో గుబులు మొద లైందని తెలిపారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బైండోవర్ పేరుతో వైసీపీ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు పిలిచారన్నారు. సీఐని అడిగితే పాత కేసులని దాట వేసినట్లు చెప్పారు. ఇదే పద్ధతి కొనసాగితే లీగల్‌గా పోరాటం చేస్తామ న్నారు. ఎవరిపై అయినా దాడి చేసి గాయపరిస్తే ప్రైవేట్ కేసులు పెట్టి కోర్టు ద్వారా శిక్షిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస్ దత్త మాట్లాడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అనంతపురంలో ర్యాలీ కొనసాగిందన్నారు. అయినా కూడా యువజన విభాగం నాయకులను ఇబ్బంది పెట్టాలని పోలీసులు చూస్తున్నారని తెలిపారు. అక్రమ కేసులు పెడతామంటే చూస్తూ ఊరుకోమని, పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో వైసీపీ ఆర్టీఐ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, న్యాయవాది బాషా, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జానీ, సాంస్కృతిక విభాగం నగర అధ్యక్షుడు కసిరెడ్డి కేశవరెడ్డి, మైనార్టీ విభాగం నాయకుడు ఆసిఫ్, యువజన విభాగం నగర ఉపాధ్యక్షుడు వినీత్, నగర కార్యదర్శి మైను, యువజన విభాగం నాయకులు దాదు, హర్ష, సుబ్బారావు, రోహిత్, ఆకాష్, ఘన, ప్రసాద్, కిరణ్, ట్రేడ్ యూనియన్ నాయకుడు అనిల్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ కేసులు పెడతామంటే ఉపేక్షించం**

**వైసీపీ నాయకులను బెదిరిస్తే స్టేషన్ ముందే బైఠాయిస్తాం**

**న్యాయం కోసం ఎస్పీ, అవసరమైతే డీజీపీ దృష్టికి తీసుకెళ్తాం**

**త్రీటౌన్ సీఐ రాజేంద్రనాథ్ గతంలో ఏం చేశారో అన్నీ తెలుసు**

**వైసీపీలో యాక్టివ్‌గా ఉంటే స్టేషన్లకు పిలిచి బెదిరిస్తారా?**

**వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపాటు**

**పోలీసులు ఇదే పద్ధతి కొనసాగితే లీగల్‌గా ముందుకెళ్తాం**

**వైఎస్ఆర్‌సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఉమాపతి**






Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# పదవి అలంకారం కాదు ...ఒక బాధ్యత

- అంకిత భావంతో పనిచేసే పార్టీ తెలుగుదేశం.
- ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలి.
- నియోజకవర్గంలో 140 కోట్లతో అభివృద్ధి పనులు
- స్థానిక సంస్థల్లో మెజార్టీ స్థానాలు ఏకగ్రీవం చేయాలి.
- పని చేసే వారిని పార్టీ ఎప్పుడూ గుర్తిస్తుంది.
- పార్టీ క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం..
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.





ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

పదవి ఒక అలంకారం కాదని.. దాన్ని బాధ్యతగా తీసుకుని తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, లక్ష్యాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గం మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పరిరక్షించేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త నిరంతరం కష్టపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. నిత్య చైతన్యంతో పార్టీ భవిష్యత్తు కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ బలం కార్యకర్త లేనని, గత పాలకులు ఎన్ని బెదిరింపులకు దౌర్జన్యాలకు గురిచేసినా కష్టసుఖాలను ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గడిచిన 17 నెలల కాలంలో నియోజవర్గాన్ని 140 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. సుమారు 40 జాబ్ మేళాలు నిర్వహించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. రానున్న పుష్కరాలకు సుమారు 150 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపమన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజల సంక్షేమం దిశగా దూసుకుపోతుందన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. అలాగే మహిళలకు కూడా తగు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని త్వరలో ఒక బస్సును ఏర్పాటు చేసి వారికి అన్ని రకాల వైద్య సేవలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. సభాధ్యక్షులు సత్యం మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకున్న మండల అధ్యక్షులు, అన్ని విభాగాల వారు ఐక్యంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ గ్రామాల్లో ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ గౌరవం కల్పిస్తుందని, నిస్వార్ధంగా, దీక్ష దక్షతలతో, అంకితభావంతో, పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నియోజకవర్గ పరిశీలికులు కాకినాడ రామారావు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు పెంకే సాంబశివరావులు మాట్లాడుతూ పండగ వాతావరణంలో నియోజకవర్గం మండల, క్లస్టర్, యూనిట్,బూత్ డివిజన్ కమిటీ చేత ప్రమాణస్వీకారం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముందు స్థానిక వెల్ల బ్రిడ్జి వద్ద నుంచి మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా లయన్స్ క్లబ్ కళ్యాణ మండపం వరకు కొనసాగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను మంత్రి సుభాష్ ఆవిష్కరించారు. ఆయా మండలాలకు ఎన్నికైన అధ్యక్షులకు భవిష్యత్తులో తీసుకోవాల్సిన కర్తవ్యాలపై నిర్దేశించారు. అనంతరం కేక కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ సలాది రమేష్, పార్లమెంట్ కోఆర్డినేటర్ పలివెల ప్రకాష్, పెద్ద ఎత్తున నియోజకవర్గం లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నూతన మండల అధ్యక్షులు వీరే.**

రామచంద్రపురం టిడిపి పట్టణ అధ్యక్షులుగా ఉండవల్లి రామ శివ సత్యనారాయణ(శివ,) రూరల్ మండల అధ్యక్షులుగా కొత్తపల్లి శ్రీనుబాబు, కాజులూరు మండల అధ్యక్షులుగా చవ్వా కుల నారాయణమూర్తి,( డాక్టర్ బాబు) కె గంగవరం మండల అధ్యక్షులుగా మేడిశెట్టి రవికుమార్ లతో పాటు, క్లస్టర్,యూనిట్, బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం ఆధ్యాంతం పండుగ వాతావరణంలో నిర్వహించారు.

## అన్న ప్రసాద వితరణ పుణ్యఫలం –డాక్టర్ చప్పిడి.



ప్రజా భూమి ప్రతినిధి–రామచంద్రపురం

అన్న ప్రసాద వితరణ పుణ్యఫలమణి శ్రేష్టమైనదని హెల్త్ అవేర్ సంస్థ అధ్యక్షులు మరియు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక ఎండోమెంట్స్ ఆఫీస్ వద్ద గల వినాయకుని గుడి వద్ద రామదేవు దుర్గాప్రసాద్అలై బాల త్రిపుర సుందరి కుమార్తె చిరంజీవి లహరి డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగం వచ్చిన సందర్భంగా తన మొదటి నెల జీతాన్ని అన్నప్రసాద వితరణకు వినియోగించడం జరిగింది. ఇటువంటి సేవా వితరణకుకార్యక్రమాలు అందరూ అవగాహనతో ముందుకు వెళ్లాలని చిరంజీవి లహరిని డాక్టర్ చప్పిడి ఆశీర్వదించారు సుమారు 200 మందికి అన్నప్రసాద్ వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో హెల్త్ సంస్థ సభ్యులు కిరణ్ కుమార్, రాజీవ్, మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వెంకన్ననాయుడు ఎంపిక శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా (పార్లమెంటరీ) ఎన్నికైన వంటెద్దు వెంకన్న నాయుడు కు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఛలో డిల్లీ కార్యక్రమం విజయవంతం చెయ్యండి



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు డా.బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో జిల్లా ఎం.ఆర్.పి.ఎస్ ఉపాధ్యక్షులు కొమ్మర రాఘవ మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంచార్జ్ కె బి సామ్రాట్ మధు మాదిగ, డాన్ సూరి మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి దూళి జయరాజు మాదిగ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జస్టిస్ గావాయ్ పై దాడి చేసిన దుండగుడు రాకేష్ కిషోర్ ని అరెస్ట్ చేయకపోవడం బాధాకరమని, ఈ దేశంలో దళితలకు ఎక్కడ అన్యాయం జరిగినా నడి రోడ్ పై ఉద్యమలు చేసే ఏకైక సంస్థ ఎం.ఆర్.పి.ఎస్ అని ఈ దేశ ప్రధాన నాయమూర్తి పై జరిగిన దాడిని దళితల పై జరిగిన దాడిగా , మేము భావిస్తు, నిరసిస్తూ ఈనెల 17 వ తేదీన ఢిల్లిగడ్డ మీద జరగబోయే మాదిగల మీటింగ్ కి పెద్ద ఎత్తున మాదిగలు ఢిల్లీ కి చేరుకోవాలని కోరారు. ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేయుచున్నారు కావున అందరూ ఢిల్లీ వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వీలైనంత మట్టుకు అన్ని రకాల రవాణా మార్గాలు ఎంచుకుని ఢిల్లీ గడ్డ మీద అడుగుపెట్టి మాదిగల సత్తా ఏంటో నిరూపించాలని కోరారు. ముఖ్యంగా డ్రెస్ కోడ్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.ఎస్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం యాకోబు, ఎం.ఆర్.పి.ఎస్ అధికార ప్రతినిధి నేదునూరి రాజేష్, నియోజకవర్గం ఇంచార్జి కాప నాగరాజు. ఎం.ఎస్.పి కోశాధికారి ఏలీయా, కముజు శ్రీను కొమ్ము నారాయుడు, మంద రామకృష్ణ, ముప్పిడి రాజు, కొడమంచిలి చిరంజీవి, నేకూరి కృష్ణ, లంక ప్రేమ్ కుమార్, యార్లగడ్డ చంటి, పోసుపో రాజు, గద్దర్ అన్న, మీరా సాహెబ్, నేకూరి ప్రకాష్ రావు, గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పలపాటి జానకియమ్మ సత్రంలో వన సమారాధన



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – ఉప్పలపాటి జానకియమ్మ పేరుతో కార్తీక వనసమారాధన నిర్వహించడం ఐకమత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు, యువజన నాయకులు బండారు సంజీవ్, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధి పొడగట్లపల్లి శ్రీ ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్రంలో చైర్మన్ గోపిశెట్టి సత్యనారాయణ (సత్తిపండు) అధ్యక్షతన జరిగిన కార్తీక వనసమారాధన కార్యక్రమానికి ఉప్పలపాటి జానకియమ్మ 5వ తరం వారసులు ఉప్పలపాటి దయానందరాజు, దాట్ల వెంకటగోపాల కృష్ణంరాజు, దాట్ల సుబద్రాదేవి, ఆకుల రామకృష్ణ, బండారు సంజీవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా దాత ఆశయంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1784 లో దాత ఉప్పలపాటి జానకియమ్మ దానంతో వందల ఎకరాల భూమిని ఇచ్చి అన్నదాన సత్రం ఏర్పాటుకు రూపకల్పన చేసి వేలాది మందికి అన్నదానం చేసే విధంగా శాసనం చేసిన జానకియమ్మ నేటి సమాజానికి ఆదర్శ ప్రాయులని కొనియాడారు. దాత పేరు నిలిపే విధంగా అన్నదానం చేసి ఆస్తులు పరిరక్షించి సత్రం కమిటీకి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. పుష్కరాల్లో సత్రం పునఃనిర్మాణం జరిగే విధంగా స్థానిక ఎమ్మెల్యే దృష్టి కి తీసుకు వెళతామన్నారు. అనంతరం దాత పేరుతో 4వేల పైబడి ప్రజలకు సమారాధన నిర్వహించారు. ఓరియంటల్ ఉన్నత పాఠశాల 6 నుండి పదవ తరగతి మెరిట్ విద్యార్థులు 18 మందికి రూ 27వేలు నగదు బహుమతులు అందచేసారు. 200 అనాదలకు, వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేసారు. అలాగే 75 మంది పదవతరగతి విద్యార్థులకు 6వేలు విలువైన స్టడీ మెటీరియల్ అందచేసారు. ఈకార్యక్రమంలో జిల్లా తెలు యువత అధ్యక్షుడు చిలువూరి సతీష్ రాజు, సొసైటీ అధ్యక్షుడు అల్లూరి రామకృష్ణం రాజు, మైగాపుల గురవయ్య నాయుడు, ఎగ్జిక్యూటివ్ అధికారి మీసాల రాధాకృష్ణ, దేవస్థానం చైర్మన్ కోళ్ల గోపాలరావు, ఎస్ ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు, ఎంపిటిసి సఖినాల నాగజ్యోతి గణపతి, అల్లూరి పెద కృష్ణంరాజు, మంచే వెంకటేశ్వరరావు, జనిపిరెడ్డి కేశవరావు, గోపిశెట్టి అన్నవరం, వీటి రాజు, కుడుపూడి వెంకటేశ్వర్లు, చిలకమర్తి శివ క్రిష్ణ, మారే బుద్ధుడు, వెలుగొట్ల త్రిమూర్తులు, రాగి ఆంజనేయులు, కుంచనపల్లి దొరబాబు, పట్టా సత్యానందం, పోలవరపు ఆంజనేయులు, బొక్కా చిరంజీవి, పోలవరపు శ్రీనివాస్, ఠానేలంక తమ్మయ్య అధికసంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు, సత్రం సిబ్బంది పాల్గొన్నారు.

# నవంబర్ 15న రాజమహేంద్రవరం మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు
- జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో నవంబర్ 15వ తేదీ (శనివారం) ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో రాజేంద్ర ఎనర్జీ పవర్ సొల్యూషన్, వారహి పవర్ సొల్యూషన్ తదితర సంస్థలలోని పలు ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారని తెలిపారు. 10వ తరగతి నుండి డిగ్రీ పూర్తిచేసిన, అనుభవం ఉన్న లేదా ఆసక్తి గల 19 నుండి 40 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయి అని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా నైపుణ్యం పోర్టల్ మరియు ఎంప్లాయిమెంట్ పోర్టల్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమే, ఆధార్ కార్డు, సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9533221189 నంబర్ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.డి.జీ. మురళి తెలిపారు.

## జగన్ నాయకత్వంపై విశ్వాసం:కర్రి నాగిరెడ్డి

కర్రి నాగిరెడ్డికి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పదవి

జిల్లా పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సవాలు.



ప్రజా భూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం కి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రి నాగిరెడ్డి (మహాలక్ష్మీ నాగిరెడ్డి) ను పార్టీ రాష్ట్ర కార్యదర్శి (పార్లమెంటరీ నియోజకవర్గం) గా పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నియమించారు. ఈ నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆశీస్సులతో ఈ నియామకం జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. నూతన రాష్ట్ర కార్యదర్శి కర్రి నాగిరెడ్డి మాట్లాడుతూ, మా నాయకుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు. పార్టీ బలోపేతం, ప్రజల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల ప్రచారం దిశగా మరింత కృషి చేస్తూ ప్రజలతో మమేకమై పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేర్చడమే నా లక్ష్యం” అని తెలిపారు. కోనసీమలో సంబర వాతావరణం నాగిరెడ్డి నియామకంతో జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్సీపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాస్ఫూర్తికి గుర్తింపు కర్రి నాగిరెడ్డి ఇటీవల సంవత్సరాల్లో పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సేవలో ముందున్నారని, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కృషి పార్టీ వర్గాల్లో విశేషంగా నిలిచిందని. ఈ నియామకం పార్టీ బలోపేతానికి మరొక మైలురాయిగా భావిస్తున్నామన్నారు.

## శిథిలమైన గ్రామీణ రోడ్లకు మహర్దశ.

–తిప్పరాజుపాలెం – కాజులూరు రోడ్డు పనులకు శంకుస్థాపన.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ,పట్టణల్లో ధ్వంసమైన రోడ్లకు మహర్దశ కలుగనుందని రాష్ట్ర మంత్రి సుభాష్ తండ్రి,కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. గురువారం తిప్పరాజుపాలెం నుంచి కాజులూరు – శీలంక రోడ్డును రూ.3.10 కోట్లతో 4.8 కిలోమీటర్లు మేర నిర్మించనున్న రోడ్డుకు ఆయన అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలో గ్రామీణ,పట్టణ రోడ్లకు మహర్దశ పట్టనుం దన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ శిథిలావస్థకు చేరుకుని ఇబ్బందికరంగా మారా యన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంతలన్నీ పూడ్చడంతోపాటు , నూతన రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగానే కాజులూరు మండలంలోని రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల మౌలిక సౌకర్యాల కల్పన పై దృష్టి సారించారని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డి ఈ శ్రీనివాస్, ఏ ఈ ఈ లక్ష్మీ ప్రసన్న, మండల టిడిపి అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి, అన్యం శ్రీరామ్, తిప్పరాజుపాలెం గ్రామ సర్పంచ్ యాళ్ళ మాణిక్యంబ ఆంజనేయ వరప్రసాద్, కూటమి పార్టీ నాయకులు యాళ్ళ కృష్ణారావు ,పేపకాయల నారాయణరావు , బండారు సత్యనారాయణ, ఎన్ వీరబాబు, వి సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ కొరకు దరఖాస్తు చేసుకోండి.

–డిటిఓ శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



ప్రధానమంత్రి కౌసల్ వికాస్ యోజన కార్యక్రమంలో భాగంగా డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు ఈనెల 20 వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా నైపుణ్యంతో కూడిన డ్రైవింగ్ స్కిల్స్ అభివృద్ధి చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సాయంతో డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడమే దీని ఉద్దేశ్యమన్నారు. ఇందులో భాగంగా 10 లక్షల జనాభాకు ఒక డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ చొప్పున మంజూరు చేసేందుకు నిర్ణయించుట జరిగినదని డీటీఓ పేర్కొన్నారు. ఈ నెల 20 లోపుల ఆసక్తి గల అభ్యర్థులు డీపిఆర్ నకలను, ఇతర అటాచ్ మెంట్ల ను స్థానిక జిల్లా రవాణాధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఇందుకు కావాల్సిన అర్హతలు: ఆసక్తి గల సంస్థ ఎన్జీఓ, ట్రస్ట్, కోపరేటివ్ సొసైటీ, తయారీదారుడు ఫార్మ్ అయి ఉండాలన్నారు. ఎన్జీఓ అయితే తప్పనిసరిగా దర్పం పోర్టల్ లో రిజిస్టర్ అయి ఉండాలి. ఈ సంస్థ గత మూడు సంవత్సరాల ఆడిట్ రిపోర్ట్స్, టర్న్ ఓవర్ సర్టిఫికెట్స్ అందించాలి. ఇటు వంటి సంస్థకు సొంతంగా లేదా కనీసం పది సంవత్సరాల లీజు కలిగిన రెండు ఎకరాల స్థలం, సిమ్యులేటర్, ట్రైనింగ్ వాహనాలు, వర్క్ షాప్, క్లాస్ రూమ్స్, ఇంటర్నెట్ తదితర సదుపాయాలు ఉండాలి. ధరఖాస్తు లను జిల్లా కలెక్టర్ ఆమోదం కొరకు పంపబడునని తెలిపారు. మరిన్ని వివరాలకొరకు డీ.టీ.ఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# తెలుగుదేశం పార్టీ నగర, 14 అనుబంధ సంఘాల ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

గురువారంనాడు స్థానిక అమీనాపేటలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన తెలుగుదేశం పార్టీ నగర కమిటీ మరియు 14 అనుబంధ కమిటీలతో ప్రమాణ స్వీకారం చేయించిన ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) . తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షునిగా నూతనంగా చూడే వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి నాగరాజు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ నూతనంగా కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్, ఈ డా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకులు ఎస్ కె మీరా వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీడీపీ మండల అధ్యక్షుడు ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి- కూనవరం

మండలంలోని ఎంతో ఉత్కంఠగా జరిగిన మండల టిడిపి పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో ఐ వి ఆర్ యస్ విజయం సాధించిన యడవల్లి భాస్కరరావు కి రంపచోడవరం లో ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది అనంతరం యడవల్లి భాస్కరరావు ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి శాలువాతో సన్మానించడం అలాగే మండల కమిటీ కన్వీనర్లు బూత్ ఇన్చార్జిలు క్లస్టర్ ఇన్చార్జిలు కూడా ప్రమాణ స్వీకారం అనంతరం సన్మానించడం జరిగింది, రానున్న స్థానిక ఎన్నికల్లో అందరం కలిసి మరిన్ని స్థానాలను గెలుచుకోవాలని మన ముందున్నది కూటమి ప్రభుత్వం గెలుపు ఒక్కటేనని కావున ప్రతి ఒక్కరూ పార్టీకి అనుగుణంగా పనిచేయాలని మిర్యాల శిరీష దేవి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచిన గంట షైనీ కి టిడిపి నేతల అభినందన



ప్రజాభూమి ప్రతినిధి - ఆకివీడు

నేషనల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్‌లో ప్రతిభ కనబరిచిన గంట షైనీకి ఆకివీడు టిడిపి కార్యాలయం లో టిడిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మోటుపల్లి రామవరపు ప్రసాద్, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గంధం ఉమా సత్యనారాయణ లు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ నల్గొండ జిల్లా దేవరకొండ వైష్ణవి ఫంక్షన్ లో ఆయుష్ కరాటే అకాడమీ - దేవరకొండ వారు నిర్వహించిన నేషనల్ అల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2025 లో ఆకివీడుకు చెందిన గంటా షైనీ కి నంది అవార్డు రావడం ఎంతో గర్వకారణమని అన్నారు. షైనీ అతి చిన్న వయస్సు 8 నెలల నుంచి తండ్రి గంటా. శ్రీను శిక్షణలో కరాటే నేర్చుకుంటూ అంతర్జాతీయ స్థాయి లో గుర్తింపు రావడం అభినందనీయం అని. షైనీ చదువుతో పాటు అన్ని రంగాల్లోనూ తన నైపుణ్యాన్ని చాటుతుంది అన్నారు. ఈ కార్యమంలో మండల ప్రధాన కార్యదర్శి నౌకట్ల రామారావు, తెలుగు మహిళ నాయకురాలు బొచ్చు సరళ కుమారి, మండల సమైక్య అధ్యక్షురాలు బొర్రా సుజాత, నగర పంచాయతీ కౌన్సిలర్ బత్తుల శ్యామల, దుంపగడప గ్రామ సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు, కేవీఆర్ బాబు, అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎసైన్డ్ భూములు లీజుకివ్వడం దుర్మార్గపు చర్య

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి
- గిరిజన గ్రామాల్లో అభివృద్ధి శూన్యం
- పేదల భూములను అభివృద్ధి పేరుతో సేకరించడం దుర్మార్గం
- స్మశాన వాటికలు నిర్మించాలని సిపిఎం పార్టీ డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి - పోలవరం

గిరిజనులు, దళితులు తాతలకాలం నుండి సాగు చేస్తున్న ఎసైన్డ్ భూములను కూటమి ప్రభుత్వం 99సంవత్సరాల పేరుతో లీజుకు ఇవ్వడం దుర్మార్గపు చర్యఅని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. మండలంలోని వింజరంలో గురువారం సిపిఎం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు తామా బాలరాజు అధ్యక్షతన జరిగింది. తొలుత ఉమ్మడి జిల్లా పూర్వ కార్యదర్శి చింతకాయల బాబురావు అకాలమృతికీ అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడిచినా గిరిజన గ్రామాలకు స్మశాన వాటిక స్థలాలు లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. మండలంలోని కొమ్ముగూడెం, వెంకటరెడ్డి గూడెం, వింజరం గ్రామాలలో స్మశాన వాటికకు స్థలాలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి రానున్న కాలంలో కృషి చేయాలని ఆయన తెలిపారు. వెంకటరెడ్డిగూడెం గ్రామంలో అంగన్వాడీ భవనంపై కప్పు పూర్తిగా ధ్వంసమైందని,వెంటనే కొత్త భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. వింజరం గ్రామంలో పాత డ్రైనేజీలు దెబ్బతిన్నాయని, సీసీ రోడ్లు, పాఠశాల భవనం దయనీయ స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. స్మశాన వాటిక లేకపోవ డంతో మృతదేహాలను చెరువుల వద్ద దహనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ పునరావాస కాలనీలలో కనీస సదుపాయాలు కల్పించడంలో పాలకులు విఫలం అయ్యారని ఆరోపించారు. చాలా గ్రామాలలో రేషన్ డిపో, మంచినీటి ట్యాంకులు శిదిలావస్థలో ఉన్నా కొత్తవి నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో వీధి లైట్లు,డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సమా వేశంలో సిపిఎం మండల కార్యదర్శి కారం భాస్కర్, నాయకులు బొరగం భూచంద్రరావు, సముద్రాల సాయికృష్ణ, మడివి చలపతిరావు, టీ. శాంతి, గోకూరి పాండవులు, కె.పోసిరత్నం, పి కుమారి,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జైనవారిగూడెం రామాలయంలో ఘనంగా నూతన విగ్రహ ప్రతిష్ఠ

ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం



మండలంలోని జైనవారిగూడెం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తులు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పునర్నిర్మించిన ఆలయంలో గురువారం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగాఆలయ కమిటీ సభ్యుడు దొరేపల్లి రాంబాబు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి కొప్పుల నారాయణస్వామి, గంగమ్మ దంపతులు సహకరించగా, నూతన విగ్రహాలను గుడివాడ మండలం, జింటకుర్రుకు చెందిన పొట్లూరి స్వరాజ్యలక్ష్మి అందించినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఉత్సవ విగ్రహాలను బేతుపల్లి గంగవరంకు చెందిన మందపాటి కేశవరెడ్డి అందించారని, దిప్పకాయలపాడుకు చెందిన గన్నమనీడి వరప్రసాద్ చౌదరి నూతన విగ్రహాల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందించినట్లు చెప్పారు. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని చెప్పారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో గ్రామస్తులు భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారని, భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నసమారాధన జరిపించినట్లు వివరించారు. ఈ కార్యక్రమ నిర్వహణను ఆలయ కమిటీ సభ్యులు దోరేపల్లి చిన్న నాగేశ్వరరావు, దోరేపల్లి ఫణీంద్ర, దోరేపల్లి సాయి, ఏనుగుల శ్రీనివాసరావు, నీలం కనకారావు, దాసరి వెంకటేశ్వరరావు, తదితరులు పర్యవేక్షించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నేతలు ఊడా నాగరాజు, తాటి వెంకటరమణ, బిజెపి పోలవరం నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, మండల బిజెపి అధ్యక్షుడు కోసూరి నరేష్, బిజెపి మహిళా నేతలు పులపర్తి స్వరాజ్యలక్ష్మి, లకంసాని అరుణ, తదితరులు హాజరయ్యారు.

## నేడు జరిగే గ్రీవెన్స్ కార్యక్రమానికి కూటమి నాయకులు తరలిరండి

ఆంధ్రప్రదేశ్ ట్రైకర్ చైర్మన్ మరియు పోలవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బోరగం శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి - కొయ్యలగూడెం



కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ మరియు పోలవరం నియోజవర్గ టీడీపీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఆయన నియోజక వర్గ కూటమి నాయకులకు ఆయన పిలుపునిచ్చరు.కావున నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు గాని,ముఖ్యమంత్రి సహాయక నిధులు సమస్యలుగాని,ఏ ఇతర సమస్యలు ఉన్న లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు కూటమి నాయకుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది.కావున నియోజకవర్గం లోని నాయకులు కార్యకర్తలు అందరూ గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ కూటమి నాయకులకు పిలుపునిచ్చారు...

## హెల్త్ సెంటర్‌కు కుర్చీలు బహూకరణ



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రాజీవ్ నగర్ లో గల హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లో ప్రతి నెల సంచార చికిత్స కార్యక్రమం ద్వారా మెడికల్ క్యాంప్ నిర్వహించి బీపీలు. షుగర్. ఇతర వ్యాధిగ్రస్తులను పరీక్షించి మందులు అందజేయడం జరుగుతుందని. ఈ క్యాంపుకు వచ్చేవారికి కూర్చొనుటకు కుర్చీలు లేవని డాక్టర్ నవ్య జీవన్ కోరగా. పెన్మచ్చ వెంకట రామ సూర్యనారాయణ రాజు (రామసూరి) వెంటనే 10 కుర్చీలు డాక్టర్ నవ్య జీవన్ కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య జీవన్ రామ సూరి కి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వర రావు. హెల్త్ అసిస్టెంట్ దివాకర్ బాబు. ఏఎన్ఎం రత్నకుమారి. ఎంఎల్ హెచ్ పి మార్త. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల నివేదిక సమర్పించాలి

రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపుల్ డాక్టర్ పి.వి.చలపతిరావు



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపుల్ కన్జర్వేటర్ డా. పి . వి. చలపతిరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపుహాలులో రాష్ట్ర అటవీశాఖ అదనపు ప్రిన్సిపుల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కొల్లేరు అభయారణ్యం, సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యం లో కొన్ని అంశాలపై నివేదికలు కోరిన అంశాలపై అధికారులతో డా. చలపతిరావు సమీక్షించారు. ఈ సందర్భంగా డా. చలపతిరావు మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను అభయారణ్యం రూపొందించినప్పుడు ఉన్న రికార్డులతో ప్రస్తుతం ఆధునిక లిడార్ సర్వే టెక్నాలజీ ద్వారా గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు. కొల్లేరు అభయారణ్య పరిధిలో జిరాయితీ, డి.ఫారం పట్టా భూములు వివరాలతో పాటు, ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సుప్రీం కోర్ట్ నియమించిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యం పై కొన్ని అంశాలపై నివేదికలు సమర్పించాల్సిందిగా ఆదేశించిందని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటిపై నివేదికలను వెంటనే సమర్పించాలని డా. చలపతి రావు అధికారులను ఆదేశించారు. , కొల్లేరు ప్రాంతంలో నీటి నిర్వహణకు బాధ్యత వహించే నీటిపారుదల శాఖ కొల్లేరు సరస్సు ప్రాంతం యొక్క వివరణాత్మక కాంటూర్ మ్యాప్‌లను అందించాలని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ ను డా. చలపతిరావు ఆదేశించారు. ఉప్పుటేరు సరిహద్దులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, దీనికరణంగా కొల్లేరు ప్రాంతంలో వరదలను నియంత్రించేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి , జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి బి. విజయ, ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ శేషుబాబు, ఎస్ఈ దేవప్రకాష్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమేష్, డిపిఓ కె. అనురాధ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, అటవీ,రెవిన్యూ, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్, పాలకొల్లు ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు పట్టణం మరియు పరిసర గ్రామాలకు చెందిన 14 మంది పేద వృద్ధులకు 60 వేల రూపాయలతో వాకర్స్ క్లబ్, పాలకొల్లు ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ కంటి ఆసుప త్రిలో శస్త్ర చికిత్సలు చేయించడం జరిగింది. ఈ సంద ర్భంగా వారికి క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు పం డ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు, కోశాధి కారి పోతుల ఉమాశంకర్ రావు, సభ్యులు నంబూరి గంగా పవన్, జవ్వాజి కల్యాణ్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం




ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

ఏలూరు ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, డా. బి ఆర్అంబేద్కర్ గురుకుల పాఠశాల పెదవేగి నందు ఈగల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వలన కలిగే శారీరక, మానసిక దుష్ప్రభావాలు, అలాగే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం ఉండే చట్టపరమైన శిక్షలు గురించి క్లుప్తంగా వివరించారు.గంజాయి, గుట్కా, సిగరెట్లు, ఈ-సిగరెట్లు వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దీర్ఘకాలిక ఆరోగ్యపరమైన ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పాఠశాల మరియు పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలని, ఏ అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి తెలియజేయాలని సూచించడమైనది. కార్యక్రమంలో పెదవేగి పిఎస్ ఎస్సై రామకృష్ణ ,ఈగల్ డిపార్ట్మెంట్ ఆర్ఎస్ఐ బి. ఉదయ భాస్కర్ , హెచ్ సి బి. సూర్యచక్ర పాల్గొన్నారు.

# తుది సమరానికి చేరిన టెన్నిస్ సెమి ఫైనల్ పోటీలు

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాస్మో కల్చ రల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో 8వ తేదీ నుండి జరుగుతున్న సిహెచ్ బుద్ధ అవతారం రాజు మెమోరియల్ ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ పోటీలు గురువారం పాల కొల్లు, కాస్మో కల్చర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోర్టు లోను సింగిల్స్ డబల్ విభాగాలలో సెమి ఫైన ల్ మ్యాచ్లులు హోరాహోరీగా జరిగినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ గొట్టిముక్కల భూన్ రాజు విలేకర్లకు తెలిపారు. గురువారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లు లో గెలిచిన విజేతలు శుక్రవారం 45 55 65 70 విభాగాలలో ఫైనల్ మ్యాచ్లు ఆడతారని, అనంతరం బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో జరుగుతుందని, విజేతలకు కప్పులు, నగదు బహుమతి అందజే యనున్నట్లు భూన్ రాజు తెలిపారు. ఈ కార్య క్రమానికి కాస్మో కల్చరల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షుడు గొట్టముక్కల గాంధీ భగవాన్ రాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మె ల్యే ముదునూరి ప్రసాద్ రాజు, నరసాపురం టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ ఇతర ప్రముఖులు పాల్గొంటారన్నారు.



## మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ ఇంచార్జిల ప్రమాణ స్వీకార కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని మండల టీడీపీ కమిటీలు, క్లస్టర్, యూనిట్, గ్రామ మరియు బూత్ ఇంచార్జిలతో డివిజన్ కేంద్రం రంపచోడవరం వద్ద ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్, మఠం విజయ భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం ప్రమాణస్వీకారాలు నిర్వహించారు. ఈ ప్రమాణస్వీకారంలో మండలానికి చెందిన టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మడకం రాజు, కార్యదర్శి పాయం భాస్కరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల శ్రీనివాస్, కార్యదర్శి ముత్యాల సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు అల్లాడి అచ్చిరాజు, కార్యదర్శి గోలి సత్తిబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్, కార్యదర్శి ఎండి రహీం, రైతు అధ్యక్షుడి నాలారపు సత్యనారాయణ, కార్యదర్శి సోడే మంచాలు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

## ప్రజలు తమ సమస్యలను పరస్పరం అంగీకర పద్ధతుల ద్వారా న్యాయవ్యవస్థపై భారం తగ్గుతుంది..

- లోక్ అదాలత్తుల ద్వారా ప్రజలకు సులభమైన త్వరితమైన తక్కువ వ్యయంతో న్యాయం...
- చిట్ఫండ్ సంస్థల ప్రతినిధులు
- న్యాయవాదులతో సమావేశం నిర్వహించిన
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్రీలక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మి గురువారం స్థానిక న్యాయ సేవాధికార కార్యాలయంలో వివిధ చిట్‌ఫండ్ సంస్థల ప్రతినిధులు, ఆయా సంస్థలకు సంబంధించిన న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 13వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్లో అత్యధిక కేసులను పరిష్కరించి, బాధితులకు త్వరిత న్యాయం మరియు తగు పరిహారం అందించేందుకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న చిట్‌ఫండ్ సంస్థల సివిల్ మరియు కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను గుర్తించి, వాటి జాబితాను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందజేయాలని ప్రతినిధులకు సూచించారు. అలాగే రాజీ పడ్డగిన ఇతర కేసులను కూడా గుర్తించి, పరస్పర అంగీకార పద్ధతిలో పరిష్కారం దిశగా న్యాయవాదులు కృషి చేయాలని తెలిపారు. ఎన్. శ్రీలక్ష్మి మాట్లాడుతూ లోక్ అదాలత్లు ప్రజలకు సులభమైన, త్వరితమైన మరియు తక్కువ వ్యయంతో న్యాయం అందించే వేదిక అని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను పరస్పర అంగీకార పద్ధతిలో పరిష్కరించుకోవడం ద్వారా న్యాయ వ్యవస్థపై భారం తగ్గుతుందని, సమాజంలో సౌహార్ద వాతావరణం నెలకొంటుందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, వివిధ చిట్ ఫండ్ సంస్థల ప్రతినిధులు న్యాయవాదులు పాల్గొన్నారు.

## స్థానికులను అర్చకులుగా చేయటానికి చినజీయర్ స్వామి పూనుకున్నారు.



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

చిన్న చిన్న పల్లెటూర్లలోనీ ఆరాధనా మందిరాలలో కొలువైన దైవాన్ని తమకు తోచిన రీతిలో భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తున్నారు, ఎవరో ఒక భక్తుడు భగవంతుని మీద ప్రేమతో ధూప, దీప నైవేద్యాదులు తమకు తెలిసిన మేరకు నిర్వహిస్తున్నారు, తమ తీరిక సమయాలలో భజనలతో, కోలాటాలతో దైవానికి ప్రీతిని కలిగిస్తున్నారు అక్కడి భక్తులు. చిన్నచిన్న ఆలయాల్లో పూజారులను నియమించుకొనే స్తోమత కూడా లేక భక్తులు తమకు తోచిన విధంగా చేస్తున్నారు, ఇటువంటి పరిస్తితులలో స్థానికులను కులంతో సంబంధం లేకుండా అర్చకులుగా చేయటానికి చినజీయర్ స్వామి పూనుకున్నారనీ, చిన్న జీయర్ స్వామి మఠం అధ్యక్షులు గట్టు వెంకటాచార్యులు అన్నారు. గురువారం చిన్నజీయర్ స్వామి మఠం సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు మండలంలోని రేఖపల్లి, విఆర్, పురం, వడ్డిగూడెం తదితర గ్రామాల్లోనీ పూజారులు లేని, చిన్న చిన్న ఆరాధనా మందిరాలను సందర్శించి, అక్కడి భక్తులను పిలిచి, వారికి చిన్న జీయర్ స్వామి వారి ఆద్వర్యంలో ఇస్తున్న శిక్షణా కార్యక్రమం గురించి వివరించారు. అదేవిధంగా స్తానిక భక్తులను శాలువాతో సత్కరించి వారికి చిన్న జీయర్ స్వామి వారు ప్రతి రోజు ఆరాధించే స్వామి వారీ చిత్రపటాన్ని, పూజా సామాగ్రిని అందించారు. ఆలయాల్లో అర్చనలు చేయటానికి శిక్షణకు తీసుకోవటానికి ఆసక్తిగల వారు మేము అందిస్తున్న అప్లికేషన్ ఫామ్ ని ఫిల్ చేసి మాకు ఇస్తే మేము చిన్న జీయర్ స్వామి మఠంకు పంపిస్తామనీ, అక్కడి నుంచి పిలుపు వచ్చిన తర్వాత వీళ్ళు అక్కడికి వెళ్తే, అక్కడ భోజన వసతి సదుపాయాలన్నీ కల్పించి అర్చక పూజా విధానం ఎలాగా చేయాలి అన్నది నేర్పించి, వచ్చేటప్పుడు రెండు చేతుల బట్టలు ఇచ్చి వారిని పంపిస్తామని, వారు స్వగ్రామాలకు వచ్చిన తర్వాత వారి ఆలయాల్లో వారే సంప్రదాయం బద్దంగా నిరంతరాయంగా పూజలు నిర్వహించుకోవచ్చు అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి మఠం కార్యదర్శి రంగారెడ్డి, వికాస తరంగిణి అధ్యక్షురాలు కమలా రాజశేఖర్, సీతామాలక్ష్మి, సత్య, వరలక్ష్మి, స్థానిక ఆలయాల కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను బలోపేతం చేయండి

### పూర్వపు బిజెపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం టౌన్ లో ఆర్ ఎస్ ఎస్ 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు ను ఆర్ ఎస్ ఎస్ సహప్రాంత ప్రచారక్ (ఆంధ్ర రాష్ట్ర) జనార్ధన్ గోదావరి విభాగ కుటుంబ ప్రభోదన్ సంయోజక్ రామ చంద్ర రావు సందూరి కృష్ణ కలిసి ఉమ్మిడి వెంకట్రావు కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు పైల సుభాష్ చంద్రబోస్ ని కలవడం జరిగింది. ఆర్ ఎస్ ఎస్ 100 సంవత్సరాల విస్తరణ కార్యక్రమం భాగంగా కర్షక్ కార్మిక్ ధార్మిక్ విభాగాల్లో బలోపితం చేయుటకు చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతాలను బలోపితం చేయవలసింది గా పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట కండ్ కర్యవాహ సుబ్రహ్మణ్యం వ్యవస్థ నాగేశ్వరరావు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు వి హెచ్ పి కార్యకర్తలు తదితర స్వయం సేవకులు మరియు ఆర్ ఎస్ ఎస్ గోసేవ ప్రముకులు గొల్లపూడి గణేష్ సేవకులు మజ్జి జగదీష్ పాల్గొనియున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రచారక్ జనార్ధన్ రాబోయే కార్యక్రమాల గురించి మాట్లాడుతూ రంగ సందేశాన్ని అందించే కరపత్రాలు ఇంటి ఇంటికి అందించాలని డిసెంబర్ నెలలో హిందూ సమ్మేళనాలు విస్తృత స్థానంలో జరగాలని జనార్ధన్ పిలుపునిచ్చియున్నారు.

## సహ ఉద్యోగులతో సర్వసభ్య సమావేశం

- ఒక్క మండల శాఖ అధికారి లేకుండా సమావేశం
- సమావేశం జరుగుతున్నంత సేపు అధికారులు గైర్హాజరు
- పంచాయితీ సెక్రటరీ తప్ప మరి ఏ అధికారి కాన రాలేదు

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం




మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో కనబడని మండల స్థాయి అధికారులు వివరాల్లోకి వెళితే మండల పరిషత్ లో జరిగిన సర్వసభ్య సమావేశానికి మండలంలోని ఎంపీటీసీ సర్పంచులు అందరూ హాజరై తమ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి మండల స్థాయి అధికారులను అడుగుదామని ప్రయత్నిస్తే ఒక్కరోజు ఇద్దరం మండల స్థాయి అధికారులు కనబడ్డారు తప్ప మిగతా వారంతా వారి క్రింది సహాయక సిబ్బంది సమావేశానికి హాజరై మా అధికారికి తెలియజేస్తాము అని ప్రతి శాఖ వారు సమాధానం చెప్పడం తప్ప ఏమి చేసేదిలేక ప్రజాప్రతినిధులు ఎంపీడీవోని నిలదీశారు దీనిపై ఎంపీడీవో మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ఎవరైతే రాలేదో జిల్లా స్థాయి హెచ్ ఓ డి అధికారికి తెలియజేస్తామని అలాగే హాజరైన క్రింది సిబ్బందికి కూడా ఇకనుండి సమావేశానికి ఎవరైనా హాజరైతే వారిపై తగు చర్య తీసుకుంటామని వారు తెలియజేశారు, సర్వసభ్య సమావేశంలో పోలవరం భూనిర్వాసితులకు భూమికి భూమి చూపించకుండా భూ నష్టపరిహారం ఇచ్చిన భూములను ఎటువంటి పంట నష్టపరిహారం ఇవ్వకపోవడం తగు బాధాకరమని మా భూములకు సంబంధించి భూమి ఇచ్చినట్టయితే ఆ భూముల్లో సాగు చేసుకుంటామని మాకు పోలవరం బ్యాక్ వాటర్ వచ్చేంతవరకు భూములు సాగు చేసుకోమన్నారు అలాగే మేము ఇచ్చిన భూములకు భూములు తిరిగి ఇస్తామని తెలియజేశారు నేటికీ భూమి ఇవ్వకపోవడంతో గిరిజనులకు పంట నష్టపరిహారం రావటం పలు ఇబ్బందిగా మారిందని అలాగే మండలంలో మంచినీటి వ్యవస్థ ఎన్నిసార్లు సమావేశంలో మొరపెట్టుకున్న ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన మా సమస్యలు అక్కడివి అక్కడే మరిచిపోతున్నారు తప్ప ప్రజల సమస్యలను పట్టించుకునే వారి లేకుండా పోయారని ప్రజాప్రతినిధులు ఎంపీటీసీ కారం పెంటయ్య ఆరోపించారు అలాగే సంబంధిత శాఖలో అయినా ఆర్టీసీ ఎక్సైజ్ శాఖ ఆర్ అండ్ బి శేఖర్ వారు గత రెండు మూడు సంవత్సరాల నుండి సమావేశానికి హాజరు కాకపోవడంతో వారి సమస్యను అక్కడికే ఆగిపోతున్నాయి వారిపై చర్య తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరడం జరిగింది అలాగే తీర్మానంలో కూనవరం నుండి భద్రాచలం నడుస్తున్న ఆర్టీసీ బస్సులు మూడు మాత్రమే తిరుగుతున్నాయి కావున వాటిని ఐదు బస్సులు తిరిగే విధంగా చూడాలని అలాగే పాడేరు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే దూరాభారం అవుతుంది కావున రాత్రి సమయంలో ప్రయాణం సాగించి మరలా తిరుగు రాత్రి ప్రయాణంలో ఇంటికి వచ్చే విధంగా బస్సు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఎక్సైజ్ శాఖ వారు బెల్ట్ షాపులు నాటు శారా కేంద్రాలను గుర్తించి వారిపై చర్య తీసుకోవాలని అలాగే ఆర్ అండ్ బి వారు రోడ్లపై ఇష్టారాజ్యంగా రోడ్లను తవ్వి పైప్ లైన్ వేసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని రోడ్లు మరమ్మత్తులు చేయించాలని ప్రజాప్రతినిధులు ఎంపీడీవో తీర్మానం చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, తాసిల్దార్ ధర్మేందర్, ఎంపీపీ పాయం రంగమ్మ, ఏవో సతీష్ బాబు, మండల ప్రజా ప్రతినిధులు సర్పంచులు క్రింది స్థాయి అధికారులు పాల్గొన్నారు

## కాకినాడలో పీఎం స్వనిధి కార్యక్రమంలో చక్కని ప్రగతి బ్యాంకర్లకు డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్ అభినందనలు



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ నగరంలో పీఎం స్వనిధి 1.0 కార్యక్రమం విజయవంతంగా కొనసాగి మంచి ప్రగతి సాధించిందని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్ తెలిపారు. బ్యాంకర్లు సమన్వయంతో సహకరించడం వల్ల ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన ప్రశంసించారు. గురువారం కాకినాడ నగర పాలక సంస్థ కార్యాలయంలో టిపిఆర్వో శైలజ అధ్యక్షతన పట్టణ స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, పీఎం స్వనిధి 2.0 కింద వివిధ బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న రుణాలను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని సూచించారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. ప్రియంవద మాట్లాడుతూ బ్యాంక్ లింకేజ్ విషయంలో ఎంఎల్సి మాడ్యూల్ ద్వారా వచ్చిన దరఖాస్తులకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఆఫ్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను తిరస్కరించాలని బ్యాంకర్లను కోరారు. ఎల్డీఎం ప్రసాద్ మాట్లాడుతూ, మెప్మా సిబ్బంది, బ్యాంకర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి పెండింగ్ రుణాల గ్రౌండింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. టౌన్ ప్రాజెక్ట్ అధికారి కె. శైలజ మాట్లాడుతూ, పీఎం స్వనిధి కింద రెండవ విడత రుణం పూర్తయిన లబ్ధిదారులకు క్రెడిట్ కార్డ్ సదుపాయం కల్పించాలని బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి. వెంకటరాజు, డిసిఓ ప్రసాద్, యుపిఎ సూపరింటెండెంట్ సతీష్, పట్టణంలోని వివిధ బ్యాంకుల మేనేజర్లు, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

## రానున్న గోదావరి పుష్కరాలు 2027 పై శాఖల వారీగా సమన్వయ కార్యాచరణపై సమీక్షా సమావేశం

### తూర్పుగోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి




ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

రానున్న గోదావరి పుష్కరాలు 2027ను సమర్ధవంతంగా నిర్వహించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల విధులు, బాధ్యతలు, అవసరమైన మౌలిక సదుపాయాలపై విభాగాలవారీగా నిర్దిష్టమైన అంచనాలు రూపొందించి, వాటిని సమగ్రంగా క్రోడీకరించి రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో జిల్లా యంత్రాంగం తరపున సమగ్ర ప్రెజెంటేషన్ రూపంలో ప్రదర్శించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో గోదావరి పుష్కరాలు 2027 నేపథ్యంలో ప్రాథమిక సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సమక్షంలో గోదావరి పుష్కరాలు 2027 కార్యాచరణ ప్రణాళిక అందచేసే క్రమంలో జిల్లా ప్రజా ప్రతినిధులు, ఇంచార్జి మంత్రి ఆధ్వర్యంలో వారి సూచనలు సలహాలను అధికారులు చేసిన ప్రతిపాదనలతో సమన్వయం చేసుకోవలసి ఉందన్నారు. ఇందుకు సంబంధించిన సమావేశం నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో గత పుష్కరాల సమయంలో ఏర్పడే భారీ జనసమ్మర్ధం రవాణా సౌకర్యాలు భద్రత శానిటేషన్ నీటి సరఫరా పార్కింగ్ ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై విభాగాల వారీగా చర్చించడం జరిగిందనీ తెలిపారు. అదే విధంగా రానున్న గోదావరి పుష్కరాలు 2027 సమర్ధవంతం గా నిర్వహించే క్రమంలో శాఖల మధ్య సమన్వయం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన సమావేశంలో రెవెన్యూ పోలీసు ట్రాన్స్‌పోర్ట్ ఆర్ టి సి తదితర శాఖలు తమ విభాగాల ప్రాథమిక కార్యాచరణ బాధ్యతలు అవసరమైన మౌలిక సదుపాయాల వివరాలను పి పి టి ల ద్వారా సమగ్రంగా వివరించాయి. కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొంటూ రానున్న సమావేశాల్లో ఇరిగేషన్ దేవాదాయ రైల్వే రవాణా విద్యుత్, మునిసిపల్ శాఖలు 2003, 2015 పుష్కరాల అనుభవాలను ఆధారంగా తీసుకుని తమ విభాగాల డేటా ఎదుర్కొన్న సవాళ్లు భవిష్యత్ ప్రణాళికలు సమర్పించవలసి ఉందన్నారు. 2027 పుష్కరాల నిర్వహణలో స్మార్ట్ మానిటరింగ్ ఐసీసీ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ఎ ఐ టెక్నాలజీ, డిజిటల్ ఇన్వెంటరీ సిస్టమ్ వంటి ఆధునిక పద్ధతులు కీలకమని పేర్కొన్నారు. కొవ్వూరు రాజమహేంద్రవరం ఇరు ప్రాంతాల్లో పుష్కర స్నానాలు ఆచరించే క్రమంలో భక్తుల సంఖ్య ముందస్తు అంచనా వెయ్యడం జరగాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ డైవర్షన్, పార్కింగ్ క్రౌడ్ నిర్వహణ విషయం లో రవాణా ఇతర వ్యవస్థలు పోలీసు యంత్రాంగం తో కలిసి పని చేయడం ముఖ్యం అన్నారు. తూర్పు గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక వైభవం సంప్రదాయ విధానాలు గోదావరి పుష్కరాలకు సంబంధించిన విశిష్ట ఆచారాలు చారిత్రక నేపథ్యం వంటి అంశాలను సమగ్రంగా ప్రతిబింబించేలా దేవాదాయ సాంస్కృతిక శాఖలు ఏర్పాట్లు చేయాలని అమెరకు ప్రతిపాదనలను సంబంధిత విభాగాల అధికారులను సిద్ధం చెయ్యాలనీ ఆదేశించారు. జిల్లా యొక్క సాంస్కృతిక ప్రతిభ సంప్రదాయ కళారూపాలు పుణ్యక్షేత్రాల వైశిష్ట్యం ప్రజలకు తెలియజేయడం ద్వారా గోదావరి ఆధ్యాత్మికతను మరింతగా వెలుగులోకి తేవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా భద్రతా చర్యలు ట్రాఫిక్ నియంత్రణ జన సమూహాల పర్యవేక్షణ వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని తెలియ



చేశారు. ప్రధాన ఘాట్ల వద్ద సీసీటీవీ కెమెరాలు ఎ ఐ ఆధారిత డెన్సిటీ ట్రాకింగ్ సిస్టమ్, డ్రోన్ పర్యవేక్షణ స్మార్ట్ పేట్రోలింగ్ పాయింట్లు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలల్సి ఉంటుందన్నారు. పుష్కరాల సమయంలో వివిధ ప్రభుత్వ శాఖలు రక్షణ విభాగాలు పోలీసు రెవెన్యూ, ట్రాన్స్‌పోర్ట్ శాఖలు మధ్య సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐసీసీ ) ద్వారా సమాచారం పంచుకునే విధంగా సమగ్ర మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కెపిఎంజి కన్సల్టెన్సీ ఏజెన్సీ ప్రతినిధులు ప్రకాశ్ శ్రీవాత్సవ్, ప్రశాంత్ తదితరులు మహా కుంభమేళా %-% 2025 (ప్రయాగ్‌రాజ్)లో అమలు చేసిన స్మార్ట్ క్రౌడ్ మేనేజ్మెంట్ వాహన చలనం పార్కింగ్ శానిటేషన్ డిజిటల్ కమ్యూనికేషన్ ఐసీసీ ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థల అమలు విధానాలను వివరించడం జరిగింది. గోదావరి పుష్కరాల సందర్భంలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా టెక్నికల్ లేఅవుట్ మరియు మోడల్ ప్రణాళిక అందించనున్నట్లు తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా అదనపు ఎస్పీ మురళీ కృష్ణ ఆర్డీవోలు రాణి సుస్మిత కృష్ణ నాయక్ డీఎస్పీ దేవకుమార్ రైల్వే రెవెన్యూ ట్రాన్స్‌పోర్ట్ మునిసిపల్ ఆర్టిసి ఆర్ ఎమ్ సి జాతీయ రహదారులు ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రజాభూమి

జనరల్ 16

శుక్రవారం 14 ,నవంబర్ 2025


## అరణియార్‌లో ఏడు సార్లు చేప పిల్లలు వదలడం అదృష్టంగా భావిస్తున్నా

- మత్స్య కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుంటాం
- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- ఎమ్మెల్యే చేతులు మీదుగా 6 లక్షలు చేప పిల్లలు విడుదల
- ఈ నెల 18 తరువాత జలాశయంలో మరో 4 లక్షలు చేప పిల్లలు



**ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు**

అరణియార్ రిజర్వాయర్ లో వరుసగా ఏడు సార్లు చేప పిల్లలు వదలడం తన అదృష్టంగా భావిస్తున్నాని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సంతోషం వ్యక్తం చేశారు. గురువారం ఉదయం పిచ్చాటూరు అరణియార్ పాత గేట్ల వద్దకు ఎమ్మెల్యే ఆదిమూలం చేరుకొని, అధికారులు, మత్స్య కార్మిక సంఘం నేతలతో కలిసి 6 లక్షల చేప పిల్లలను తొలివిడత గా జలాశయంలో వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మత్స్య కార్మికులు సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు నిర్మించిన నాటి నుండి వరుసగా ఏడు ఏళ్ల పాటు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడం, ప్రతి ఏటా 10 లక్షలు చొప్పున ఇప్పటి వరకు 66 లక్షల చేప పిల్లల వదిలి రికార్డు సృష్టించిన ఘనత తనకు దక్కడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఏట వదలాల్సిన మిగిలిన 4 లక్షలు చేప పిల్లలు సైతం ఈ నెల 18 తరువాత జలాశయంలో వదలనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇలా ప్రాజెక్టులో చేపలు పెంపకం వల్ల ద్వారా ప్రత్యక్షంగా 2 కుటుంబాలకు, మరోక్షంగా మరో వెయ్యి కుటుంబాలకు జీవనోపాధి కలుగుతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. వరదలు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ పొందిన మత్స్యకార్మిక కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఉచిత బియ్యం, నిత్యావసర సరుకులను మంజూరు అయ్యిందని, వాటిని త్వరగా పంపిణీ చేయాలని జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శాంతి, స్థానిక తహాశీల్దారు సుబ్రమణ్యం లను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే తమకు సబ్సిడీకి వలలు, బోట్లు, సైకిళ్లు పంపిణీ చేయాలని అరణియార్ మత్స్య కార్మికులు ఎమ్మెల్యే ఆదిమూలం ఎదుట ఏకరువు పెట్టారు. అధికారుల ద్వారా తప్పక నివేదిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**జైకా నిధులతో అరణియార్ ఆధునికీకరణ : ఎమ్మెల్యే**

జపాన్ ఇండస్ట్రీస్ కో ఆపరేటివ్ అసిస్టెన్స్ (జైకా) నిధులు రూ.35 కోట్లతో గతంలో ప్రారంభించిన పనులు పదిశాతం మాత్రమే పూర్తి చేసి కాంట్రాక్టర్ చేతులెత్తేశారని ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు ఇంకా రూ.28 కోట్లు మిగిలి ఉందని, గత కాంట్రాక్ట్ ను రద్దు చేసి, ఈ నిధులకు మళ్లీ టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని, ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ ప్రక్రియ పై దృష్టి సారించాలని, అరణియార్ ను పూర్తి స్థాయిలో ఆధునికీకరించి ఈ ప్రాంత అన్నదాతలను, మత్స్య కార్మికులను ఆదుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ శాంతి, ఎఫ్.డి.ఓ మధుసూదన్, అంజర్వర్ పి. రవికుమార్, ఉమ్మడి చిత్తూరు జిల్లా మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు రత్నం, ఇరిగేషన్ డీఈ శ్రీనివాసులు, ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, అరణియార్ ఆయకట్ట చైర్మన్ రవి రెడ్డి, అరణియార్ మత్స్య కార్మిక సంఘం చైర్మన్ ఎత్తిరాజు రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి
- కార్మిక శాఖ కమిషనర్ కోరిన నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి -హిందూపురం టౌన్**

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోల్లాపురం పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో కార్మిక శాఖ కమిషనర్‌ను కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిని అందించారు. అదే విధంగా కార్మిక శాఖ మంత్రి అందుబాటులో లేకపోవడంతో మంత్రి కార్యదర్శిని కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిని అందించి, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా యు టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని, వీరందరికీ కార్మిక శాఖ తరపున గుర్తింపు కార్డు ఇవ్వాల్సి ఉందన్నారు. కార్మిక శాఖ సాఫ్ట్ వేర్ అప్డేట్ చేయకపోవడంతో గుర్తింపు కార్డులు పొందడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.


గుర్తింపు కార్డు ఉంటే కార్మిక సంక్షేమ బోర్డు నుంచి కార్మికులకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఆధార్ కార్డు సక్రమంగా లేకపోతే లేబర్ కార్డు రిజిస్టర్ కావడం లేదన్నారు. అందువల్ల భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా



హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోల్లాపురం పారిశ్రామిక వాడలో ఉన్న వివిధ పరిశ్రమల్లో 3 సంవత్సరాలు పైబడిన కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు. ఈ ప్రాంతంలో కార్మిక చట్టం పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో కార్మికులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితోపాటు ఈ ప్రాంతంలో ఉన్న దుకాణాలు, హెూటల్స్, మాల్స్ లలో పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాల్సిన కార్మిక శాఖ అధికారులు యాజమాన్యాలకే వత్తాసు పలుకుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు శంకరయ్య, వివిధ సంఘాల నాయకులు నాగరాజు, నారాయణ, అబ్దుల్ ఆలం, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎరువుల తయారీ ప్రాజెక్టు ఏర్పాటుకు చేయనున్న కోరమండల్

- రూ.2,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధత
- అన్నా క్యాంటీన్లకు బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ రూ.1 కోటి విరాళం
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో వివిధ సంస్థల ప్రతినిధుల భేటీలు



**ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలోని పెట్టుబడులకున్న అవకాశాలను వివరించడంతోపాటు.. పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నారు. అలాగే ప్రతిపాదనలతో వచ్చిన వారితో ఈడీబీతో ఎంఓయూలు కుదుర్చుకోవాల్సిందిగా సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఎరువులు, అగ్రి-ఇన్‌పుట్ సంస్థ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎరువుల తయారీ విస్తరణ, గ్రీన్ అమోనియా, అగ్రిటెక్ ప్రాజెక్టులపై ఆ సంస్థ ప్రతినిధులతో చర్చించారు. మురుగప్ప గ్రూప్‌కు చెందిన కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థకు ఇప్పటికే విశాఖపట్నం, కాకినాడలో ఎరువుల ఉత్పత్తి యూనిట్లు ఉన్నాయి. దీనికి కొనసాగింపుగా మరో రూ.2,000 కోట్ల పెట్టుబడులతో రాష్ట్రంలో ఎరువుల తయారీ కేంద్రాన్ని నెలకొల్పేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. గ్రీన్ అమోనియా - గ్రీన్ హైడ్రోజన్ తయారీ, ఎరువుల ఉత్పత్తి యూనిట్ విస్తరణ సహా ఇంకొన్ని ప్రాజెక్టులపై కోరమండల్ సంస్థ పెట్టుబడులు పెట్టనుంది. మరోవైపు ప్రముఖ ఫర్నిచర్ సంస్థ బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్ ఛైర్మన్ ఎన్‌కే అగర్వాల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. కలప ఆధారిత ఇంజినీర్డ్ ప్యానెల్ తయారీ యూనిట్ ఏర్పాటుపై చర్చించారు. అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నా క్యాంటిన్ల నిర్వహణకు ఎన్‌కే అగర్వాల్ రూ.1 కోటి విరాళాన్ని ముఖ్యమంత్రికి అందించారు.

## మండల పరిషత్ కార్యాలయంలో జి.డబ్ల్యు.ఎస్ పై సమీక్షా సమావేశం



**ప్రజాభూమి ప్రతినిధి - వాకాడు**

తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎంపీడీవో ఎం.సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శుల వారితో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగింది. ఈ మీటింగ్ లో మండలంలోని అన్ని సచివాలయాల్లో ఉండేటటువంటి జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ లో ఉన్న వివిధ పెండింగ్ సర్వేల పై ముఖ్యంగా సిటిజెన్ ఈ.కే.వై.సీ మరియు కౌశలం పై రివ్యూ చేయడం జరిగింది. ఈ సర్వేలలో ఎటువంటి అవకతవకలు మరియు అలసత్వం లేకుండా సకాలంలో పూర్తి చేయాలని జిల్లా పరిధిలోని మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచాలని ఈ సర్వేలలో ఏమైనా అవాంతరాలు ఉన్న యెడల వెంటనే తెలియ చేయాలని మరియు పంచాయతీలో ఉన్న వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ రివ్యూ మీటింగ్ లో మొత్తం 12 సచివాలయాల గాను కేవలం ఎనిమిది పంచాయతీ కార్యదర్శిల వారు మాత్రమే హాజరవ్వడం జరిగింది అని ఎంపీడీవో తెలిపారు. మిగిలిన ఇద్దరు గైర్హాజరు అయ్యారు అని వారికి వెంటనే షోకాజ్ నోటీస్ ను మంజూరు చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు.తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకి సమర్పించడం జరిగింది అని తెలియజేశారు.ఈ రివ్యూ మీటింగ్ లో ఎంపీడీవోతో పాటు డిప్యూటీ ఎంపీడీవో ఎన్.దేవదానం, కార్యాలయం ఏ.వో శ్రీనివాసులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేసి పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటలు



**ప్రజాభూమి ప్రతినిధి - కోట**

తిరుపతి జిల్లా కోట మండలం కర్లపూడి గ్రామంలో నిర్వహించిన కోటీ సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించెందుకు వేసిన ప్రభుత్వ ఉచిత మెడికల్ కళాశాలల పునాదులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజలు ప్రభుత్వం అందజేసే ఉచిత విద్య ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆలోచనతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. అందులో ఐదు మెడికల్ కళాశాలలో నిర్మాణ పనులను పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన కళాశాలలను పూర్తి చేసే సమయంలో అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధం చేస్తున్నారని ఒక వేళ అదే జరిగితే పేద విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించే ఉచిత విద్యను కోల్పోతారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు తమ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వైయస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతుగా నిలబడాలని ఉద్దేశంతో కోటీ సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోట మండల కన్వీనర్ పలగాటి.సంపత్ కుమార్ రెడ్డి, ఎర్రటి పల్లి.మధుసూదన్ రెడ్డి, నేదురుమల్లి. హరిశ్చంద్రారెడ్డి, చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి, షేక్ రేష్మ, నరమాల.రమణయ్య, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన

## నెట్టెం రఘురాం, శ్రీరామ్ రాజగోపాల్



**ప్రజా భూమి ప్రతినిధి-జగ్గయ్యపేట**

అనుమంచిపల్లి గ్రామంలో ప్రజలకు మంచినీరు అందించాలని లక్ష్యంతో కృష్ణ ఫార్మర్ సొసైటీ అధ్యక్షులు యానాల గోపీచంద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంటును కేడీసీసీ బ్యాంకు చైర్మన్ ,ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ లు ప్రారంభించారు.జగ్గయ్యపేట మండలం అనుమంచిపల్లి గ్రామ ప్రజలకు శుద్ధమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఐ క్లిన్ కంపెనీ సౌజన్యంతో రూ. 6 లక్షల వ్యయంతో నిర్మితమైన డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను గ్రామంలో కృష్ణ ఫార్మర్ సొసైటీ అధ్యక్షుడు యానాల గోపీచంద్ కృషితో నిర్మించిన ప్లాంట్ ను నేతలు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురాం, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య పాల్గొని వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఇలాంటి ప్లాంట్లు ఎంతో అవసరమని, ప్రజల ఆరోగ్య రక్షణలో ఇది కీలకమైన అడుగు అని ఈ వాటర్ ప్లాంట్ ను స్థాపించిన యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పరిశ్రమలకు మా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

## కార్యకర్తల రుణం తీర్చుకుంటాం

- వైసీపీ హయాంలో ప్రధానంగా నరకం అనుభవించింది సర్వేపల్లి కేడరే
- అక్రమ కేసులు, అరాచకాలు, దోపిడీని ఎదుర్కొని వీరోచితంగా పోరాడారు
- వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తాం
- అధికారంలో ఉన్నప్పుడు అడ్డంగా తినింది అరగక రోడ్ల పైకి వచ్చి నోరు పారేసుకుంటున్న వైసీపీ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు



**ప్రజాభూమి ప్రతినిధి - వెంకటాచలం**

నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రిడ్స్ కళ్యాణ మండపంలో పండగలా సాగిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. మొదట తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ.. అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళి అర్పించారు. అన్ని కమిటీలతో ప్రమాణస్వీకారం చేయించారు. మీడియాతో సోమిరెడ్డి మాట్లాడుతూ.. ఐదు మండలాల ప్రధాన కమిటీలతో పాటు అనుబంధ సంఘాల కమిటీలు, క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీల ప్రమాణస్వీకారోత్సవం పండగలా సాగింది. ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న సర్వేపల్లి టీడీపీ కేడర్ కు ధన్యవాదములు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మిగిలిన నియోజకవర్గాలతో పోలిస్తే నరకం అనుభవించింది సర్వేపల్లి నాయకులు, కార్యకర్తలే. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అక్రమాలు, అన్యాయాలు జరిగాయి. ఇక్కడ మాత్రం కిరాతకాలు, అరాచకాలు, దోపిడీ జరిగాయి. మాపై దుర్మార్గమైన భాషను ప్రయోగించారు. రీసర్వే పేరుతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల భూముల రికార్డులు మార్చేశారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఇన్ కం ట్యాక్స్ కట్టే వారి పేర్ల మీద రాసేసుకున్నారు. ఒకటి కాదు..రెండు కాదు..లెక్కకు మించి పాపాలు చేశారు. అమాయకుల పై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించారు. పోలీసుస్టేషన్లలో చిత్రహింసలు పెట్టించారు. పొలాల్లో పని చేసుకుంటున్న వారి బైకుల్లో కర్ణాటక మద్యం సీసాలు పెట్టి అన్యాయంగా జైళ్లకు పంపించారు. ఇన్ని అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని నిలిచారు. చరిత్రలో నిలిచిపోయే విజయం అందించారు. చంద్రబాబు నాయుడు నాలుగో సారి సీఎం కావాలి, రాష్ట్రాభివృద్ధి మళ్లీ గాడిలో పడాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని లక్ష్యంతో పోరాడారు. సర్వేపల్లి నియోజకవర్గ కేడర్ కు పార్టీతో పాటు నేనూ రుణపడివున్నా..వైసీపీ నాయకులు చెప్పిందల్లా చేసిన ముగ్గురు తహసీల్దార్లతో పాటు సీఐలు, ఎస్సైలు, పలువురు రెవెన్యూ ఉద్యోగులు సస్పెన్షన్ కు గురయ్యారు. ఇన్ని పాపాలు చేసి శాపాలు అనుభవిస్తూ సిగ్గులేకుండా ఇప్పటికీ మాపై నోరు పారేసుకుంటున్నారు. చంద్రబాబు నాయుడుని చరిత్రహీనుడని కాకాణి విమర్శించడం విడ్డూరంగా ఉంది. 16 నెలలు జైలు జీవితం గడిపివచ్చిన జగన్మోహన్ రెడ్డికి సంబంధించిన సీబీఐ కేసుల విచారణ ప్రారంభం కాబోతోంది. ఇలాంటి వ్యక్తి చరిత్ర సృష్టించాడా.. 204 రోజులు చింతామణిలో కాపురం చేసొచ్చిన పెద్దమనిషి మా నాయకుడు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటమా..మెడికల్ కళాశాలల విషయంలో వైసీపీ బ్యాచ్ చేస్తున్న దుష్ప్రచారానికి వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ క్లారిటీగా సమాధానం ఇచ్చారు. ఐదేళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డంగా తిన్నదంతా అరగక రోడ్ల పైకి వచ్చి నోరు పారేసుకుంటున్నారు. కాకాణి 2016లో నాకు విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులన్నాడు. తొమ్మిదేళ్లు గడిచినా ఆ ఆస్తులు ఎక్కడున్నాయో ఇప్పటికీ చూపించడు. ఇప్పుడు రోజూ వంద కోట్లు అంటాడు. మళ్లీ ఆయనే నెలకు రూ.10 కోట్లు అంటాడు. దొంగ సాక్షిలో ఈ అబద్ధాలతో ఘోరమైన భాషతో రాతలు రాయిస్తాడు. ఇలాంటి వారి ఒత్తిళ్లన్నీ తట్టుకుని నిలబడిన సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హీరోలు. ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటూ ముందుకు సాగుతాం. ప్రస్తుతానికి మూడు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్ల పదవులు సర్వేపల్లికి వచ్చాయి. నియోజవర్గ, మండల స్థాయిలోని పదవులన్నీ భర్తీ చేసుకుంటున్నాం. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలన్నింటిలో ఘన విజయం సాధిస్తాం...